శ్రీ బి. వెంకటరామ రెడ్డి:—ఈ విషయంలో గౌరవ సభ్యులతో ఏకీభవించను సహకరించను పబ్లిక్ స్కూల్‌లో సరైన స్టాండర్డ్సు మెయిన్‌టెయిన్ చేస్తూ ఉన్నాయని చెప్పిన స్కూల్స్—మైనారిటీ స్కూల్స్ మెయింటేన్ చేశారు. హైకోర్టులో మైనారిటీ స్కూల్స్‌లో అడ్మిషన్స్ విషయంలో, మిగతా విషయాలలో జోక్యం చేసుకోడానికి వీలు లేదని ఆర్డర్ రావడం జరిగింది. దానిని



MATER UNDER RULE 329.

(Matter No. 1 on the List Postponed.)

re : Catching of Fish at Pulicat Lake and other places by Fishermen of Tamilnadu.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—తమిళనాడు నుంచి మెకనైజ్డ్ బోట్స్‌తో కొంతమంది వచ్చి పులికాట్ లేక్, నెల్లూరు జిల్లా బోర్డర్‌కు వచ్చి చేపలు, రొయ్యలు పట్టుకుపోతున్నారు. దానివల్ల ఆంధ్రప్రదేశ్‌లో కోస్టల్‌లో ఉండే ఫిషర్‌మెన్ సఫర్ అవుతున్నారు. మే లో వచ్చిన సైక్లోన్ వల్ల బోట్స్ డామేజ్ అయినాయి. ఇప్పటికి రిప్లేస్ చేయలేదు. తడలో ఫ్యాక్టరీ పెట్టి సప్లయి చేయాలని అంటున్నారు. పీటన్నిటి మీద ప్రకటన చేయమని కోరుతున్నాను.

Sri A. Veerappa : —A representation was received in November, 1978 from the Fishermen Association of Andhra Pradesh alleging that the fishermen of Tirumala Kuppam in TamilNadu State trespassed into Pulicat Lake causing loss to fishermen of about 25 villages of Andhra Pradesh. The Director of Fisheries requested the State Government to address the Government of Tamil Nadu and request the Tamil Nadu Government for issuing instructions to their officers to see that the fishing in Pulicat backwaters is avoided and that the fishermen of Tamil Nadu may abide by the fishing regulations. They sent a copy of the instructions so issued to the Government. The Director of Fisheries has directed the Deputy Director of Fisheries, Guntur to quote specific instances of trespass of Tamil Nadu fishermen. The Assistant Director of Fisheries visited the Pulicat lake area a few days ago and it is reported that even on 25–1–80 the fishermen of Tamil Nadu entered Pulicat lake area and when the fishermen of our State objected to this, they were beaten by the fishermen of Tamil Nadu. The fishermen lodged a complaint with the Police of Tada and a case was registerd on 26-1-80. The Sub-Inspector of Police, Tada, contacted the Sub-Inspector of Police of TamilNadu State and a joint enquiry is being conducted by the two Sub Inspectors of Police.

The Deputy Director of Fisheries, Guntur and the Asst. Director of Fisheries, Nellore have been directed to maintain constant vigilance to see that the Tamil Nadu fishermen do not trespass into the area. The Director of fisheries Andhra Pradesh requested the Collector concerned and the Police Nellore to ensure maintenance of law and order. The Director of Fisheries, Tamil Nadu has also been contacted and requested by the Director of Fisheries, Andhra Pradesh to issue suitable instructions to his staff to advise the fishermen of Tamil Nadu not to enter the Pulicat lake area in Andhra Pradesh. Subsequent to the incident of 25.1.1980, no untoward incident has been reported. I have, however, taken up the matter with the Government of Tamil Nadu again.

9-50 a.m.

(శ్రీ నల్లవరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి : - అధ్యక్షా, 28-1-80 కి అవతల జరగలేదు అన్నారు. కాని, ఫిబ్రవరిలో కూడా ఇటువంటి ఇన్సిడెంట్స్ జరిగినవి. నెల్లూరు జిల్లా లోని శ్రీనివాసపురం, కొండాపురం మొదలగుచోట్ల తమిళనాడు వారు మెకనైజ్డ్ బోట్సులో వచ్చి పట్టుకుపోవడం జరిగింది. తరువాత, నేనిచ్చిన నోటీసులో బోట్సు గురించి ప్రస్తావించాను, తమిళనాడు వారికి మెకనైజ్డ్ బోట్సు వున్నాయి, మా ఫిషర్‌మన్‌కు బోట్సు సప్లయ్ చెయ్యలేదు. ఈమధ్య తుఫానులో కొన్ని వందల బోట్సు పోయినవి. ఇంతవరకు వారి పరిస్థితి గమనించడం లేదు త్వరలో ఫ్యాక్టరీ పెట్టి ఎప్పుడో సప్లయ్ చేస్తామంటున్నారు. అది జరిగే పని కాదు, దీనిపై ఏమి యాక్షన్ తీసుకుని, వారికి బోట్సు సప్లయ్ చేద్దా మనుకుంటున్నారో చెప్పాలి.

(శ్రీ ఎ వీరప్ప :— వారు తెప్పలపై వచ్చి క్రాస్ పాస్ చేసినట్లున్నది. మెకనైజ్డ్ బోట్సుపై వారు వచ్చి నష్టం కలిగించినట్లు లేదు. బోట్సు విషయం కూడా పరిశీలించి వారికి ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా సప్లయ్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —బోట్సు విషయం నేను నోటీసులోనే కనబరచాను. దానికి సమాధానం ఇవ్వలేదు. నోటీసులోనే నేనా విషయం క్లియర్‌గా కనబరచాను.

(శ్రీ ఎ వీరప్ప :— ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా యిస్తాము.

Calling Attention to Matters of Urgent Public Importance

re : (1) Acute Shortage of Drinking Water at Kothagudem Industrial Town.

మునిసిపలు పరిపాలన, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి (శ్రీమతి బి. సరోజినీ పుల్లా రెడ్డి :— కొత్తగూడెం పట్టణం ప్రకటిత ప్రాంతంగా ఏర్పాటు చేయబడింది. ప్రస్తుతం ఈ పట్టణానికి, సింగరేణి కాలరీస్ వారు మంచినీటిని సరఫరా చేస్తున్నారు. అందుకుగాను వారు (1) ముర్రేడు వద్ద గల నెం. 9 బావి నుండి, (2) ఏదులవాగు వద్ద గల నెం. 4 బావి నుండి, (3) బూర్గెంపేట నుండి లభించే నీటిని వినియోగిస్తున్నారు. ఇప్పటున్న 75,627 మంది జనాభాకు గాను, పట్టణంలోని వివిధ ప్రాంతాలలో గల 40 వేల మందికి, ప్రాంతీయ పథకం నీటి సరఫరా ఏర్పాటుచేయవలసి వుంది. మిగిలిన జనాభాకు కాలరీస్ వారు నీటి సరఫరాచేస్తారు. ఈ ఏర్పాటు 1984 వరకు కొన సాగుతుంది.

తుదకు దాదాపు ఒక లక్ష, యాభై వేల జనాభాకై ఈ పట్టణ గరిష్ట నీటి అవసరం 4.5 ఎం.జి.డి. ఉంటుంది 15 సంవత్సరాల తరువాత 8 ఎం.జి.డి.ల నీరు అవసరం కాగలదని అంచనా వేయబడింది.

అందువల్ల, ముర్రేడు నదిలో వడపోత గ్యాలరీ ఏర్పాటు చేయడం ద్వారా, 2 ఎం.జి.డిల నీటి సరఫరాను అభివృద్ధి పరచాలని ప్రతిపాదించడం జరిగింది. పట్టణానికి రెండు మైళ్ల దూరంలో ముర్రేడు నది, ఏమలవాగు కలిసే చోట, ప్రధాన పనులు నిమిత్తం స్థలం ఎంపిక చేయబడింది. స్థాపనకు రూ. 62.10 లక్షలు, వార్షిక నిర్వహణకు రూ. 2 80 లక్షల అంచనావ్యయంతో ప్రాథమిక ప్రతిపాదనలకు తుదిరూపం ఇవ్వటం జరిగింది. ప్రాథమిక నివేదిక ప్రకారం, ముర్రేడునదిలో నిర్మించబడే వడపోత గ్యాలరీ ఈ సరఫరాకు వనరు ; కాని ఇసుక లోతు తగినంతగా లేనందువల్ల ఈ వనరు వదలి వేయబడింది. అందువల్ల కిన్నెరసానివాగు వనరుగా డర్యాప్తు నిర్వహించబడింది. కిన్నెరసాని వాగు నుండి 5 క్యూసెక్కుల నీరు తీసుకోవడానికై ఆమోదం నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి చెయిర్మనుకు పంపారు. విద్యుచ్ఛక్తి అవసరాలకు మించి కిన్నెరసాని రిజర్వాయరులో మిగులు నీరు ఉండదని పేర్కొంటూ, మండలినీరు వదలడానికి ఒప్పుకోలేదు.

ఈ పరిస్థితులలో రాష్ట్ర భూగర్భ జల శాఖతో సంప్రదించి పట్టణం లోపల, చుట్టుపట్ల గూడ భూగర్భ జలాన్ని వినియోగంలోనికి తీసుకురావడానికి గల అవకాశాలను అన్వేషించడానికి కృషి జరుగుతున్నది. భూగర్భ జలశాఖ డైరెక్టరు, అనువైన స్థానాలను కనుగొనేందుకై ఇటీవలనే సర్వే చేపట్టారు. ఆయన నివేదిక అందిన మీదట తగిన ప్రతిపాదనలు రూపొందించబడతాయి.

Sir, I know what is agitating the Hon'ble Member Sri Kashaiah. To tide over the immediate situation and the water scarcity during the ensuing summer, the Notified Area Committee has proposed to provide 14 bores in the localities of Ramavaram, Medar Basti, Cooli Line, Golla Guda, Netaji Basti, Ganesh Basti, old Kothagudem, etc. Apart from the above, under the Environmental Improvement Programme, the Municipality has proposed to provide 40 bore-wells in Budidhagadda area. The work of providing the bore-wells will be taken up after inspection and location of the site by the Geologist of the Regional Engineering College, Warangal. They will be going on 22nd inst. positively. The work will be taken up on priority basis after locating the site. Drilling of bores will be done very soon.

శ్రీ సి హెచ్. కాశయ్య (కొత్తగూడెం):—అధ్యక్షా, మంత్రిగారు చాలా శ్రమతీసుకుని చాలా దీర్ఘమైన స్టేట్ మెంట్ చదివారు. ఇది పదేళ్లుగా జరుగుతున్న కార్యక్రమం కాబట్టి వారు అంత దీర్ఘమైన స్టేట్ మెంట్ చేయవలసి వచ్చింది. ఆంధ్రదేశంలో ఎక్కడా లేని ఒక విచిత్రమైన పరిస్థితి కొత్తగూడెంలో వున్నది. కొత్తగూడెం, వారు చెప్పినట్లుగా, 75 వేల జనాభావున్నప్పటికి, అక్కడ మునిసిపాలిటీ అనేది లేదు. పంచాయితీ బోర్డు కూడా లేదు. ప్రజలకు బాధ్యత వహించే లోకల్ బాడీ ఏమీ లేదు. అక్కడ నోటిఫైడ్ ఏరియా కమిటీ

ఆని ఒకటి ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టరు దానికి అధ్యక్షుడు. డి.యస్.పి కూడా అందులో సభ్యుడు, ఎక్కువమంది మైనింగ్ ఆఫీసర్సు వున్న కమిటీ అది. ఆ రకమైన ఒక సంస్థ వున్నది. అందువల్లనే పదేళ్లుగా సర్వే జరుపుతున్నారు, నివేదికలు తయారు చేస్తున్నారు తప్ప ఆచరణలో మాత్రం ఏమీ జరగడం లేదు. మేదరబస్తీలో సింగరేణి కాలరీస్ కంపెనీ వారి కార్మికులు వున్నప్పటికి, వారు యివ్వడంలేదు, నోటిఫైడ్ ఏరియా కమిటీ వచ్చిందిగదా వారిని అడగండి అంటారు. కంపెనీకి, నోటిఫైడ్ ఏరియా కమిటీకి మధ్య తగాదాలున్నాయి. వీరినడిగితే వారిని అడగమంటారు. వారిని అడిగితే వీరు నడగమంటారు మధ్యలో ప్రజలు. కార్మికులు అంతా చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆఫీసు కరెంటు డిస్‌కనెక్ట్ చెయ్యడం, ఏరియా కమిటీ అధ్యక్షుడు వున్న ఇంటినుంచి బయటికి పంపించడం యీవిధంగా జరిగింది. రెండూ ప్రభుత్వ సంస్థలే. కాబట్టి, యీ పరిస్థితులలో నేను ప్రత్యేకంగా కోరేదేమంటే మీరు దయచేసి, యీ సమస్యను తక్షణంగా పరిశీలించి, అక్కడొక ఎలెక్టెడ్ మునిసిపాలిటీని ఏర్పాటుచేయండి. ఆ మునిసిపాలిటీ కంపెనీకి అవకాశాలున్నాయి కాబట్టి, కంపెనీ ద్వారా సప్లయ్ చేయించండి. మేదరబస్తీ రెండువేల జనాభాగల ప్రాంతం, అక్కడ నీరు లేదు. సింగరేణి కాలరీస్ మేనేజిమెంటును పిలిపించి మాట్లాడండి. కొంపారరీగానయినా వెంటనే అయిదారు ట్యాప్స్ మేదరబస్తీలో ఏర్పాటుచేస్తే వీటి సౌకర్యం వారికి కలుగుతుంది. మేము రిప్రజెంట్ చేస్తున్నాం, కాని తరచుగా మునిసిపల్ వ్యవహారాల మంత్రి మారిపోతున్నారు. దయచేసి యీ మంత్రిగారయినా, సింగరేణి కాలరీస్ మేనేజింగు డైరెక్టరు, మునిసిపల్ డైరెక్టర్, సెక్రెటరీ తదితరులను ఆ ప్రాంతం శాసనసభ్యులం మమ్మల్ని కూడా పిలిచి, వారం పది రోజులో సమావేశం ఏర్పాటు చేసి యీ సమస్యను పరిష్కరిస్తే చాలా గొప్ప సహాయం చేసినవారవుతారు. ఇది ఇటీలింగా, చాలాకాలంగా వెండింగుగావున్న సమస్య. అక్కడ మంచినీటి సౌకర్యం వెంటనే కల్పించమని, శాశ్వతంగా యీ సమస్యను పరిష్కరించ మని ప్రత్యేకంగా నేను కోరుతున్నాను.

10.00 a.m. Smt. B. Sarojini Pulla Reddy : — Sir, as far as I am concerned, after all I am from people and he is from people. That is why I am giving him more importance than any other Officer. Certainly it will be done. We will certainly try to solve the problem. If it is being postponed for so long a time, really I am ashamed whoever might be the Minister. Certainly action will be taken.

re: (2) Acute Shortage of Cement and need to Address the Government of India to allot more quota.

చిన్న తరహాపరిశ్రమలు, మత్స్యపరిశ్రమ శాఖమంత్రి (శ్రీ ఎ. వీరప్ప):— 1978, 1979 మరియు 1980 మొదటి మూడు నెలలకు వివిధ వర్గాల క్రింద

re: Acute Shortage of Cement and need to address the Government of India to allot more quota.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు కేటాయించిన సిమెంటు వివరములు ఈ క్రింద విధంగా వున్నాయి.

సంవత్సరము	మొదటిమూడు నెలలు (జనవరి–మార్చి)	రెండవ పావుసాలు (ఏప్రిలు–జూన్)	మూడవ పావుసాలు (జులై–సెప్టెంబరు)	నాల్గవ పావుసాలు అక్టోబరు–డిసెంబరు)
	మెట్రికు టన్నులలో	మెట్రికు టన్నులలో	మెట్రికు టన్నులలో	మెట్రికు టన్నులలో
1978				
మొత్తం	5,00,000	4,00,000	3,45,000	3,10,000
మొత్తం కేటాయింపులో బహిరంగ అమ్మకపు వర్గానికి చెందిన సిమెంటు	2,10,000	1,75,000	1,73,000	1,30,000
1979				
మొత్తం	3,45,000	3,79,500	3,79,500	3,79,500
మొత్తం కేటాయింపులో బహిరంగ అమ్మకపు వర్గానికి చెందిన సిమెంటు	1,30,000	1,43,000	1,40,000	1,40,000
1980 (మొత్తం మూడు నెలలు)				
మొత్తం	3,03,600			
మొత్తం కేటాయింపులో బహిరంగ అమ్మకపు వర్గానికి చెందిన సిమెంటు	87,600			

1980 మొదటి మూడు నెలలకు అనగా 1980 జనవరి నుండి మార్చి వరకు వివిధ వర్గాల క్రింద 7 లక్షల టన్నులకు డిమాండు ఉండగా కేంద్రప్రభుత్వ సిమెంటు కంట్రోలరు 3,03,600 మెట్రికు టన్నుల సిమెంటును కేటాయించారు హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలోను, జిల్లాలన్నింటిలోను డీలర్ల ద్వారా పంపిణీ నిమిత్తం ఈ కేటాయింపునుండి 87,600 మెట్రికుటన్నుల సిమెంటును బహిరంగ అమ్మక వర్గానికై కేటాయించడం జరిగింది. 29-12-1978 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (టి మరియు సి) శాఖవారి ఎం.ఎస్.నెం. 1028 జి.ఓ.లో జారి చేయబడిన ఉత్తరువులను పురస్కరించుకొని బహిరంగ అమ్మకం

వర్షపు సిమెంటు ఆంధ్రప్రదేశ రాష్ట్ర వాణిజ్య సంస్థకు అప్పగించబడింది. పైన పేర్కొన బడిన వివరాలను బట్టి గడచిన పూవుసాలులో అనగా 1979 అక్టోబరు నుండి డిసెంబరు కాలంలో బహిరంగ అమ్మకానికై 1,40,000 మెట్రికుటన్నుల సిమెంటు కేటాయించగా 1980 లోని మొదటి మూడు నెలలకు అనగా 1980 జనవరి నుండి మార్చి కాలానికి బహిరంగ అమ్మకానికై 87,600 మెట్రికుటన్నుల సిమెంటు మాత్రమే కేటాయించబడినట్లు తెలుసుకొనవచ్చు. విద్యుత్ కోతవల్ల సిమెంటు కంట్రోలరు ఆంధ్రప్రదేశ రాష్ట్రానికి ఇచ్చే మొత్తం సిమెంటు కేటాయింపును తగ్గించారు. అందుచేత ప్రజావసరాలను పూర్తిగా తీర్చడం సాధ్యపడలేదు. మాన్యశ్రీ ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని గురించి 2-2-1980 తేదీన కేంద్ర ఆర్థిక, పరిశ్రమ శాఖమంత్రిగారికి నెం. 4050/ టీ మరియు సి/ 79-2 జి.ఓ లేఖను వ్రాస్తారు. 1980 మొదటి మూడు నెలలకు 80,6,000 మెట్రికుటన్నుల సిమెంటును అదనంగా కేటాయించవలసిందిగా ఆ లేఖలో కోరారు. ఆవిధంగా చేస్తే ముఖ్యమైన పనులు మరీ కుంటుపడకుండా వుండగలవని కేంద్రానికి ఆ లేఖలో తెలియజేయబడింది. కేంద్ర ప్రభుత్వం నుండి సమాధానం అందవలసి వుంది.

సిమెంటు ధరలు ఈ క్రింది విధంగా వున్నాయి :

		1-10-79 తేదీన మెట్రిక్‌టన్ను 1కి రూ॥	1-1-80 తేదీన మెట్రిక్‌టన్ను 1కి రూ॥
(ఎ)	రాష్ట్రంలో ఉత్పత్తి చేయబడి రాష్ట్రంలో అమ్మబడు సిమెంటు ..	519-11	528-02
(బి)	రాష్ట్రేతర ఫ్యాక్టరీలలో ఉత్పత్తి చేయబడి రాష్ట్రంలో అమ్మబడు సిమెంటు. ..	498-86	502-79
(సి)	దిగుమతి చేసుకున్న సిమెంటు. ..	499-28	528-82

24-9-79 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (టి.సి.) శాఖవారి జి.ఓ ఎమ్.ఎస్ నెం. 629 చ్వారా సవరించిన 9-5-1979 తేదీగల పరిశ్రమలు, వాణిజ్యశాఖవారి జి.ఓ.ఎం.ఎస్.నెం. 894లో నిర్ణయించిన విధముగా అత్యంత దగ్గరగావున్న రైలు స్టేషను నుండి గోదాము వరకు రవాణాకయ్యే చార్జీలు పైన పేర్కొన్న రేట్లు తీర్చలేదు. ఈ ధరలు భారత ప్రభుత్వ సిమెంటు కంట్రోలరు నిర్ణయించిన

re: Acute Shortage of Cement and need to address the Government of India to allot more quota.

ధరల పరిధికపై నిర్ణయించినట్టివి. ప్రభుత్వం ప్రకటించిన పై ధరలకు 10-10 a.m
డీలర్లు సిమెంటును అమ్మవలసివుంటుంది

సామాన్య ప్రజలకు సిమెంటు లభ్యం కావాలనే దృష్టితో సిమెంటు పంపిణీ పై పాఠికంగా కంట్రోల్లు విధిస్తూ 9-11-1979 తేదీన పరిశ్రమలు వాణిజ్యశాఖ జి.ఓ.ఎం ఎస్.నెం. 701లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం, జిల్లా కలెక్టరు తమ జిల్లాలోని స్థానిక డీలర్లపై పర్మిట్లు జారీ చేసే అధికారం కల్గివుంటారు. స్టాకిస్టులకు సరఫరా చేయబడిన సిమెంటులో 50 శాతము సిమెంటు అమ్మడానికి పై పర్మిట్లు జారీ చేస్తారు. స్టాకిస్టులు మిగిలిన 50 శాతము సిమెంటును ప్రభుత్వం ప్రకటించిన ధరలకు వాడకందార్లకు అమ్మవచ్చు.

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలోని సిమెంటు స్టాకిస్టులకు సరఫరా చేయబడిన సిమెంటులో 50 శాతము సిమెంటు పంపిణీ చేయటానికి పరిశ్రమల శాఖ డైరక్టరుకు అధికారం కలిగివుంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవాణిజ్య సంస్థ కూడా రాష్ట్రంలో కొన్ని ప్రదేశాలలో డిపోలను నిర్వహిస్తున్నది. ఈ డిపోలకు సరఫరా చేయబడిన సిమెంటులో కూడా 50శాతం సిమెంటు సందర్భమును బట్టి కలెక్టరు లేదా పరిశ్రమల శాఖ డైరక్టరు పంపిణీ చేస్తారు.

సిమెంటు పంపిణీపై పాఠికంగా విధించిన కంట్రోల్లును సవాలు చేస్తూ కొంతమంది సిమెంటు డీలర్లు హైకోర్టులో వేసిన రిట్ పిటీషన్లను పురస్కరించుకొని 9-11-1979 తేదీగల పరిశ్రమలు, వాణిజ్యశాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం. 701 జి.ఓ.ను అమలును హైకోర్టు నిలుపుచేసి ది. రిట్ పిటీషన్లను గట్టగా ఎదుర్కొనేందుకై ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

బహిరంగ అమ్మక వర్గపు సిమెంటు పంపిణీలో జిల్లా కలెక్టరు, పరిశ్రమల శాఖ డైరక్టరు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించటానికి సిమెంటు డీలర్లు చేసే అక్రమాలను అరికట్టడానికి వీలుగా బహిరంగ అమ్మక వర్గపు సిమెంటు పంపిణీపై 100 శాతం కంట్రోల్లును విధించటం వాంఛనీయం అనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ సల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ఇంత దీర్ఘమైన స్టేటుమెంట్ మీద పెడితే మాకు ముందుగానే చదువుకోడానికి అవకాశం ఉండేది. 1979 మొదటి క్వార్టరులో 6 లక్షల టన్నులు ఇచ్చాం అనారు. క్రమేణా మూడు లక్షల టన్నులకు తగ్గించుకుంటూ వచ్చారు. ప్రొడక్షన్ పెరిగి ఉండాలి. ఈ విధంగా తగ్గడానికి కారణం ఏమిటి? ఆంధ్రప్రదేశ్ అంటే ఇంత చిన్న చూపు ఎందుకు? డెవలప్‌మెంటల్ కార్యక్రమాలన్ని నిలిచి పోతున్నాయి. రైతు మోటార్ షెడ్ వేసుకోవాలన్నా కాటిల్ షెడ్ వేసుకోవాలన్నా ఇబ్బందిగా ఉంది. దీనిని సవరించడానికి మంత్రిగారు ఏమి చర్య తీసుకున్నారు? స్వయంగా ఢిల్లీ వెళ్లి మాట్లాడారా? బజారులో రెండింతల ధరకు అమ్ముతున్నారు

శ్రీ ఎ. వీరప్ప: — ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం ఇచ్చాపురంలో 20 శాతం కట్ చేయడం జరిగింది. 7 లక్షల టన్నులు మనకు రావలసి ఉండగా మూడు లక్షల టన్నులతో జరుపుకొంటున్నాము. అధికారులను ఢిల్లీకి పంపడం జరిగింది. నేను కూడ వెళ్ళి మాట్లాడాను. ఎడిషనల్ ఏలాట్‌మెంటుకు ప్రయత్నం చేస్తున్నాం. 7 పాయింట్ వర్సంట్ కంట్రోల్స్‌నుంచి తెచ్చే ఆలోచన ప్రభుత్వం ముందున్నది.

PAPERS LAID ON THE TABLE

G.O.Ms.No. 197, Panchayati Raj (Sam.I) Dept. D/6-3-79
G.O.Ms.No. 307, Panchayati Raj (Sam.I) Dept D/1-4-79

Sri M. Daga Reddy:—Sir, I beg to lay on the Table:

"Copies of the following notifications in which certain rules and amendment to rules have been issued under Section 10 and under clause (xi) of sub section (1) of 217 section 54 read with section 61 and snbsection (i) of Section of the Andhra Pradesh Gram Panchayats Act, 1954:

Sl. No.	Reference to G.O. & date in which the notification has been published in the Andhra Pradesh Gazette.	Reference to the Gazette and date
1.	G.O.Ms No. 197, Panchayati Raj (Sam. I) Dept., D/6-3-1979.	Published at pp 1—3 of the Rules Supplement to Part-VII of the A.P. Gazette, dated 22-3-1979.
2.	G.O.Ms.No. 307, Panchayati Raj (Sam.I) Dept., D/1-4-1979.	Published at pp. 164 to 167 of the Rules Supplement to Part–I of the A.P. Gazette d/ 31-5-1979.

Mr. Speaker:—Papers laid.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—పంచాయతీరాజ్ డిపార్టుమెంటు నుంచి వచ్చిన ఈ జీ.ఓ. 1979 మార్చి 6వ తేదీ మార్చి 22న పబ్లిష్ చేసారు. తర్వాత శాసన సభ రెండు సార్లు సమావేశమైనది. ఐనా లేటిలు పై పెట్టకుండా ఈ సమావేశంలో, ఇంత లేటుగా పెడుతున్నారు. జీవోలు కూడా శాసన సభ్యులకు తెలియకుండా చేస్తున్న ప్రయత్నమా అనుకోవలసి వస్తున్నది.

In this connection I would like to bring to your notice, an earlier ruling given by the Speaker-Legislative Assembly Debates dated 26th September 1969. Perhaps the Speaker was Sri B.V. Subba Reddy.

"Papers laid on the Table-Delay in–Laying the Papers on the Table of the House -Deprecated.

With regard to laying of papers on the Table of the House there is a statutory obligation under various Acts under which the Minister concerned has got to lay papers on the Table of the House. In a number of cases there is considerable delay of 6 months and one yrar or like that and when asked to explain as to who are responsible for the delay, I am not getting proper explanation. In some cases they did not even tell me the persons who are responsible for this delay. I feel these are cases where it amounts to contempt of the House. I am only sending one such case to the Privileges Committee to find out the persons who are actually responsible for that delay and take them to task. Hereafter if I do not get the information within a particular date I am going to hold the Minister concerned and the Secretary concerned responsible for the delay and deal with them for the contempt of the House. This was the case of 28th November, 1968 and it should have been placed on the Table of the House in March Session. They did not do it. When asked to explain, they are saying that the Legislature Department is responsible for the delay. They are not even telling the names of the persons responsible for the delay. I consider there is a prima facie case for referring to the Privileges Committee. It is for the Privileges Committee to find out who are responsible and give their opinion."

I am not talking about the privilege or the contempt of the House.

అని స్పీకర్ గారు చెప్పారు. తమరు ఈ అధ్యక్ష స్థానానికి వచ్చిన తరువాత కూడ పిల్లైనంత తొందరగా పేపర్లు టేబుల్ పైన ప్లేస్ చేయాలని ఆదేశము యిచ్చిన తరువాత కూడ జాప్యము చేయడానికి కారణమేమిటి? చాలా చిన్న రిపోర్టు. యాన్యువల్ రిపోర్టు ఏమి కాదు. అవైతే పైసు పట్టవచ్చు. ప్రింటింగ్ ప్రెస్ బిజీగా వుందని చెప్పవచ్చు. ఇంత చిన్న జి.ఓ.ను యిక్కడ ప్లేస్ చేయడానికి ఆలస్యము చేశారు అంటే ఈ సభను అగౌరవ పరచడం తప్ప ఇంకేమీ కాదు.

(శ్రీ యం. కాగారెడ్డి:—ఈ జి.ఓ.లు నోటిఫై అయినా కూడ పేపరు షార్టేజ్ వల్ల ప్రింట్ అవడానికి జాప్యమవుతున్నది. ఏమైనప్పటికి ఇకముందు ఇట్లా జాప్యము జరగకుండా చూస్తాము.

20th Annual report and accounts for 1977-78 of the A.P. State Ware housing Corporation.

Sri M. Baga Reddy :–Sir, On behalf of the Minister for Civil-Supplies, Marketing and Warehousing, I beg to lay on the Table :

A copy of the 20th Annual Report and Accounts for the financial

year 1977 78 of the Andhra Pradesh State Warehousing Corpoartion as required under section 31 (11) of the Warehousing Corporation Act, 1962.

Fourth Annual Report on the working of the A.P. State film Development Corporation for 1978-79.

Smt. B.Sarojini Pulla Reddy: Sir, I beg to lay on the Table: A copy of the Fourth Annual Report on the working of the A.P State Film Development Corporation, Hyderabad for the year 1978-79 under section 619-A (3)of the India Companies Act,1956.

Mr. Speaker :—Papers laid on the Table of the House.

MOTION ON ADDRESS BY THE GOVERNOR

(శ్రీ) యం. బాగారెడ్డి:—అధ్యక్షా. .....

(శ్రీ) యం. వెంకయ్యనాయుడు:— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదములు తెలిపే తీర్మానాని ముఖ్యమంత్రిగారు సమాధానము చెప్పాలి కదా. ఇది చాల ముఖ్యవిషయం కదా.

మిస్టర్ స్పీకరు:—ముఖ్యమంత్రిగారికి ఆరోగ్యము సరిగా లేదు.

(శ్రీ) యం వెంకయ్యనాయుడు:—నిన్న నవ్వుతూ ఫొటోలు తీయించుకొన్నవి వేపర్సులో వచ్చాయి.

మిస్టరు స్పీకరు:—విధిలేని పరిస్థితులలో అక్కడకు వచ్చారు. అసలు లేచి నిలబడలేని పరిస్థితిలో వున్నారు.

(శ్రీ) యం. వెంకయ్యనాయుడు:—ఎయిర్ పోర్టుకి వెళ్ళి రిసీవ్ చేసుకొనడం ముఖ్యమా?

10-20 a m. మిస్టర్ స్పీకర్:—కర్టెసీ కోసము వెళ్ళారు.

(శ్రీ) యం. వెంకయ్యనాయుడు:—కర్టెసీ కోసం కాదని ఎవరంటారు?

(శ్రీ) యం. బాగారెడ్డి —అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై గౌరవ సభ్యులు వెంకయ్యనాయుడుగారు చెప్పినట్లు ముఖ్యమంత్రిగారు సమాధానము చెప్పవలసినదే. కాని యిప్పుడే తమరు శలవిచ్చినట్లు ముఖ్యమంత్రిగారి ఆరోగ్యము సరిగా లేనందువల్ల రాలేదు. నిన్న ఏదో ఫంక్షన్‌కి వచ్చారు అంటే ఆక్కడ 10నిమిషాలుకూర్చొని మాట్లాడి వెళ్ళడం కాని యిక్కడ 40నిమిషాలపాటు నిలబడి సమాధానం చెప్పడమంటే కొంత స్ట్రెయిన్ అవుతుందనే కారణం తప్ప హౌస్‌ని కించపరచాలనే ఉద్దేశ్యము కాదు.

(Sri A, Eswar Reddy in the Chair)

(శ్రీ) పి. సుందరయ్య:—వారు యిక్కడకు రొచ్చి మాట్లాడడానికి కూడా మాకభ్యంతరం లేదు.

(శ్రీ) యం. భాగారెడ్డి : అదే కారణం కాని హౌస్‌ని కించపరచాలనే ఉద్దేశ్యము లేదని వారివైపునుంచి మనవిచేస్తున్నాను, ఈ చర్చలలో 40 మంది సభ్యులు పాల్గొని సుదీర్ఘముగా చర్చించడం జరిగింది, గత 28 సంవత్సరాలుగా ఈ చర్చలలో కొన్నిసార్లు పాల్గొనే అవకాశం నాకు కూడ కల్గినది, వినే అవకాశం కల్గినది. ఈ చర్చలను చూస్తే సామాన్యముగా డెమక్రసీలో వున్న పద్ధతే అనుకోండి. క్రొత్త విషయమేమి కాదు, ప్రతిపక్షములో వున్న వారు లిట్టర్‌గా క్రిటిసైజ్ చేయడం జరుగుతుంది. ప్రభుత్వం ఏమైనా మంచి పనులు చేసినా కూడా వాటిని వారి దృష్టితోనే చూసి క్రిటిసైజ్ చేయడం జరుగుతూనే వుంటుంది. వారు కూడ వారి పార్టీ పాలసీ దృష్టిలో చూడవలసివస్తుంది, ఒక్కడకు వచ్చి ప్రభుత్వం చేసిన మంచి పనులను పొగడుతువుంటే అది అబ్బాజిషన్ పని కాదేమో అని భావించవచ్చు. వారికి ఆ యిబ్బంది రావచ్చు. వారు పొగుడుతూవుంటే అసెంబ్లీకి పోయి ప్రభుత్వం చేసిన మంచి కార్యాలను పొగడడం మంచిది కాదని వారి అనుచరులనుంచి క్రిటిసిజమ్ రావచ్చు.

(శ్రీ) పి. సుబ్బయ్య:—మంచి పనులు వారు చేస్తే వాటిని మేము క్రిటిసైజ్ చేసే సమస్య వుండదు. వారు మంచి పనులు చేయడం లేదని, ప్రజల యిబ్బందులను తీర్చాలని చెబుతున్నాను.

(శ్రీ) యం. భాగారెడ్డి. పూల సుబ్బయ్యగారుగాని, యితర గౌరవసభ్యులు కాని మాట్లాడినపుడు మేము ఇంటర్ ఫియర్ కాలేదు. నేను ఇంకా కంక్లూజన్‌కి రాలేదు. మొదలు పెట్టాను. ముగించిన తరువాత నేను ఆక్కడే వుంటాను ఏమైనా ఇటువంటివి అడగదలచుకొంటే వారు అడగవచ్చు. కొద్దిగా ఓపిక పట్టాలని మనవి చేస్తున్నాను, ఏ రంగు అద్దాలు పెట్టుకొని చూస్తే అ రకముగానే కన్పిస్తుంది ప్రపంచము అని సామెత చెప్పినట్లు వారు అదే దృష్టితోనే చూడవలసివస్తుంది. వారు చూస్తున్నారు కూడ. ప్రభుత్వం చేసినా మంచి పనులనుగురించి కొందరు మంచి మాటలు చెప్పారు. అటువంటివారికి నా ధన్యవాదాలు చెబుతున్నాను. వెంకయ్య నాయుడుగారు మాట్లాడుతూ పనికి ఆహారం పథకం క్రింద అంతో ఇంతో ఈ రాష్ట్రానికి కొంత లాభము కల్గినదని ఒప్పుకొన్నారు. అన్నీ చెడ్డవిచేస్తున్నామని కాదు, అన్ని మంచిగా చేస్తున్నామని కాదు. పని చేస్తున్నపుడు కొన్ని పొరపాట్లు జరగవచ్చు. మేము దేవకలము, మా ప్రభుత్వములో వున్న వారినుంచి పొరపాట్లు జరగవు అని కాదు. అది వారి ఐడియాస్ నుంచి చూసినపుడు కరెక్ట్ కావచ్చు. వారు చెప్పినదే ఒప్పుకోవాలంటే అది కరెక్ట్ కాదు. ఏ రాష్ట్రప్రభుత్వమైనా అధికారంలోకి వచ్చినపుడు అంతకుముందున్నట్లుగానే నడిపిస్తే దానిపైన అలజడి రావడానికి అవకాశం తక్కువగా వుంటుంది. ప్రజల శ్రేయస్సుకోసము మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తే, స్పీడ్ పెంచితే దానిమీద అలజడి వాస్తవముగా ఎక్కువవస్తుంది. మా ముఖ్యమంత్రి డా. చెన్నా రెడ్డిగారికి అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పీరియన్స్ వుంది. డైనమిజమ్ వుంది. కాబట్టి వారే ప్రభుత్వమును నడిపే ధోరణిలో ప్రజల శ్రేయస్సుకోసము కొన్ని సౌకర్యాలను కల్పించాలని స్పీడ్‌ని పెంచి కొన్ని కార్యక్రమాలను అమలులో పెట్టారు ప్రకాశం, నెల్లూరు జిల్లాలో నైట్‌లోన్ వచ్చినపుడు కలెక్టరునుంచి రిపోర్టు వస్తుంది అని వెయిట్ చేయకుండా కలెక్టరకు ఫోన్ చేసి

ఇట్లా చేయండి, అట్లా చేయండి అని కాకుండా వారే అక్కడకు వెళ్లి వారం, పది రోజులు అక్కడ వుండి అక్కడి అధికారులతో క్లోజ్ కాంటాక్ట్స్ పెట్టుకొని డెసిషన్స్ తీసుకొని మంచి కార్యక్రమాలను అమలుజరిపిన సంగతి అందరకు తెలుసు.

10-20 a.m

అంతేకాదు సైక్లోన్ విషయం వచ్చినప్పుడు కరీంనగర్, నిజామాబాద్‌లలోని ప్రజలు ఇండ్లకు తాళాలు కూడా వేయకుండా ఎక్కడి ఆస్తులు అక్కడే వదలి వస్తే ముఖ్యమంత్రిగారు కరీంనగర్ తమ కుటుంబముతో సహా వెళ్ళి చస్తే మీతో పాటే నేనూ నా కుటుంబము చస్తాము అని చెప్పి ఆ రాత్రి అక్కడే గడిపారు. మిగిలిన మంత్రులను కూడా ఆ జిల్లాలలోనే వుండమన్నారు. సైక్లోన్ వచ్చినపుడు ఎక్కువ ప్రాణ నష్టం జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నందుకు నేను ప్రభుత్వాధికారులను కూడా అభినందిస్తున్నాను. వారి కర్తవ్యాన్ని వారు నిర్వర్తించారు అని కాకుండా మంచి పని చేసినప్పుడు ఎవరినైనా అభినందించ వలసిందే. కొన్ని కొత్త స్కీములు తీసుకుంటున్నాము. గ్రామ గ్రామానికి బస్సులు వేస్తామన్నాము. వీకర్ సెక్షన్స్‌కు ఇండ్లు కట్టిస్తామన్నాము. పంచాయితీ సమితులను గ్రామపంచాయితీలను రీఆర్గనైజ్ చేయవలసివుంది. క్రొత్త బడియాలు వచ్చినప్పుడు క్రొత్త ఏర్పాటుచేస్తున్నప్పుడు ఏడ్మినిస్ట్రేషన్‌లో మార్పులు తెచ్చి వర్క్ కల్చర్ చేస్తున్నప్పుడుకొంత అలజడి వస్తుంది. కొంత కన్‌ఫ్యూజన్ వస్తుంది. అన్ని గ్రామాలకూ బస్సులు వేశామా, అన్ని గ్రామాలకు రోడ్లు వేశామా, వీకర్ సెక్షన్స్ అందరికి ఇండ్లు కట్టించామా అన్న దాని కంటే ముందుగా అలాంటి భావంవారిలో కల్పించాము. పనులు ప్రారంభించాము. ఈ పనులన్నీ ఒక్కరోజులో, ఒక్క నెలలో, ఒక సంవత్సరంలో చేయాలంటే సాధ్యం కాదు. అన్నీ ఒకేసారి పూర్తిచేయడం మానవమాత్రులకు సాధ్యం కాదు. మంత్రమో, తంత్రమో, యంత్రమో అయితే సాధ్యం అవుతుందేమో. చందమామ, బాలమిత్ర వంటి పిల్లల పత్రికలలో వుండే కథల మాదిరిగా అన్నీ ఒక్కసారిగా చేసే శక్తి మానవునకు వుండదు. మనము కష్టపడాలి. ఒక అభిప్రాయాన్ని కలుగ చేశాము. కొన్ని గ్రామాలకు రోడ్లు వేస్తున్నాము. కొన్నిటికి బస్సులు నడిపిస్తున్నాము. ఇండ్లు కట్టుకోటానికి వీకర్ సెక్షన్స్‌కు ఇండ్ల స్థలాలు ఇస్తున్నాము. డబ్బు ఇచ్చి ఇండ్లు కట్టుకోటానికి ప్రయత్నిస్తున్నాము. రెండున్నర లక్షల ఇండ్లు పూర్తయ్యాయి. 200 రూపాయల నగదు, 200 రూపాయల విలువగల బియ్యం ప్రతి ఇంటికి ఇచ్చాము. అంతా పూర్తిగా నూటికి నూరు పాళ్లు చేశామని చెప్పడం లేదు. నేను కరీంనగర్ చూశాను, వరంగల్లు చూశాను, జనగాం చూశాను, నారాయణఖేడ్, మెదక్ జిల్లాలు చూశాను. 80 పర్సంటు ఇండ్లు కట్టుకొన్నారు. ఇచ్చిన డబ్బు సద్వినియోగం చేయని వారు పెంటారు అంత పెద్ద ఎత్తున కార్యక్రమం తీసుకున్నపుడు ఎక్కడైనా పొరబాటు జరిగి వుండవచ్చు. దానినే ప్రచారం చేసి ఈ స్కీము వనికిరాదు, ఇది తీసుకోకూడదు అని చెప్పటం మంచిది కాదు. 400 రూపాయలు సరిపోదు. 4 వేల రూపాయలు కావాలని చెప్పవచ్చు. మన రాష్ట్రంలో ఇండ్లు కావలసినవారు లక్షల సంఖ్యలో వున్నారు. ఈ సంవత్సరం రెండున్నర లక్షల ఇండ్లు కట్టి వచ్చే సంవత్సరం మూడున్నర లక్షలు కట్టి మరి రెండు సంవత్సరాలలో 11 లక్షల ఇండ్లు పూర్తి చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి వుంది. చేస్తున్నంతలో తప్పిపడాలి. నేను

ఇబ్రహింపట్నం వెళ్ళినపుడు అక్కడ 200 మందికి ఇండ్లు అవసరం అయితే 150 మందికి ఇచ్చారు. మిగిలిన 50 మంది వచ్చి మేము ఏ పాపము చేశాము, మాకు ఎందుకు ఇండ్లు ఇవ్వలేదు అని గోల పెట్టారు. ఎక్కడ కాలనీలు కట్టిస్తున్నా మో అక్కడ రోడ్లు వేస్తున్నాము, చెట్లు నాటిస్తున్నాము. విద్యుచ్ఛక్తి ఇవ్వటానికి ఏర్పాట్లు చేస్తున్నాము. సీటి సౌకర్యం కలుగచేస్తున్నాము. హరిజనులకు ప్రత్యేకంగా కాకుండా అప్పర్ క్లాసెస్ వారితో కలసి వుండే కాలనీలను కూడా నేను చూశాను. ఒక కమ్యూనిటికి కాలనీ కాకుండా అందరూ కలసి వుండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అలా చేసింది. ఓల్డేజ్ పెన్షన్‌పైన విమర్శ వచ్చింది. ఈ ప్రభుత్వం బడ్జెటులో 70 లక్షలు ప్రొవైడ్ చేసి కోటి 50 లక్షలు చేశాము. వచ్చే సంవత్సరం బడ్జెటులో ఇంకా పెంచాలనే ఉద్దేశం వుంది. మన రాష్ట్రంలో చాలా ఎక్కువ సంఖ్యలో వున్నారు. సాధ్యమయినంతవరకూ అందరకూ ఓల్డేజ్ పెన్షన్ ఇవ్వాలనే ఉద్దేశం ప్రభుత్వానికి వుంది. విద్యుచ్ఛక్తి గురించి లచ్చన్న గారు ఇతరులు కూడా చెప్పారు. వర్షాలు తక్కువ అయినందువల్ల, లోయర్ అప్పర్ సీలేరులలో మాచ్‌ఖండ్‌లో నీరు లేనందువల్ల విద్యుత్ ఉత్పత్తి తగ్గింది. రామగుండంలో నెంబర్ 5,6 పని చేయనందువలన షార్టేజ్ వచ్చింది. 20 మిలియన్ యూనిట్స్ అవసరం అయితే 14 మిలియన్ యూనిట్స్ ప్రొడ్యూస్ అవుతున్నది. దానిని సరిపుచ్చాలంటే కొంత కట్ చేసుకోవలసివుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటి బోర్డు వారితో సంప్రదించి కట్ ఇంపోజ్ చేస్తున్నది. అది కూడా రూరల్ సెక్టారులో ప్రత్యేకంగా రైతులకు కట్ వర్తింపకూడదని నిర్ణయం తీసుకోవడం జరిగింది. పెద్ద యిండస్ట్రీస్ హైటెన్షన్ లైన్సు యూజ్ చేసేవారికి కొంత కట్ చేయడం జరిగిన మాట వాస్తవమే. కాని అగ్రికల్చరిస్టులకు 10-30 a.m.
స్ట్రీట్ లైట్సుకు డోమెస్టిక్ కంజమ్ప్షన్‌కు గాని కోరత చేయలేదు. హైదరాబాదు సిటీలో అక్కడక్కడ బల్బులు పెట్టి విందులు, వింతలు చేసుకుంటున్నారనే విమర్శ రావడం జరిగింది. నేను ఎలక్ట్రిసిటి బోర్డువారితో మాట్లాడాను. ఆ బల్బుల్తో కాలే ఎలక్ట్రిసిటి చాలా తక్కువ అని యిన్‌సిగ్నిఫికెంటు అని చెప్పడం జరిగింది. అది కూడా అంతోయింతో అవసరం వుంటుంది. దానివల్ల పెద్ద ప్రొడక్షను అవుతుందనే సమస్య లేదు. పోతే గ్రామ పంచాయతీలకు గాని పంచాయతీ సమితులకు గాని జిల్లాపరిషత్తులకు గాని కోఆపరేటివ్స్‌కు గాని ఎన్నికలు పెట్టడం లేదు, యింటెన్షనల్‌గా పోస్టుపోన్ చేస్తున్నారనే మాట చెప్పటం జరిగింది. ప్రభుత్వానికి అటువంటి వుద్దేశం ఎన్నడూ లేదు. ఈ రోజు కూడా లేదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వానికి భయం కూడ లేదు. ఎన్నికలు అంటే ఏమిటో మాకు తెలుసు. ఎన్నికలు పెట్టుకున్నాం, గెలిచాము. యీ ఎన్నికలలో భయం ఏమీలేదు. అయితే వాస్తవమైన విషయం మనవి చేయవలసిన బాధ్యత నామీద వుందని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే పంచాయతీ ఎన్నికలు సమితి జిల్లా పరిషత్తు ఎన్నికలు తొందరగా పెట్టాలని నిర్ణయం తీసుకున్నది. తీసుకున్న తరువాత ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం అనుకున్నదేమంటే యీ రాష్ట్రములో హరిజనులకు గాని గిరిజనులకు గాని వీకరు సెక్షన్సుకుగాని అసెంబ్లీలలో పార్లమెంటులో ఏ విధంగా అయితే వారు రావడానికి అవకాశం వుందో అటువంటి అవకాశమే వీటిలో కూడ యివ్వాలనే వుద్దేశముతో మనకున్న యాక్టుకు

అమెండుమెంటు తీసుకురావడం జరిగింది. ఈ అమెండుమెంటు తీసుకురావడానికి కొంత ఆలస్యం అయింది. అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలతో 21 సంవత్సరాలు వున్నవారికి ఓటింగు అధికారం వుంది. కాని పీటిలో 18 సంవత్సరాల వయస్సు వున్నవారికి ఓటింగు అధికారం యివ్వాలని చేయడం జరిగింది. ఇవి అన్ని నిర్ణయాలు తీసుకన్న తరువాత యాక్టులో అమెండుమెంటు తీసుకురావడం వల్ల కొంత ఆలస్యంఅయింది. కోర్టులో ఛాలెంజి చేయడం జరిగింది. కోర్టు విషయం ఏమి అన్నా కష్టం. స్టే యివ్వకుండా నిర్ణయం తీసుకోకుండా కేసు నడిపించారు. నిర్ణయం ఎగేన్స్ట్‌గా వస్తుందా ఫర్‌గా వస్తుందా అని పూహించే అధికారం కాని అవకాశం కాని మాకు లేదు. కొన్ని కోట్ల రూపాయిలు ఖర్చు పెట్టించి ఎన్నికలు కంపెల్ట్ చేయిస్తే ఎగేన్స్ట్‌గా వచ్చి తరువాత యిన్‌వాలిడ్ అయిపోతే ప్రభుత్వం మీద విమర్శ వస్తుంది. దానికి వేట్ చేయడం జరిగింది తరువాత వర్షాకాలం వచ్చింది. పాజిబుల్ కాదు. తరువాత చేద్దామనకుంటే పార్లమెంటు ఎన్నికలు వచ్చాయి. ఇప్పుడు ఎన్నికలు జరపడానికి డేట్స్ అన్ని నిర్ణయం చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం ఏమి అనుకున్నారంటే తాలూకా సమితి కోటర్మినస్ వుండాలని, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్తాను లాంటి వేరే రాష్ట్రాలలో తాలూకా సమితి కోటర్మినస్‌గా వున్నవి. దానిలో అడ్మినిస్ట్రేషను చాలా కన్వీనియంట్‌గా వుంది. అక్కడ తాలూకాలు గాని సమితులు గాని చాలా చిన్నగా వున్నవి. మనవద్ద ఒకప్పుడు 446 పంచాయతి సమితులు వున్నవి. తరువాత కాలములో 328 చేశాం. 208 తాలూకాలు వున్నవి. పంచాయతి సమితులను తక్కువ చేసి యీక్వల్ నంబరు చేసి రెండింటిని కోటర్మినస్ చేయాలనుకున్నాము. అయితే సమితులను తగ్గించకూడదని చాలామంది రిప్రజంటు చేయడం జరిగింది. ఈప్రభుత్వం తాలూకాలను పెంచి అవసరం అనుకుంటే సమితులను కూడా తక్కువ చేసి తాలూకా సమితి రెండింటిని కోటర్మినస్ చేయాలనే కార్యక్రమం నడుస్తున్నది జిల్లావారిగా సమితులన్నింటిని కోటర్మినస్ చేయాలనే పుద్దేశముతో చేయడం జరుగుతున్నది. ఇవి అన్ని చేస్తున్నాం, పంచాయతి సమితుల ప్రెసిడెంట్సును ఎన్నుకునేదానికి 18 ఏప్రిల్ కేదీ నిర్ణయం చేశాము. దాని తరువాత గ్రామ పంచాయతి జిల్లా పరిషత్తు ఎన్నికలు అవి అయిన తరువాత వెంటనే కోఆపరేటివ్ ఎన్నికలు పెడుతామని గవర్నరుగారి ప్రసంగములో చెప్పడం జరిగింది.

ఇక డ్రాట్టు, సైక్లోను విషయం. మన రాష్ట్రములో యీ సంవత్సరము కొన్ని ప్రాంతాలలో డ్రాట్టు రావడం జరిగింది. ప్రతీ సీటి సమస్యను గాని పంటలు లేకుండా పరిస్థితినిగ్గాని ఎదుర్కోడానికి కేంద్రప్రభుత్వం ఏమి యిస్తుంది ఏమి యివ్వదు అనేది ఆలోచించకుండా డబ్బు యివ్వడం జరిగింది. ఈ మధ్యన బీహార్‌లాంటి రాష్ట్రాలకు వెళ్ళి చూచినప్పుడు డ్రాట్టు పరిస్థితి కేంద్రప్రభుత్వానికి ప్రాణి వేట్ చేస్తున్నారు కాని యీ ప్రభుత్వం పనులు తొందరగా జరగాలని కొంత డబ్బు ఏర్పాటు చేసి కేంద్రానికి ప్రాయడం జరిగింది. ఆ కార్యక్రమాలు జరుగుతున్నాయి. యింకా ఎక్కువడబ్బు కావాలని కేంద్రాన్ని కోరుతున్నాము. పనికి ఆహారం పథకం క్రింద కూడా కొన్ని పనులు తీసుకోవడం జరిగింది. ఇదివరకు బెంగాల్, ఒరిస్సాలాంటి రాష్ట్రాలు 1977 లో ఆ పథకం క్రింద లాభ పడ్డాయి.

లెంగల్ మూడు లక్షల టన్నులు, ఖరిస్సా రెండు లక్షల టన్నుల ధాన్యం ఖర్చు చెట్టాయి. దురదృష్టవశాత్తు ఆ రోజులలో మన రాష్ట్ర ప్రభుత్వం యీ కార్య క్రమం తీసుకోలేదు. తరువాత రోజులలో తీసుకోవడం జరిగింది మనం సంవత్సరమున్నర వేస్టు చేసి కార్యక్రమం తీసుకోనందుకు నష్టపడ్డాం. ఇంత వరకు మనం 4 లక్షల టన్నులు మనం ఖర్చు పెట్టాము. దీనితోబాటు టువర్డ్స్ క్యాష్ కంట్రిబ్యూషన్స్ కూడా కోటి 20 లక్షలు ప్రభుత్వం రిలీజ్ చేసింది. గత సంవత్స రం కూడా రిలీజ్ చేయడం జరిగింది. ఇంకా కొంతడబ్బు ప్రభుత్వం రిలీజ్ చేయ బోతున్నది. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం కింద పంచాయతి సమితి, పంచాయతి, జిల్లా పరిషత్తుల వనరులను బట్టి కొన్ని క్యాష్ కంట్రిబ్యూషన్సు రావడం జరిగింది. సిరిసిల్లా గ్రామములో స్కూలు బిల్డింగు కట్టడానికి లక్ష రూపాయలు ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం కింద క్లాష్ కంట్రి బూషన్ యిచ్చారు. చాలా గ్రామాల లో పల్లెలు ముందుకు వచ్చి కంట్రిబ్యూట్ చేసి పనులు చేయించుకుంటున్నారు. ఇ కొక లక్ష టన్నులు వెంటనే రిలీజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రాశాము. నిన్న సాయంత్రమే నాకు ఒక్కడి మినిస్టరుగారి నుండి లెటరు వచ్చింది, తొందర. గా రిలీజ్ చేస్తున్నామని వారు ప్రాశారు. ఆ పథకం క్రింద వందకోట్ల కార్య క్రమం యీ ప్రభుత్వం చేపట్టడం జరిగింది.

దీనినుంచి ఇంకా ఎక్కువ లాభపడాలని నేను మనవి చేస్తున్నాను. 10-40 a.m.
శ్రీ శివరామ కృష్ణారావుగారు, శ్రీ పూల సుబ్బయ్యగారు రాయలసీమ ఏరియా లో ఇరిగేషను ఫెసిలిటీసు గురించి మనవి చేయడం జరిగింది. రాయలసీమ ఏరియా కాని తెలంగాణా ఏరియా కాని శ్రీకాకుళం, విశాఖపట్టణం ఏరియా కాని డెవ లప్ చేసే బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది ముఖ్యంగా రాయలసీమ విషయం అందరికి తెలిసినదే. బచావత్ కమిటీ ఏమన్నా ఎవరుఏమన్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకువచ్చి శ్రీ శైలం రైట్ కేనాల్ కార్యక్రమం చేపట్టింది. దానికోసం 8 కోట్ల 70 లక్షల రూపాయలు శాంక్షను చేయడం జరిగింది. హైడ్ వర్క్ పని ప్రారం భించడం జరిగింది. దీనివల్ల 1.90 లక్షల ఎకరాలు సేద్యంలోకి వస్తుంది. సోమశిల ప్రాజెక్టుకు దీనినుంచి నీరు పోయే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వాటన్నింటి గురించి పరిశీలిస్తుంది. ఏయోవిధంగా ఈ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని నేను మనవి చేస్తున్నాను. ఎంప్లాయిమెంటు ప్రాబ్లం గురించి ఒక విషయం మనవిచేస్తాను. హైదరాబాదు సిటీలో సెట్‌విన్ ప్రారంభించడం జరిగింది. ఇప్పుడు ఇది బాగా పనిచేస్తున్నది. దీనివల్ల కొంత నిరుద్యోగ సమస్య తీరుతున్నది అంటే ఇది వేరే జిల్లాలకు కూడా ఎక్స్టెండు చేయాలని ప్రభుత్వానికి ఉంది. ప్రభుత్వం చేస్తుంది కూడా. పాస్ బుక్కుల సంబంధించిన విషయాలన్ని నిన్న రెవిన్యూ మంత్రిగారు చెప్పారు. మిత్రులు శ్రీ ఒవైసీగారు మొన్న మాట్లాడినప్పుడు హైదరాబాదులో లా అండ్ ఆర్డరు ప్రాబ్లం గురించి కొన్ని విష యాలు చెప్పారు.

جناب صدر صاحب ۔ میرے دوست جناب اویسی صاحب نے اپنے جن خیالات کا اظہار کیا ہے میں اس تعلق سے چند الفاظ کہنا چاہتا ہوں ۔ یہ میں مانتا ہوں

کچھہ باتیں ہوئیں جو اچھی نہیں تھیں یہ واقعہ کب شروع ہوا کیسے شروع ہوا اور کہاں سے شروع ہوا اسکی تفصیل میں اگر ہم جانا چاہیں تو بہت دیر لگ جائیگی ۔ میں سمجھتا ہوں کہ اس سے کوئی خاص فائدہ بھی ہونے والا نہیں ہے۔ لیکن کعبتہ اللہ میں جو واقعہ ہوا اور جس کے سلسلہ میں یہاں بند کال کیا گیا میں میرے دوست صلاح الدین صاحب سے پوچھتا ہوں اور وہ اپنے سینہ پر ہاتھہ رکھہ کر اور اپنے دل کو ٹٹول کر جواب دیں کہ اس کا مشورہ کس نے دیا تھا ۔ وہ کس کا مشورہ تھا اور اس مشورہ سے فائدہ ہوا یا نقصان ہوا ۔ یہ کہانی کہاں سے شروع ہوئی میں اسکی تفصیل میں جانا نہیں چاہتا صرف اتنا کہنا چاہتا ہوں کہ ہمارے چیف منسٹر شہر حیدرآباد کی ہر میٹنگ میں یہی کہتے آئے ہیں کہ مسلمانوں سے میرا مطلب صرف کانگریس کے مسلمان ہی نہیں ہیں بلکہ کانگریس کے باہر بھی جو مسلمان ہیں ان سے بھی مجھے محبت ہے۔ ہم اس ملک میں فرقہ واریت ۔ تعصب اور تنگ نظری کو بڑھاوا دیکر ملک کے مسائل حل نہیں کرسکتے ۔ ہم تو یہ چاہتے ہیں کہ اس ملک سے تعصب تنگ نظری اور فرقہ واریت کی بنیاد ہی نکل جائے ۔ کیونکہ نفرت اور تعصب پر جو عمارت تعمیر ہو گی وہ ناپائیدار ہوگی ۔ سعدی صاحب جو فارسی کے ایک مشہور شاعر ہیں انہوں نے کہا ہے ۔

خشت اول چون نہد معمار کج

تاثریا میں رود دیوار کج

نفرت اور تعصب صرف برائیاں ہی لاسکتے ہیں ۔ اچھائیاں نہیں لاسکتے ۔ فرقہ واریت تعصب اور نفرت یہ تمام چیزیں تباہی کی طرف ہی لیجاتی ہیں ۔ ہندوستان کی اور ہمارے بزرگوں کی جو روایات رہی ہیں وہ اگر ہم چھوڑ دیں تو ٹھیک نہیں ہوگا میں میرے دوست صلاح الدین صاحب سے مخاطب ہوں ۔ آپنے ہماری لیڈر محترمہ شریمتی اندراگاندھی کو آنے کی دعوت دی وہ آئیں تو اور باقی الکشن کا کریڈٹ آپ کو حاصل ہوا ۔ اور شہر حیدرآباد کے لوگ یہ سمجھنے لگے کہ آپ کے تعاون کی وجہہ سے ہمارا کینڈیڈیٹ جیتا ۔ لیکن اب لوگ یہ بھی سمجھنے لگے ہیں کہ آپ کے تعاون کے بغیر بھی ہمارا کینڈیڈیٹ جیت سکتا ہے ۔ ہم کو اس کا تجربہ کرنا چاہئے ۔ لیکن میں ان باتوں کی بحث میں پڑنا نہیں چاہتا میں صرف شہر حیدرآباد کے لوگوں سے اپیل کرتا ہوں کہ ان واقعات کو ایک برا خواب ایک ڈراونا خواب سمجھہ کر بھول جائیں ۔ اور محبت اور آشتی کا ایک نیا دور شروع کریں ۔ محبت اور آشتی کا جو پرانا دور تھا پھر وہی شروع کریں ۔

ارقہ واریت تعصب اور تنگ نظری کو دلوں سے نکال دیں - پرانے حیدرآباد کی تاریخ کو دوبارہ شروع کریں - اس لئے میں ہر طبقہ اور ہر سیاسی پارٹی سے اپیل کرتا ہوں کہ وہ اس کام میں حکومت کی مدد کریں - میں زیادہ الفاظ میں الجھنا نہیں چاہتا - اگر الجھنے سے کوئی فائدہ ہوتا ہے تو میں اس کے لئے تیار ہوں - لیکن سمجھتا ہوں کہ ان باتوں میں الجھنے سے بحث اور تکرار بڑھے گی - اور نتیجہ صفر ہی رہے گا - جو باتیں سلجھ سکتی ہیں انکو سلجھانے کے لئے گورنمنٹ اقدام کررہی ہے - اس لئے میں یہاں بحث بڑھانا مفید نہیں سمجھتا - میں ان چند الفاظ کے ساتھ پھر ایک بار شہریان حیدرآباد سے اپیل کرتا ہوں کہ وہ اپنی قدیم روایات کو خصوصاً ہندو مسلم اتحاد کی اور بھائی چارگی کی جو روایات ہیں انکو برقرار رکھیں - اور یہاں ایک خوشگوار فضا پیدا کریں -

شری سلطان صلاح الدین اویسی - اگر باگاریڈی صاحب جیسے شریف آدمی چیف منسٹر ہو جائیں تو انہیں ہر طبقہ کا تعاون حاصل ہوگا -

شری ایم - باگا ریڈی - ہمارے موجودہ چیف منسٹر صاحب میں ہم سے کئی زیادہ خوبیاں ہیں اور وہ ہم سے زیادہ قابل ہیں -

అధ్యక్షా, గౌరవనీయులయిన సభ్యులు పీనల్ ఇంఫ్రాస్ట్రక్చర్‌ను వెయిక్ చేయాలని చెప్పడం జరిగింది. మహబూబ్‌నగర్, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో అటువంటి ఆర్డర్లు ఇవ్వడం జరిగింది. ఈ సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాలలో పంచాయతీ రాజ్ ఎలక్షన్స్ ఉన్నాచేసింగ్ స్కీము, తదితర కార్యక్రమాలను వెంటనే ఎత్తివేసి తీసుకోవాలని ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి ఉద్దేశం ఉంది. ఎన్నికల కోసం వెనుకకు పోయే పరిస్థితి లేదు. ఈ కార్యక్రమాల గురించి ఎవరు ఎన్ని తిట్టినా వాటి గురించి ప్రజలకు బాగా తెలుసు. గత ఎన్నికలలో చాని రిజల్టు చూసాము. పంచాయతీరాజ్ ఎన్నికలలో కూడా అదేరకమైన రిజల్టు ఉంటుంది. మేము వాటి గురించి భయపడవలసిన అవసరంలేదు. ఈ కార్యక్రమాలను తీసుకుంటామని, మనవిచేస్తూ గౌరవనీయులయిన సభ్యులు తమ అమెండ్‌మెంట్సును విత్ డ్రా చేసుకొని ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించాలని కోరుతూనేను విరమిస్తున్నాను.

(శ్రీ ఎం.ఎంకయ్యనాయుడు:—ఇక్కడ ఎలటోరిసిటిలో కోత విధించడం మూలంగా చాల బాధలు పడుతున్నారు అన్ని పక్షాలవారు చెప్పారు. ఒక ప్రక్క కోత విధిస్తూ హైదరాబాదు నగరంలో ఇన్యూమినేషన్ చేయడం బాగా లేదు అంటే దానికి సమాధానంచెబుతూ గౌరవనీయ బాగారెడ్డిగారు అలాంటివి కూడ తప్పనిసరిగా కొన్ని అవసరం అని అన్నారు. ఒక పక్కన పవర్‌కట్ అని చెబుతూ కంటిన్యూస్ ఇల్యూమినేషన్ హైదరాబాదులో చేయడం బాగాలేదు. దానికి ఎన్ని యూనిట్స్ ఖర్చు అయింది అని కాదు. అందుచేత అలాంటి ఇల్యూమినేషన్లు చేయవద్దని ప్రభుత్వం ఆర్డర్సు ఇస్తుందా?

10.50 a.m

(శ్రీ ఎం.భాగారెడ్డి:—అధ్యక్షా, గౌరవనీయ వెంకయ్యనాయుడుగారు చెప్పిన విషయంలో అగ్రికల్చరల్ సెక్టారులో కొంచెం ఇబ్బంది అన్నమాట వాస్తవమే. ఇదివరకు ఎప్పుడు అంటే అప్పుడు ఎలక్ట్రిసిటీపంపు స్టార్టు చేయడానికి వీలుండేది. ఇప్పుడు స్ట్రిక్టుగా చేయడం జరుగింది. ఇది ఫీడర్సుపైన జరుగుతుంది. 8 గంటలనుంచి కొన్ని ఫీడర్సుపైన తరువాత 16 గంటల నుంచి కొన్ని ఫీడర్సుపైన అని ఈ తీరుగా డిస్ట్రిబ్యూట్ చేసి కలెక్టర్లు తెలపడం జరిగింది. అందరు కలెక్టర్లు పాంప్లేట్స్ పంపారో లేదో గాని కొంతమంది కలక్టర్లు పాంప్లేట్స్ ప్రింటు చేసి గ్రామాలలో పంచారు. ఎక్కడైనా కలెక్టర్లు అట్లా చేయకపోతే వారికి కూడా చెప్పి చేయించడం జరుగుతుంది. ఇక ఇల్యూమినేషన్‌కి అది ఒక సైకాలాజికల్ ఫీలింగేగాని ఎలక్ట్రిసిటి ఖర్చు అయ్యేది లేదని వారే అన్నారు హైదరాబాదుసిటిలో అనేక ఫన్క్షన్స్ ఉంటూ ఉంటాయి. వాటిని డిస్కమినేట్ చేసి ఏమైనా చెప్పగలుగుతామేమో చూస్తాను.

(శ్రీ వి. కోదండరామేశ్వరరావు(ఉయ్యూరు):—పంచాయతీ ఎన్నికలలో సమితి ప్రెసిడెంటు ఎన్నికలు మిగతా ఎన్నికలు వేరే వేరే పెట్టాలని చూస్తూ ఉన్నారు. మరి మీ ప్రభుత్వం చేసిన పరిపాలన మీద మీకు పూర్తిగా విశ్వాసం ఉంటే లేదు పంచాయతీ ఎలక్షన్సులో అన్ని ఒకేసారి పెడతారా?

Smt. K. Prabhavathamma(Rajampet):-waiving of penal interest in the other cyclone affected districts may also be considered.

(శ్రీ ఎం. భాగారెడ్డి:—అధ్యక్షా, ఈ సంవత్సరం పంచాయతీ ఎలక్షన్సు బిల్లు వచ్చినప్పుడు గత జనరల్ డిస్కషన్‌లో కూడా మాట్లాడాము. ఒకేసారి పెడితే గెలుస్తామా ఓడిపోతామా అనే సమస్య లేదు అన్ని గెలుస్తామని మేము అనుకోవడంలేదు. అన్ని గెలిచి అపోజిషన్ లేకుండా ఉండాలని మా ఉద్దేశం కాదు కొన్ని గెలుస్తాము, కొన్ని ఓడతాము. అపోజిషన్ ఉంటుంది. దానిని గురించి కాదు. పార్టీ దానిమీద సమితి అధ్యక్షుడి పెట్టాలి. అటువంటప్పుడు అన్ని ఒకేసారి పెడితే బేలెట్ పేపర్సులోను, ప్రింటింగులోను కొన్ని ఇబ్బందులు వస్తాయని విడి విడి గా పెట్టడం జరుగుతోంది. ఇక పరిపాలనమ్మ గారు అడిగిన దానికి కొన్ని జిల్లాలు కడప, కర్నూలు, వెస్టుగోదావరి, విశాఖపట్టణము హైదరాబాదు అన్ని ఎఫెక్టు అయిన మాట నిజమే. కాని మహబూబ్‌నగర్, గాని, నెల్లూరు గాని, ప్రకాశం జిల్లాగాని ఈ మూడు సివియరుగా ఎఫెక్టు అయినవి కాబట్టి వేరే విధంగా ట్రీట్ చేయడం జరిగింది.

(శ్రీ పూల సుబ్బయ్య: మంత్రిగారు కృష్ణా వాటరు రాయలసీమకు అనే విషయం మాట్లాడుతూ 81/2 కోట్ల రూపాయలు కేటాయించామని అన్నారు. దానికి వంద కోట్లు పైన అవసరం ఉండగా కేటాయిస్తే ఏని ఎట్లా జరుగుతుంది. వెండేంటి వెంకటసుబ్బయ్యగారు పదే పదే చెబుతున్నారు ఇక్కిక్కల్ శాంక్షన్ వచ్చింది అని వారు చెబుతున్నారు. మరి ఇక్కడ నేను అడిగితే మంత్రిగారు అటువంటిది చెప్పడం లేదు. ఈ విషయం వివరాలు వారు హౌసుకి తెలియ చేయాలి. రెండవది పంచాయతి ఎలక్షన్సు విషయంలో సమితి ప్రెసిడెంటుకి

కౌన్సిలర్స్‌కి ఒకేసారి ఎలక్షను జరిగేట్లు చేయడానికి ప్రభుత్వానికి ఏమి అడ్డము వచ్చింది? ఒకేసారి జరపవచ్చు కదా?

(శ్రీ ఎం. భాగారెడ్డి:—కృష్ణా వాటరు రాయలసీమకి తరలించే విషయంలో దాని కొరకు 8.75 లక్షలు రూపాయలు కేటాయించడమే కాదు. అక్కడ వర్కు జరుగుతుంది. ఇమీడియట్‌గా వర్కు చేయాలి. కాని పెండేకంటి వెంకటసుబ్బయ్యగారు బహుశ: కేంద్ర ప్రభుత్వంలోగాని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషనులోగాని పర్సనల్‌గా తెలుసుకొన్నారో ఎమో. శాంక్షను అయితే నాకుకూడా సంతోషమే. కాని ఇంతవరకు అటువంటి ఆర్డర్సు గవర్నమెంటుకి రాలేదు. అక్కడ శాంక్షన్ అయిన తరువాత తొందరలోనే రావచ్చును. నేను కూడా ఈ రోజు 81/2 గంటలకు ఆయనతో మాట్లాడుతున్నాను. డిటెయిల్డుగా ఇన్ఫర్మేషను ఏమి ఉన్నదో వారిని కనుక్కుంటాను.

(శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి):—అధ్యక్షా, పనికి ఆహారం పథకంలో మాకు చాలా అందోళన ఉంది. ఎన్నో కార్యక్రమాలు చేపట్టినారు; రోడ్లు, పాఠశాలలు నిర్మిస్తున్నారు. కానీ కొత్త కార్యక్రమాలు ఏవీ చేపట్టడానికి వీలు లేదు. కొత్త కార్యక్రమాలు తీసుకోవడానికి సత్వరం చర్యలు తీసుకుంటారా? తుంగభద్రా హై లెవెల్ కెనాల్ వైడెన్ చేసేందుకు ఒక డివిజన్ పెట్టారు. తుఫాను వచ్చినందువల్ల దానిని ఆంధ్రాలోకు పంపించారు అది పని చేయడం లేదు. అది లేపోవడంవల్ల చెరువులకు నీరు లేక పంటలకు నష్టం వాటిల్లుతున్నది. కనుక హై లెవెల్ కెనాల్‌కు ప్రత్యేకంగా ఒక డివిజన్‌ను పెట్టడానికి ఏర్పాటు చేస్తారా? 11-00 a.m.

(శ్రీ ఎమ్. భాగారెడ్డి —వెంకట్రామయ్యగారికి పనికి ఆహారం పథకం మీద చాలా ఇంట్రెస్టు ఉంది. వారు చాలా కార్యక్రమాలు చేపట్టారు. అవి పూర్తి కాలేదు. పనులు చాలా తీసుకున్నాము ఇప్పుడు పని జరిగింది డబ్బు చెల్లించినది 60 లక్షల టన్నుల ఇచ్చేది ఉంది. కేంద్ర ప్రభుత్వానికి వ్రాస్తున్నాము. కొత్త పనులు ప్రారంభించ వద్దని ఆర్డర్సు ఇచ్చాము. కారణం ఏమంటే ముందు చేపట్టిన పనులు పూర్తి చేయాలి అన్నారు. ఒక రోడ్డు వేస్తుంటే, 10 కిలోమీటర్ల రోడ్డు మంజూరైతే, అందులో 4 కిలోమీటర్ల పని అయి, 6 కిలోమీటర్ల పని ఇంకా చేయవలసివుంటే, ఆ 6 కిలోమీటర్లు కూడా పాత పనే, కొత్తది కాదు. దానిని కొత్త పని అనడం సరైనా పద్ధతి కాదు. Part of the work is old work and in all respects,that should be completed first. గత చరిత్రలో చూశాము. ఎన్నో రోడ్లు వేస్తూ పోతాము. వేసిన తరువాత ల్యాండు వేల్యూ తక్కువ ఉందని ఒక సమస్య వస్తూ ఉంటుంది. రాయలసీమలో, తెలంగాణాలో లేదా డెల్టా ప్రాంతంలోని అప్పర్ ఏరియాస్‌లో కూడా రోడ్సు వేయడం సులువు. కొంత రోడ్డు వేస్తాము, కల్వర్టు కట్టాము, క్రాస్ డ్రయినేజి వర్కు చేస్తాము, తరువాత అది మరిచి పోతాము. కొన్ని రోజుల తరువాత ఈ రోడ్డు కూడా కొట్టుకు పోతుంది. కనుక ఏ పను లైతే తీసుకున్నామో అవి పూర్తయ్యేలా చూడాలి. కేంద్ర ప్రభుత్వం ఒకప్పుడు 15 లక్షల టన్నుల ఇస్తామన్నారు, తరువాత 10లక్షల టన్నులు అన్నారు. మేము ఇంకో 8 లక్షల టన్నులు అడిగాము. మేము కేంద్ర మంత్రిని సెక్రటరీని కలుసుకుని అడుగుతూనే ఉన్నాము. విన్ననే ఒక ఉత్తరం వచ్చింది కేంద్ర

సింగ్ గారి నుంచి – ఎలాట్ చేస్తున్నాము అని. మన మంత్రులకు, ఎమ్. పి. లకు కూడా చెప్పాము. తొందరగా 3 లక్షల టన్నులు ఇస్తే అన్ని సమితులలో అవుతున్న పనులు పూర్తి చేసి, కొత్త పనులు చేయడానికి అనుమతి ఇవ్వడం జరుగుతుంది. పాతపనులు అట్లాగే ఉంచి తిరుపతి ఉపవరంలాగాచేస్తే మంచిది. కాదు.

(శ్రీ ఎమ్. ఓంకార్ :–నిన్న, మొన్న సాధారణ చర్చలో శాంతి భద్రతల విషయాలు గౌరవసభ్యులు ప్రస్తావించారు. సుందరయ్యగారు, స్వరాజ్యంగారు, లక్ష్మీనారాయణగారు అనేక ఉదాహరణలు తీసుకుని వరంగల్లు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలలోను, పశ్చిమగోదావరి జిల్లా, చించినాడు ప్రాంతంలోను, నెల్లూరు ప్రాంతంలోను జరిగిన సంఘటనల గురించి చాలా తీవ్రంగా చెప్పారు. భూస్వాముల గుండాలు, కాంగ్రెసు పేరుతో వ్యవహరించేవారు, నక్సలైట్లు పోలీసులను కూడా కలుపుకుని ఇవన్నీ చేస్తున్నారని నిర్దిష్టమైన ఆరోపణలు చేశారు. చివరికి హత్యలు కూడా జరిగాయని చెప్పారు. ఒక్క వరంగలు జిల్లాలోనే ఆరుగురు మార్క్సిస్టుపార్టీవారని హత్య చేయబడ్డారని చెప్పారు. నా సంగతి వేరు. ఈ ఘోరస్తున్న శాంతి భద్రతలు, ముఖ్యంగా మార్క్సిస్టు పార్టీవారి మీద చేస్తున్న దాడుల గురించి మంత్రి ఏమి చెపుతారు?

(శ్రీ ఎమ్. కాగా రెడ్డి: గౌరవసభ్యులు సుందరయ్యగారు ఇంకా కొంతమంది లా అండ్ ఆర్డరు విషయం మాట్లాడినప్పుడు కొన్ని విషయాలు చెప్పారు. నిజంగా చూస్తే శాంతి భద్రతల విషయంలో పార్టీ అని గానీ గ్రూపు అని గాని వేరు వేరు చేసి చెప్పి లేము. మానవ స్వభావంలో మంచి చెడ్డలు కలిసి ఉన్నాయి. ఈ మానవ సమాజంలో కలిసివున్న కులాలు, మతాలు, గ్రూపులలో మానవ స్వభావం అని ఒకటి ఉంటుంది. మంచివాళ్లు, చెడ్డవాళ్లు ప్రతి ప్రాంతంలోను, ప్రతి పార్టీలోను ప్రతి గ్రూపులోను ఉండే ఉంటారు. ఏ పార్టీ గానీ, ఏ గ్రూపు గానీ, ఏ ప్రాంతం గానీ, ఏ కులం గానీ, మతం గానీ, మానవ స్వభావానికి అతీతంగా ఉంటుందని అనుకోవడం వాస్తవం కాదు. మనకు అవసరం ఉన్నది మనం చెబుతాము. మన వల్ల జరిగిన అన్యాయాలను మనం చెప్పము. పోలీసువారి వైన కూడా చేసిన విమర్శ ఉన్నది. ఈరోజు మన రాష్ట్రంలో సివిల్ పోలీసు గానీ రిజర్వు పోలీసు గానీ హోమ్ గార్డ్స్‌లేబిల్స్ 45 వేల మంది ఉన్నారు. వీరు వేరే దేశం నుంచి వచ్చి పని చేస్తున్నారని కాదు. మనలో ఉన్నటువంటి వాళ్లే వాళ్లు కూడా. 45 వేల మంది కూడా ఈరకంగా చేస్తున్నారు అంటే వాళ్లకు అవమానం చేసినటువంటి మాట అవుతుంది. మొత్తం 45 వేల మందిలో 5 మందో, 10 మందో చేస్తే తప్పులు చేసి ఉండవచ్చు. ఈ ప్రభుత్వం వారిని కఠినంగా శిక్షిస్తుంది. ఎవరినీ రక్షించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. హైదరాబాదులో జరిగిన సంఘటనలు గానీ వేరే ప్రాంతాలలో కానీ జరిగిన సంఘటనలు గాని చూస్తే ఎక్స్‌ట్రీమిస్టులు కూడా 19 మడర్సులోను ఇన్ వాల్వు అన్నారు అని వరంగల్, ఖమ్మంలో కావచ్చు కరీంనగరంలో కావచ్చు అని ఎవరు చేసినా శిక్ష ఉంటుంది. ప్రభుత్వం లా అండ్ ఆర్డరును మెయిన్ టెయిన్ చేయాంనే నిశ్చయంలోఉంది. ఎన్నికలు జరిగినప్పుడు కొంత ఉద్రేకమైన పరిస్థితి కంట్రోల్ చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ప్రతి పక్షాలు కూడా ఈ విషయంలో సహకరించాలి.

డా. వి. శివరామకృష్ణా రావు (బద్వేల్):— మా జిల్లాలో ఇరిగేషన్, రోడ్లు, భవనాలు శాఖలలో పనికి ఆహారం పథకం క్రింద పనులు తీసుకోవడం జరిగింది జిల్లావరిషత్తు రెవ్యూ కమిటీలో వాటికి అయిదు వేల టన్నులు కావాలని కోరాము. ఆ డిపార్టుమెంట్స్‌కు కూడా ఏమన్నా ఏలాట్‌మెంట్ జరుగుతుందా?

(శ్రీ) యం. భాగారెడ్డి : కడప జిల్లాలో ఈ కార్యక్రమం స్టార్టు చేసినవారిలో 11-10 .am.
మొదటి వారు శివరామకృష్ణారావుగారు. అయితే వారికి ఎక్కువగా చేయాలనే ఉత్సాహము, ఉల్లాసము ఉంది. అది చాలా సంతోషించవలసిన విషయం. కాని కేంద్ర ప్రభుత్వం కొన్ని నిర్బంధాలు పెట్టింది. ఆ నిర్బంధాలు ఏమిటంటే—మేజర్ ఇరిగేషన్ కొరకు దీనిని ఇవ్వకూడదు, మునిసిపల్ ఏరియాస్‌లో ఇవ్వకూడదు, కంట్రాక్టర్సు ఎక్కడైతే పని చేస్తున్నారో వారికి అక్కడ ఇవ్వకూడదు. సామాన్యముగా మేజర్ ఇరిగేషన్ కాని, R&B వర్కున్న కాని కంట్రాక్టర్సుకే ఇస్తున్నారు. విఆర్ స్కీము వారు ఇన్‌సిస్టు చేస్తున్నారు. గ్రామపంచాయతీ స్కీము వారు ఇన్‌సిస్టు చేస్తున్నారు. అది పరిశీలనలో ఉంది. శివరామకృష్ణారావుగారు చెప్పినట్లుగా జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు బాగా పనులు చేస్తున్నాయి అన్నదానితో నేను ఏకీభవించడం లేదు. ఎందుకు ఏకీభవించడం లేదంటే ఇక్కడ ఉన్న గౌరవనీయ సభ్యులందరికీ తెలిసిన విషయమే. వారికి ఎంత కావాలంటే అంత ఎలాట్ చేయడం లేదు. సమితులలో ఖర్చు పెట్టేటంత వారికి దొరకడం లేదు. దొరికితే ఒక్కక్క తాలూకాలో - మరి చిత్తూరు జిల్లాలో ఒక్క పంచాయతీ సమితిలో 90 స్కూలు బిల్డింగ్సు కట్టించుకున్నారు. కొందరు రోడ్లు వేసుకొన్నారు. అందరికీ ఈ పోగ్రాము కింద చేసుకోవాలనే ఉద్దేశము ఉంది. వారికి కట్టుకోవాలనే ఉద్దేశము ఉంది. మనకు ఎలాట్‌మెంటు ఎక్కువ కావాలి. ఒక లక్ష టన్నులు ఇవ్వమని ఒక గౌరవనీయ సభ్యుడు అడిగారు. ఇప్పుడు సభ్యులు సమితుల ప్రిసైడ్ చేస్తున్నారు. వారికి డైరక్టు సంబంధము ఉంది. కాబట్టి వారి మీద డైరక్టు ప్రెషర్ కూడా ఎస్తుంది. నిన్ననే నాకు లెటర్ వచ్చింది. ఒక లక్ష టన్నులు మేము అడిగాము, వారు ఎలాట్ చేస్తామని చెప్పారు. ఎప్పుడు ఎలాట్ చేస్తారో ఇంతవరకు తెలియలేదు.

(శ్రీ) డి. వెంకటరెడ్డి (తాడిపత్రి):— అధ్యక్షా, మా జిల్లా ఋణ పరిస్థితిని గురించి ప్రభుత్వం గుర్తించి మా జిల్లా ఋణ ప్రాంతాన్ని సస్యశ్యామలము చేయాలనే ఉద్దేశముతో ప్రభుత్వం పరిశీలించి 4 సర్వే డివిజనులను సర్వే చేయుటకు వేసింది. మిడ్‌పెన్నార్ నీరు ఉల్లికల్లు వద్ద ఒక ప్రాజెక్టును కట్టి ఆ రెండి నీటిని తీసుకొని తాడిపత్రి, అనంతపురం, ధర్మవరంలలో 15 చెరువుల నీరు విడిపించి ఒక పథకాన్ని రూపొందించి నాలుగు సర్వే డివిజన్‌లు వేయబడ్డాయి. కాని వాటిని సైక్లోన్ వర్కుకు డైవర్టు చేశారు. వెంకటరామయ్యగారు చెప్పినట్లు ఒక డివిజన్ కాదు, వారు అక్కడ నెల రోజులు ఉండి సర్వే చేయుటకు అన్ని కార్యక్రమాలు రూపొందించిన వెంటనే ఆ 4 డివిజన్లు వెళ్లిపోయాయి. ఇంతవరకు రాలేదు. ఆ డివిజన్సును మా ప్రాంతానికి తరలించి ఆ స్కీములను వెంటనే అమలుపరచి మా ఋణ ప్రాంతాన్ని అదుకోవాలని మనవి చేస్తున్నాను.

ఎన్నికల గురించి ఒక విషయము చెపుతాను. పంచాయతీ సమితి పరిసిడెంటు, కౌన్సిలర్సు ఎన్నికలు ఒకరోజు, తిరిగి పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు, మెంబర్సు ఎన్నికలు ఒకరోజు జరిపితే సమంజసంగా ఉంటుంది దీని గురించి ఇలా నడిపించవలసిందని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. అనంతపురం జిల్లా కామ పీడిత ప్రాంతము కాబట్టి వుడ్ ఫర్ వర్కు పోగ్రాం ఖచ్చితముగా ఏర్పాటు చేయాల. మా గ్రామాలలో బస్ సౌకర్యాలు లేవు. వాటిని కూడా ఏర్పాటు చేయాలని తమకు మనవి చేస్తున్నాను.

శ్రీ యం. భాగారెడ్డి:—గౌరవనీయులైన వెంకటరెడ్డిగారు చెప్పినట్లు, అనంతపురం జిల్లా డ్రాట్ ఎఫెక్టెడ్ ప్రాంతమని వేరే చెప్పవలసిన అవసరం లేదు. వెంకటాగ్రామయ్యగారు చెప్పినట్లు గాను, వారు చెప్పినట్లు గాను సర్వే డివిజనుల విషయం లోపల నేను కనుక్కుంటాను, పరిశీలిస్తాను. వారికి ఏ విధంగా సాయం చేయాలో చేస్తానని చెపుతున్నాను.

شری سلطان صلاح الدین اویسی — میں کچھ سوالات کرتا ہوں اور میں چاہونگا کہ آپ واضح الفاظ میں جواب دیں - کیا آپ بتا سکتے ہیں کہ ہندوستان کی تاریخ میں کسی کو اس طرح شہر بدر کیا گیا - نہ ضابطہ فوجداری میں ایسی کوئی دفعہ ہے اور نہ کسی اور قانون میں - دوسرا سوال یہ ہے کہ چیف منسٹر کی جو کانفرنس کشمیر میں پرائم منسٹر کے ایما پر ہوئی تھی اس میں یہ فیصلہ کیا گیا تھا کہ جہاں فسادات ہوتے ہیں وہاں سے ذمہدار آفسروں کا تبادلہ کر دیا جائے - کیا آپ نے اس پر عمل کیا - کیا ان آفسروں کو جو فسادات کے ذمہدار ہیں تبادلہ کیا - گذشتہ ڈھائی برس سے مسلسل فسادات ہورہے ہیں - کیا اس سلسلہ میں کسی پولس آفیسر کا تبادلہ کیا گیا - اور آپ خود وکیل ہیں کیا بتا سکتے ہیں کہ کس قانون کے تحت مجھے شہر بدر کیا گیا -

شری ایم باگا ریڈی - جناب صدر - مجھے اعتراف ہیکہ میں وکیل ہوں مگر میں بصد احترام عرض کرونگا کہ میں صرف ایل ایل بی ہوں - وکالت کا شرف اور اعزز مجھے حاصل نہیں ہوا - دوسری چیز مسئلہ جو شہر بدر کرنے کا اس سلسلہ میں یہ کہنا چاہتا ہوں کہ اس کے متعلق تو میں نہیں جانتا لیکن یہ کہونگا کہ اس وقت ہندوستان کی چھ ریاستیں ہیں جہاں پر یہ قانون لاگو ہے - ان میں مدھیہ پردیش مہاراشٹرا اتر پردیش، پنجاب وغیرہ ہیں - یہاں پر بھی وہ قانون لایا جارہا ہے گذشتہ اکتوبر سنہ ۱۹۷۸ ع میں اسوقت کے پرائم منسٹر نے ایک کانفرنس بلائی تھی تمام چیف منسٹروں کی اس میں یہ طے ہوا تھا کہ جن ریاستوں میں یہ قانون نہیں ہے وہاں بھی اس قانون کو بنایا جائے - اس کانفرنس کے فیصلہ کے تحت یہاں بھی ایک بل تیار کیا گیا اور اسکو صدر مملکت کی منظوری کے لئے روانہ کیا گیا - اور صدر نے اسکی منظوری دی - اس وقت اسمبلی سشن میں نہیں تھی - اس وجہ آرڈیننس کی شکل میں اسکو لایا گیا تھا - اب یہ بل اسمبلی میں پیش ہوا ہے -

شری سلطان صلاح الدین اویسی - تو کیا هم تینوں هی غنڈے هیں آپ کی نظر میں -

شری ایم باگا ریڈی - کس قانون کے تحت آپ کو شهر بدر کیا گیا تھا میں اس قانون کا حواله دے رها هوں -

شری سلطان صلاح الدین اویسی - میرا ایک واضح سوال هے - یه غنڈے کون هیں - اگر هم غنڈے هیں تو پھر جو هنگامے برپا کر رہے هیں وه کون هیں - تلنگانه ایجیٹیشن میں ۳۶ آدمیوں کو مروانے والے سب سے بڑے غنڈے کو شهر بدر کیا جانا چاهئے تھا -

شری ایم باگا ریڈی - اس قانون میں اس بات کی تشریح هے که جو لوگ ایسی حرکتیں کرتے هیں ان پر هی اس کا اطلاق هوگا - اس کی تعریف میں جو لوگ نہیں آتے ان پر اس کا اطلاق نہیں هوگا -

شری سلطان صلاح الدین اویسی - نیشنل انٹگریشن کانفرنس میں جو فیصله هوا .....

شری ایم باگا ریڈی - کشمیر میں جو نیشنل انٹگریشن کانفرنس هوئی تھی وهاں کیا هوا مجھے معلوم نہیں میں ان تفصیلات کو معلوم کئے بغیر کچھ نہیں کہه سکتا -

شری سلطان صلاح الدین اویسی - کیا آپ مطمئن هیں اس حکومت سے جسکے دور میں ۱۴ فسادات هوئے -

شری ایم باگا ریڈی - میں مطمئن هوں اور سارے لوگ مطمئن هیں -

شری سلطان صلاح الدین اویسی - آپ مجھے غیر جانب دار شخصیت کی حیثیت سے جواب دیں

شری ایم باگا ریڈی - کشمیر کانفرنس میں کیا طے پایا مجھے اسکا علم نہیں اور جس کا مجھے علم نہیں میں اس پر کمنٹ نہیں کر سکتا -

شری سلطان صلاح الدین اویسی - کیا آپ اڈمنسٹریشن کے تعلق سے مطمئن هیں -

(శ్రీ పి. సుందరయ్య:—అధ్యక్షా: మానవ స్వభావంతో ఏ పార్టీ వారైనా తప్పులు చేస్తారనే దానికి నాకు అభ్యంతరం లేదు ఎవరైనా తప్పుచేస్తే విచారించి శిక్ష వేయండి. కాని న్యాయంగా లా అండ్ ఆర్డర్ కాపాడే పోలీసులు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారు. ఆరు నెలలు, సంవత్సరం ఒకే ఆఫీసరు అక్కడ ఉండడం ద్వారా పరిపాలన ఫెయిల్ అవుతున్నది. వరంగల్‌లో నరసింహామూర్తి అనే సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఉన్నాడు. అటువంటి వాళ్లమీద కఠినమైన చర్య తీసుకోంటామన్నారు తప్పుచేస్తే. అసమర్థుణ్ణి అక్కడ పెట్టి ఎందు చర్య తీసుకోలేదు. పోనీ, అతను సక్రమంగా చేస్తున్నాడు

అనుకుంటే మరి అసెంబ్లీనుంచి ఒక ఆల్ పార్టీ కమిటీని వేసి అక్కడికి వెళ్లి విచారించి ఎవరు తప్పు చేస్తే వాళ్లకు శిక్ష వేసేట్టు చేస్తే బాగుంటుంది. అలాంటి ఆల్ పార్టీ కమిటీని అసెంబ్లీనుంచి వేస్తారా? కాంగ్రెసు వేసిన కరపత్రాలు కూడా మావద్ద ఉన్నాయనుకోండి.

11-20 am. శ్రీ యం. బాగారెడ్డి:—అధ్యక్షా: మానవ స్వభావంగురించి నేను ఏదైతే చెప్పానో అది సామాన్యంగా జరిగేది ఏమిటంటే సి.పి ఎం. వాళ్లనిగాని, కాంగ్రెసు వాళ్లు అని గాని కాదు. ఇక్కడనుంచి కూడా నేను వింటూ ఉంటా. నాకు పర్సనల్ గా రిప్రజెంటేషన్ రాలేదు కాని ఆ సబ్ ఇన్స్పెక్టర్ బాగా పని చేయడం లేదు. కమ్యూనిస్టు వాళ్లను సపోర్టు చేస్తున్నాడు. సి.పి.ఎం. వాళ్లను సపోర్టు చేస్తున్నాడు, జనతాపార్టీ వాళ్లను సపోర్టు చేస్తున్నాడు. ప్రభుత్వం వాళ్లను ఇమిడియట్ గా ట్రాన్స్ఫర్ చేయాలి అని ఇక్కడ వచ్చినట్టు అక్కడ, కూడా రిప్రజెంటేషన్స్ వస్తుండవచ్చు. దానిపైన ఎస్.పి కి వ్రాస్తున్నారు, రిపోర్టు ఇప్పిస్తున్నారు. అటువంటి సీరియస్ విషయం ఏదైనా ఉంటే సీరియస్ ఇన్సిడెంట్ ఏమైనా ఉంటే పెద్దలు సుందరయ్యగారు ప్రభుత్వ దృష్టికి తెస్తే దానిని పరిశీలించి కూడా ఎగ్జామిన్ చేస్తాము.

శ్రీ యం. ఓంకార్:—సపరేట్ ఇష్యూ అంటే ఈ ప్రభుత్వం అదే ప్రకారంగా నిర్బంధ విధానాన్ని కొనసాగించదలచుకొన్నది. రాజకీయ ఉద్దేశంతో మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీని అణచదలచుకొంది అనే నిర్ణయానికి రావాలి. అదే హోమీ ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్నది.

శ్రీ పైడి శ్రీరామమూర్తి:—అధ్యక్షా: గవర్నరు గారి ప్రసంగంలో ల్యాండ్ రెవెన్యూ రైటాఫ్ గురించి ప్రస్తావించారు. మంత్రిగారి రిప్లయిలో దానిగురించి సమాధానం చెప్పలేదు. దానిలో నేనూ, చాలా మంది సభ్యులం కూడా పాయింటవుట్ చేసాం. కంప్లీట్ గా ల్యాండ్ రెవెన్యూ రైటాఫ్ చేసారా? వాటర్ సెస్, ల్యాండ్ సెస్ ఉంటుందా? అ లు ఎప్పటినుంచి ఇది అమల్లోకి వస్తుంది? జిల్లాధికారులకు తాము ఏవిధమైన ఇనిస్ట్రక్షన్స్ ఇస్తున్నారు? ఇక రెండవది ఫుడ్ ఫర్ వర్క్ పోగ్రాం క్రింద అన్ని జిల్లాలలో నేరుగా సమితులకు జిల్లా పరిషత్తుకు సప్లయి చేస్తే ఒక్క శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు మాత్రమే కలెక్టర్స్ ద్వారా డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. మాకు చాలా తక్కువ ఎలాట్ మెంట్స్ వచ్చాయి. అందువల్ల ఆ జిల్లాలలోకూడా సమితులకు ఫుడ్ ఫర్ వర్క్ పోగ్రాం క్రింద పట్ను డైరెక్టు ఎలాట్ మెంట్ చేస్తారా?

శ్రీ యం. బాగారెడ్డి:—అధ్యక్షా: ఇప్పుడు పైడి శ్రీరామమూర్తి గారు చాలా ముఖ్యమైన ప్రశ్న అడిగారు. ల్యాండ్ రెవెన్యూ గురించి నేను నా ఉపన్యాసంలో చెప్పినట్టుగా ముఖ్యమంత్రిగారు ఇటువంటి మార్పులన్నీ ధైర్యంతో చేస్తున్నారు. ఏ రాష్ట్రంలోనూ తేనటువంటి మార్పులు కూడా తేవడానికి సాహసిస్తున్నాడు. ఆ మార్పు ఏమిటంటే ఈ ల్యాండ్ రెవిన్యూ అసలే తిసివేసి మార్కెట్లో కలెక్షన్స్ సెస్ ఏదైతే అవుతుందో దాని ద్వారా ఈ డబ్బు తెచ్చు కోవాలనే ఉద్దేశం వారికి ఉంది. అయితే ఈ మార్కెట్స్ అన్నింటినీ కూడా

డెవలప్ చేయవలసివస్తుంది. దానిలో వాటర్ సెస్ మాత్రం లేదని నేను మనవి చేస్తున్నాను. నిజానికి మహారాష్ట్రాల్లోనూ, మరికొన్ని రాష్ట్రాలలోనూ చూస్తే వాటర్ సెస్ ఎకరానికి 200 రూపాయలు కూడా ఉన్నది. అందువల్ల ఇక్కడ వాటర్ సెస్ లేదు, డ్రైనెస్ ఉంది ఎప్పటి నుంచి అమలులో పెడతారన్న విషయం ప్రభుత్వం వర్కౌట్ చేస్తున్నది అది ఎప్పుడు అని నిర్ణయంచేయలేదు మార్కెట్స్‌ను బాగా డెవలప్ చేయాలనీ, బయట అక్కడక్కడా అమ్ముకోకుండా పల్లెలవారూ సరుకును మార్కెట్‌కు తేవడానికి ఏర్పాటు చేయాలని ఉంది. రెండవవిషయం ఏమిటంటే వారు ఈ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద ఎలాట్‌మెంట్ గురించి చెప్పారు ఒక్క శ్రీకాకుళం, వైజాగ్ జిల్లాలనే కాదు, చాలా జిల్లాలనే కాదు, చాలా జిల్లాలకు అంటే ఖమ్మం గాని, వరంగల్ గాని, సర్కార్ డిస్ట్రిక్ట్సుకు కాని కలెక్టర్ద్వారానే ఎలాట్‌మెంట్స్ చేస్తాము సమితులనుండి ప్రపోజల్సు రానందువల్ల. సమితుల నుండి ప్రపోజల్సు వస్తే ఇక్కడకూడా సమితులకే చేస్తాము. లేకపోతే కలెక్టర్సుకే చేస్తాము. ఈ విషయమై ఏ నిర్ణయం తీసుకొన్నా, సత్వరంతా సమితులకే డైరెక్టుగా చేయమంటే చేస్తామని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—అధ్యక్షా: 18 సంవత్సరాల వయసు ఉండేవారందరికీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు హక్కు ఉంటుందన్నారు. 79 జనవరిలో 19 సంవత్సరాల వారిని ఎన్‌రోల్ చేసారు. 1980 జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండిన వాళ్లు బోలెడు మంది తయారవుతారు. వాళ్లను ఎన్‌రోల్ చేయకుండా ఎలక్షన్స్ జరపడం మంచిది కాదు. కాబట్టి వాళ్లను వెంటనే ఎన్‌రోల్ చేస్తారా? ఇక రెండవ విషయం ఏమిటంటే ఎన్‌రోల్ అయినవాళ్లు ఓటు వేయాలంటే వారికి ఏప్రిల్‌లో ఎగ్జామ్స్ ఉన్నాయి. కాబట్టి ఎగ్జామినేషన్స్ అయిన తరువాత ఎన్నికలు జరిపే ఏర్పాటుచేస్తారా? మరొక పాయింట్ రీడిలిమిటేషన్ సంగతి. సమితులు, తాలూకాలు కోటర్మినస్ చేస్తామంటున్నారు. 22న మాబిల్లాలో మీటింగ్ అంటున్నారు. ఇది వాన్-అథిమియల్స్ నిర్ణయించడం అంటే ఎవరికి అధికారం ఉంటుందో వారి ఊరికి తీసుకుపోయి తాలూకా పెట్టుకొంటున్నారు, సమితికి పెట్టుకొంటున్నారు. ఆఫీసు బిల్డింగ్స్ ఉన్న సమితలను కూడా ఎత్తుకుపోవడానికి ప్రయత్నిస్తున్నారు అధికార పార్టీపక్షం ఉన్నవారు నాతోటి అధికార పార్టీపక్షంలేని అసూయకుల గతి దుర్గతి కాకుండా హైకోర్టు జడ్జిని ఏర్పాటుచేసి, ఆ హైకోర్టు జడ్జి రిపోర్టు తీసుకొని, ఆయన ఇచ్చినటువంటి రిపోర్టును యథాతథంగా అమలు చేస్తారా ఈ రీడిలిమిటేషన్ ఆఫ్ సమితీస్ అండ్ తాలుక్స్ విషయంలో?

శ్రీ యం. భాగారెడ్డి.—అధ్యక్షా: ఎలక్షన్స్ పోస్ట్‌పోన్ కాకుండా మనం అనుకున్న డేట్‌లోపల అయ్యే విధంగా ఏదైనా కార్యక్రమం చేపడుతాం. కాని ఎలక్షన్స్ పోస్ట్‌పోన్ అయ్యే పని ఏదైనా ఉంటే అది చేపట్టము. ఇక వాన్-అథిమియల్స్ వుండడం అనేది వారి సలహాలు తీసుకోవడం మంచిదనే ఉద్దేశంతో చేయబడింది. ఆ ఆర్డర్స్ పైన కలెక్టరు సంతకం చేసినా సెక్రెటరీ

సంతకం చేసినా శాసన సభ్యులను కూడా కన్సల్టు చేయాలనే ఉద్దేశంతో ఈ విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీనివాసులు రెడ్డిగారు కూడా ఆ సమావేశానికి వస్తారు. ఈ విషయాలన్నీ అక్కడ చెప్పడానికి వారికి కూడా అవకాశం వుంటుందని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. ఆశ్వార్ దాస్ (విశాఖపట్నం-1):—అధ్యక్షా: పోలవరం ప్రాజెక్టు ఉత్తరాంధ్రకు ప్రాణప్రదం. విశాఖ స్టీల్ ప్లాంట్ కూడ వస్తుంది, కాబట్టి అర్జెంటుగా చేయవలసిన అవసరం ఉంది. క్రింపటి ఏడాది స్టేట్ గవర్నమెంట్ క్లియర్ చేసి సెంట్రల్ వాటర్ కమీషన్‌కు పంపించింది. ఆల్‌మోస్టు టెక్నికల్ క్లియరెన్స్ అయిపోయింది కాని 170 ఫీట్ కేల్ ఎండ్‌లో ఉండాలి అన్న చానిద్ద ఎగ్రిమెంట్ రివైజ్ చేయవలసివుంది మధ్య ప్రదేశ్, ఒరిస్సాతో అని గవర్నమెంటుకు వ్రాసారు. ఆ విషయమై గవర్నరు ప్రసంగంలో మాట్లాడలేదు, ఈ ఏడాదైనా ఆ ప్రాజెక్టు మొదలుపెట్టే ప్రయత్నం చేస్తారా? బడ్జెట్‌లో ఏమైనా ఎలాట్‌మెంట్ చేస్తారా ? ఇక రెండవది ఏమంటే ఈ ఫుడ్ ఫర్ వర్క్ పోగ్రాం అనేది పట్టణాలలో మురికి వాడలను అభివృద్ధి పరచడానికి, ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ కట్టడానికి గాని ఎక్స్‌టెండ్ చేయడానికి పర్యత్నిస్తారా?

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా: రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలలో ఫుడ్ ఫర్ వర్క్ పోగ్రాం ఒక్కటే. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద ఇంతవరకు పని చేసిన దానికిసుమారు 50, 60 వేల టన్నులు మనం చెల్లించవలసివుంది. ఇప్పుడే మంత్రిగారు చెప్పారు ఒక లక్ష టన్నులు వచ్చేది, అది ఇప్పుడు వస్తుందో రాదో అని, ఇప్పుడు కేంద్రంలో కాంగ్రెసు-ఐ ప్రభుత్వం ఉంది కాబట్టి, మంత్రిగారికి ఇబ్బంది లేదు కాబట్టి ఈ ఫుడ్ ఫర్ వర్క్ పోగ్రాం క్రింద ఎంత అవసరం ఉందో అంత లాక్కోడానికి అవకాశం ఉంది కాబట్టి నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే వారు ప్రత్యేకంగా ఢిల్లీ వెళ్లి ఫుడ్ ఫర్ వర్క్ పోగ్రాం క్రింద ఏమైనా తీసుకువస్తారా?

11.30 a.m.

శ్రీమతి జి. ధనలక్ష్మీ (నిడుమోలు) :—హరిజన వాడలో ఎక్కువగా పనికి ఆహారం పథకం క్రింద యిళ్లు కట్టడం జరుగుతున్నది. ప్రతి గ్రామంలో హరిజనవాడలో మురికి కూపాలలో ఏదో ఒక రకంగా కాలక్షేపం చేస్తున్నారు. గ్రామ గ్రామానికి అక్కడ ఒక కమ్యూనిటి హాలు కట్టిస్తే బాగా ఉంటుంది. వారు అక్కడ పెళ్లిళ్లు మొదలైన శుభకార్యాలు చేసుకోడానికి బాగా ఉంటుందని తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. భాగారెడ్డి :—ఆశ్వార్ దాస్‌గారు రెండు ప్రశ్నలు అడిగారు. మొట్టమొదటిది పోలవరం ప్రాజెక్టు గురించి. దానికి ప్రభుత్వం అన్ని విధాల శ్రద్ధ తీసుకుంటోంది. చీఫ్ యింజనీర్‌ను కూడ డివ్యూట్ చేసింది. దానిని త్వరగా చేయాలని ఉద్దేశ్యం ప్రభుత్వానికి వున్నది. రెండవది, పట్టణాలలో మునిసిపాలిటీలలో ఉన్న వర్క్స్‌కు ఫుడ్ ఫర్ వర్క్స్ అనేది యటిలైజ్ చేయకూడదనే నిబంధన కేంద్రప్రభుత్వం పెట్టడం జరిగింది. రెండు సార్లు రిలాక్సేషన్ యివ్వమని

లెటర్ వ్రాయడం జరిగింది. కేంద్రప్రభుత్వం పట్టుదలతో యిది రూరల్ డెవలప్ మెంట్ ప్రొగ్రామ్ గాని అర్బన్ డెవలప్ మెంట్ ప్రొగ్రామ్ కాదు కాబట్టి యిది మునిసిపాలిటీలలో వాడకూడదని చెప్పడం జరిగింది. మళ్లీ యిన్ సిస్టు చేసి వ్రాస్తాము. విఠల్ రెడ్డిగారు మా పార్టీ ప్రభుత్వం వచ్చినది కాబట్టి ఏదైన తెచ్చుకోవచ్చునంటున్నారు. ఏ పార్టీ ప్రభుత్వంలో ఉన్న వారు మనం యిచ్చారు. మనం వాడుకున్నాము. ఈ పార్టీ వచ్చిన మొత్తం మనమే వాడుకోవాలంటే న్యాయమైన పద్ధతి కాదు. న్యాయమైనది తెచ్చుకొనే దానికొరకు ప్రయత్నం చేస్తున్నాము. హరిజనవాడలు లెవెల్ చేసేటందుకొరకు కూడ పనికి ఆహారం పథకం వాడుకుంటాము. కృష్ణా జిల్లాలో ఎ వి.ఎస్. రెడ్డి కలెక్టరుగా ఉన్నప్పుడు 10 వేల టన్నులు లెవెలింగ్ చేసేటప్పుడు వాడుకొన్నారు. అక్కడ రిక్వయిర్ మెంట్ చాల ఎక్కువగా వున్నది. కమ్యూనిటీ హౌసెస్ అక్కడక్కడ కొన్ని కట్టిస్తున్నారు. మన రిక్వయిర్ మెంట్ చాల ఎక్కువగా వున్నది. దానిని కూడ దృష్టిలో పెట్టుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నల్లకొండ):—నల్లగొండ జిల్లాలో మంచినీళ్లు తీవ్ర సమస్యగా వున్నది. పోయిన సంవత్సరం కరువు ఉన్నది. మంచి నీళ్ల బావులు ఎండిపోయినాయి. మైళ్ల దూరం పోవలసి వస్తున్నది. 20 బోరింగులు రావాలి అనికూడ వేయలేదు. మంచినీళ్లు అదనంగా కేటాయించకపోతే తీవ్రమైన సమస్యగా యిప్పటికే ఉంటున్నది కాబట్టి మంచినీళ్లకు కేటాయిస్తారా ?

శ్రీ ఎమ్. భాగారెడ్డి :—రాఘవరెడ్డిగారు పర్సనల్ గా కూడ ఈ విషయం నాతో మాట్లాడారు. ముఖ్యమంత్రిగారితో చర్చించాను. ముఖ్యమంత్రిగారు చీఫ్ సెక్రటరిగారికి చెప్పారు. నల్లగొండ జిల్లా సమస్యే కాదు. రాష్ట్రంలో చాల ప్రాంతాలలో ఈ ప్రాబ్లెమ్ సీరియస్ గా వున్నది. డ్రాట్ రిలీఫ్ కు యింకా యిన్ స్టాల్ మెంట్ రిలీజ్ చేస్తున్నారు. అది తొందరగా చేయమని నేను కూడ చెప్పడం జరిగింది. దీనికి డబ్బు ఎక్కువ కావాలని వేరే దానినుండి డైవర్ట్ చేసి అయినా, అడిషనల్ గా చేసుకునేదానికి ప్రయత్నం చేస్తాము.

Mr. Chairman :—There are 12 amendmentsto the Motion of Thanks. Amendments 1 to 5 are in the name of Sri P. Janardhan Reddy and the remaining are in the name of Sri K. Govinda Rao. I will take amendments 1 to 5 together.

Sri P. Janardhana Reddy :— Each amendment may be taken separately.

శ్రీ ఐ. లింగయ్య (దొమ్మాటో) :—గౌరవ సభ్యులు విత్ డ్రా చేసుకుంటే బైమ్ వేస్టు కాకుండా ఉంటుంది.

శ్రీ పి. జనార్దన రెడ్డి (కమలాపూర్) :— గౌరవనీయ సభ్యులు బైము వేస్టు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం దేనికి బైము యిస్తుందో తెలియదు. గవర్నరు స్పీచ్ లో - యింత బ్రహ్మాండమైన కార్యక్రమం జరిపినప్పుడు ఒక సెన్ షెన్స్ అయినా మెన్షన్ చేయకపోవడం.....

శ్రీ ఎం. భాగారెడ్డి :— గవర్నరు స్పీచ్‌లో 8వ పేజీలో వున్నది సమాజంలోని బడుగు వర్గాల వారి సంక్షేమం కోసం కృషి చేయటం మన ప్రభుత్వ మౌలిక విధానమై వున్నది. దీని ప్రకార వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారాను, క్రమబద్ధమైనట్టి కార్యక్రమాల ద్వారాను ఈ విధానం అమలు చేయడం జరుగుతున్నది. ఇప్పుడున్న అభివృద్ధి కార్యక్రమాలకు తోడుగా గృహ నిర్మాణ కార్యక్రమాల వల్ల విశేష శ్రద్ధ చూపడం జరుగుతున్నది.

Chairman :—The question is :

"Add the following at the end-

'But regret for not mentioning about the weaker sections, Harijans and Girijans welfare Activities in the Speech."

The amendment was negatived.

Chairman :—The question is :

"Add the following at the end-

'But regret for avoiding village Development programmes like drinking water, Irrigation facilities village & roads and providing employment in villages, "

"Add the following at the end-

'But regreat for not mentioning about elections to the managements of Co-operative Institutions.,"

"Add the following at the end-

"But regret for not speaking of development of Telangana Area."

The amendments were negatived.

శ్రీ పి. జనార్దనరెడ్డి :— మూడు రీజియన్ల డెవలప్‌మెంట్ బోర్డ్సు యింకా ఫంక్షన్ చేస్తున్నాయా ? ఈ మూడు బోర్డ్సుకు 90 లక్షల రూపాయలు యిచ్చారు. 1979 నుంచి యిప్పటిదాకా ఒక్క నయాపైస కూడ లేదు. వాటి ఎక్జిస్టెన్స్ ఎందుకు ? వారి ప్రోగ్రామ్ ఏమిటి ? ఆ బోర్డ్సు ఎందుకు ఉంచాలి? ఒక్కొక్కరి మీద 10 లక్షలు ఓవర్ హెడ్ చార్జెస్ ఉన్నాయి. బాక్‌వర్డు రీజియన్స్‌ను యిన్‌క్లూడ్ చేయడం జరుగుతోందా ? మంత్రిగారు అన్నిటికి సమాధానం చెప్పారు. దీనికి చెప్పలేదు.

శ్రీ ఎం. భాగారెడ్డి:—అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగములో 8వ పేజీలో అ విషయం గురించి చెప్పడం జరిగింది. మేము యీ ప్రాంతీయ అసమానతలను తొలగించేందుకుగాను, మేము కేంద్రాన్ని మరింత ఎక్కువగా గ్రాంటును కోరడానికి ప్రయత్నిస్తున్నామని మనవి చేస్తున్నాను.

Chairman:—The question is :

(5) "Add the following at the end—

'But regret for not mentioning about the Six-Point Formula,

The amendment was negatived.

Chairan:—The question is :

(6) "Add the following at the end–

'But regret to note that the Government decided against the conduct of elections to Panchayat Samithis, Councils simulta-neously.

Sri K.Govind Rao pressed for division. The House divided thus.

Ayes. . 20; Noes. .69; Neutrals. . Nil.

The amendment was negatived.

Chairman:—The question is :

(7) Add the following at the end–

But regret to note that there is no mention that adequate grants would be sanctioned to each district for drought relief at least to complete the works already undertaken and left incomplete.

(8) Add the following at the end-

But regret to note that land revenue collection is being made in Visakhapatnam district in contravention of the sprit of the Legislation exempting land revenue to the small farmers owning 2 1/2 acres of wet land and 5 acres of dry land.

(9) Add the following at the end-

But regret to note that Pattadars pass books have not been issued to the Pattaders except for a few persons in the State.

(10) Add the following at the end-

But regret to note that no effective steps have been indicated to solve the ever-increasing prices, unemployment and inflation.

(11) Add the following at the end-

But regret to note that no adequate steps are being taken to rehabilitate all the displaced persons consequent on the acquisition of land for the Visakhapatnam Steel Plant.

(12) Add the following at the end-

But regret to note that there is no mention on the question of taking up Polavaram Barrage on Godavari river.

The amendments were negatived.

Chairman:— The question is:

"That the member of the Andhra Pradesh Legislative Assembly assembled in session are deeply grateful to the Governor for the address which he has been pleased to deliver to both the Houses of Legislature on 8-2-1980." The motion was adopted.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—అధ్యక్షా, ఈ బిల్లు మీన్న ప్రవేశ పెట్టిన సమయంలో నేను చెప్పాను, యిది రాజ్యాంగ విరుద్ధమైనదని, రాజ్యాంగంలోని

ఆర్టికల్ 21లోని క్లాజు–2లో చెప్పినదానికి ఇది పూర్తిగా విరుద్ధం. ఒక నేరం చేసిన వ్యక్తిని ఒకసారి అందుకు ప్రాసిక్యూట్ చేసిన తరువాత, అదే నేరంపై రెండవసారి ప్రాసిక్యూట్ చేయగూడదని స్పష్టంగా చెప్పిన తరువాత కూడ యీ బిల్లులోని ఏడెనిమిది నిబంధనలలో రాజ్యాంగంలో చెప్పిన దానికి విరుద్ధంగా పొందుపరచారు. ఓపియం యాక్టు, డేంజరస్ డ్రగ్స్ యాక్టు, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్‌యాక్టు, ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అడల్టరేషన్ యాక్టు, ఎసెన్షియల్ కమొడిటీస్ యాక్టు, యీ విధంగా పన్నెండు వరకు చెప్పారు. వీటిక్రింద ఒకసారి శిక్షింపబడివుంటే అతన్ని మరల యాంటి గూండా పేరుతో ఆ జిల్లానుంచి, ఆ ప్రాంతం నుంచి ఎక్‌స్టెర్న్ చేసే పవర్ కమీషనర్‌కు, మాజిస్ట్రేటుకు రాజ్యాంగ విరుద్ధంగా ఇచ్చారు. రేపు ఎవరయినా కోర్టులో దీనిని సవాలు చేస్తే యిది నిలిచే పరిస్థితి లేదు. ఆర్టికల్–21లో ఏమి చెప్పారో ఒకసారి గమనించ వలసిందిగా కోరుతున్నాను. మేనకా గాంధీ కేసులో (1978) సుప్రీం కోర్టులో బెంచి అంతా యునానిమస్‌గా ఏమి చెప్పారో కూడ యీ సందర్భంలో మీ దృష్టికి తీసుకువస్తున్నాను." No person shall be deprived of his personal Liberty by procedure established by law....." In 1978 S.C, 248 a 277 they said "Does Article 21 merely require that must be a semblance of procedure how so ever arbitary or fanciful prescribed by law or does it require that the procedure must be fair and reasonable?" అని ప్రశ్న వేసినప్పుడు ఒక మాట చెప్పారు. "The A.G. with his usual condour conceded that procedure which is unfair, arbitary and unreasonable. Cannot be prescribed by law." ఈ విషయాలు ఎందుకు చెబుతున్నానంటే నిన్న యిది అల్ట్రా వైరిస్ అని, దీనిపై స్పీకర్ గారి రూలింగ్ కోరినప్పుడు ఆయన ఏమన్నారంటే –అది నేను చెప్పలేను, హౌస్ చెప్పాలి–అన్నారు. రేపు, మనం చట్టం చేసిన తరువాత, దీనివలన బాధ కలిగిన వారు హైకోర్టుకు వెళ్లడం, వారు కొట్టి వేయడం, దీనికంటే యీ స్టేజ్‌లోని దీనిపై ఎడ్వొకేట్ జనరల్ గారి ఒపీనియన్ తీసుకోండి. అలాగే, మనం ప్రజా ప్రతినిధులం, ప్రజలకు బాధ్యత వహిస్తూ రిపర్కెంట్ చేస్తున్నాం కాబట్టి యిటువంటి వాని విషయం లో చాల కేర్ తీసుకోవలసిన బాధ్యత మన పై వున్నదని మనవి చేస్తున్నాను. ఇవిగాక, ఎవిడెన్స్ చట్టంలో కూడ వారికి రీజనబుల్ ఆపర్చునిటి యివ్వాలనే దాని గురించి వున్నది. రికార్డ్సు వెరిఫై చేసుకోడానికిగాని, ఇతరత్రాగాని న్యాయంజరగడం కొరకు రీజనబుల్ ఆపర్చునిటీ యివ్వాలనే విషయం వుంది. It is for the House to decide. Therefore I am appealing to the House to consider seriouly about this Bill ఇది కూడా రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను. ఇందులోనే నెం. 2లో The person against whom an order under this Section is proposed to be made, shall have the right to consult and to be defended by a counsel of his choice and shall be given reasonable opportunity of examining any other withnesses or relevant document that he may wish to produce in support of his explanation, unless, for reasons to be recorded in writing, the Commissioner of the District

11-50 a.m

Magistrate is of opinion that the request is made for the purpose of vexation or delay. అంటే ఏమిటి? ఏమెజస్ట్రేటు కైతే ఏకమీషనరుకైతే ఎక్స్‌టార్డినరీ పవర్సు ఎవరికైనా ఎక్సర్‌సైజ్ చేయడానికి అరెస్టు చేయడానికి ఇస్తున్నారో అతనికే you are giving him another facility even to deny that person the legal facility; the legal counsel సుప్రీం కోర్టు తీర్పులో నుంచే మరల చదివి వినిపిస్తాను. Procedure which deals with the modalities of regulating, restricting or even rejecting a fundamental right falling within Art. 21 has to be fair, not foolish, carefully designed to effectuate, not to subvert,the substantive right itself. Thus understood 'procedure' must rule out anything arbitary, freakish or bizarre. A valuable constitutional right can be canalised only by civilised process What is fundamental is life and liberty. What is procedural is the manner of its exercise. This quality of fairness in the process is emphasised by the strong word 'established' I which means 'settled firmly' not want only or whimsically. If it is rooted in the legal consciousness of the community it becomes 'established' procedure. And 'law' leaves little doubt that it is normal regarded at just since law is the means and justice is the end. స్పష్టంగా చెప్పారు. చట్టంలోనే ఈ విధంగా పొందు పరచి, డిలే చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడని కారణం చెప్పి రీజనబుల్ ఆపర్‌చ్యునిటీ ఇవ్వడానికి కూడ నిరాకరించడానికి అవకాశం కలిగించారంటే ఏమి అనుకోవాలి? You are giving emple power to the executive authority again. ప్రతిపక్షాల తరపున జనతా పార్టీ తరపున ఈ యాంటీ గుండా చట్టం గురించి అభిప్రాయం ఒకటే. రాష్ట్ర ప్రభుత్వం ఈ పేరుతో రాజకీయంగా ఉన్న ప్రతిపక్షాలను భయపెట్టడానికి ప్రజా ఉద్యమాలను నిర్వహించే వ్యక్తులను ఆణగ ద్రొక్కడానికి రాష్ట్రంలో డిసెంట్ అనేది లేకుండా చేయడానికి తీసుకుంటున్న విధానం, చర్య కనుక ఈ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించకుండాను ప్రజా ఉద్యమాలను నిర్వహించకుండాను చేయడానికి మాత్రమే ఉద్దేశించినది కనుక ప్రజాస్వామ్యాన్ని కొన ఊపిరితో నొక్కిపెట్టడానికి ఈ చట్టం తీసుకు వచ్చారు కనుకి మేము దీనిని శాసన సభ లోపల బైట కూడ వ్యతిరేకి చదలచాము. Every inch of this Bill will be fought by the Janatha Party అధికార పక్ష సభ్యులు నిన్న చాల మంది ఎందుకు, క్లైం అయిపోతున్నది, తొందరగా కానిద్దాం అన్నారు అందుకే ఈ విషయం చెబుతున్నాను. It is life and death. We cannot sign on our own death warrant. ఈ బిల్లు ప్రతిపక్షాలు మనుగడ సాగించకుండా ఉండడానికి తీసు కచ్చిన బిల్లు అని మనవిచేస్తున్నాను. నిన్న ఓంకార్ గారు చెప్పిన వివరాలలోనికి నేను పోదలచుకోలేదు. ఐ.పి.సి. లోను సి.ఆర్.పి.సి లోను చాల ప్రొవిజన్సు ఉన్నాయి. There were ample powers to the Government to deal with such offenders వాటి క్రింద చర్య తీసుకోవచ్చును. అట్లాకాకుండా ఎక్స్‌టార్డినరీ పవర్సు డిస్ట్రిక్టు మేజస్ట్రేటుకు ఇచ్చారంటే—ఎవరీ డిస్ట్రిక్టు మేజస్ట్రేటు? మేజస్ట్రేటుకు జిల్లా జడ్జికి తేడా ఉంది. డిస్ట్రిక్టు మేజస్ట్రేటు అయినా జిల్లా కలెక్టరును ప్రభుత్వం

అప్పాయింట్ చేస్తుంది. They have to act according to the whims and fancies of the Government, that means the ruling party, రాష్ట్రంలో ఏ పార్టీ, ఏ వర్గం అధికారంతో ఉన్నదో వారి విమ్స్—ఫాన్సీలకు వ్యతిరేకంగా ఏ మేజిస్ట్రేటు పని చేసే ప్రవక్తి లేదు. మేజిస్ట్రేట్సు అంత గుడ్డిగా ఉంటారా అంటే నేను ఒక ఉదాహరణ చెబుతాను. ఎమర్జెన్సీ కాలంలో సుశీల్ కుమార్ అనే డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు ఖాళీగా ఉన్న వారంటుల మీద సంతకాలు చేసి ఇచ్చారు. ఆ విషయం షా కమీషను ముందు విచారణలో బైటకు వచ్చింది. నేను ఆంధ్రా యూనివర్శిటీ స్టూడెంట్సుకు ప్రసిడెంటుగా ఉన్నాను 1974 లో నేను యూనివర్శిటీని వదలి వెళ్లాను. తరువాత 1975 లో ఎమెర్జెన్సీ కాలంలో డిస్ట్రిక్టు మెజిస్ట్రేటు నా మీద ఒక ఆర్డరు పాస్ చేసారు. అందులో Mr. M. Venkaiah Naidu, S/o Rangaiah Naidu, Student, President of Andhra University అని ఉంది ఆ ఆర్డరు మీద నన్ను డిస్క్రైబ్ చేసారు. నేను యూనివర్శిటీ వదిలిపెట్టి చదువు వదలి సంవత్సరం దాటిపోయింది. నేను ఎడ్వకేటుగా ప్రాక్టీసు పెట్టుకున్నాను. ఐనప్పటికి ఆ విధంగా వారాసి నన్ను డిస్క్రైబ్ చేసారు.

Mr. Chairman:—It may be a printer's devil.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు:—It is not. The Advocate General who appeared in the High Court also presumed that still I was a student అంటే కొంచెం కూడా విషయం తెలుసుకోకుండా, కేవలం ఏ సి.ఐ.డి వాని స్టేట్‌మెంటు ఇచ్చిన సమాచారం మీదనో యాక్ట్ చేస్తూ దానిపై సంతకం పెడతారన డానికి సుశీల్ కుమార్ ఉదంతం, నాకు సంబంధించిన ఉదంతం స్పష్టం చేస్తున్నాయి. ఆ సుశీల్ కుమార్ ఇప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం క్రిందనే ఉన్నాడు. ఏ జిల్లా మేజిస్ట్రేటుకు వ్యక్తిగతంగా తాను విచారించి చేయడానికి సైం ఉండదు. They are guided by the Police again. వారు ఎగ్జిక్యూటివ్ అథారిటీ చేతులలో ఉంటారు. మా రెవిన్యూ మంత్రి గారు అధికారంలోనికి వచ్చిన తరువాత నెల్లూరు జిల్లాలో, ఒకటిన్నర సంవత్సరాలలో, ముగ్గురు కలెక్టర్లు మారారు. ఇప్పుడు పోస్టు ఖాళీ. వేదుకుతున్నారు కావలసిన మనిషి కోసం ఐదు సంవత్సరాలలో ఎంత మంది మారతారో తెలియదు. ఈ విధంగా మేజిస్ట్రేట్లను రాష్ట్ర ప్రభుత్వం గుప్పిట్లో పెట్టుకున్నప్పుడు వారి మాట వినక ఏమి చేస్తారు? ప్రతిపక్షాలను రణగ ద్రొక్కే ఉద్దేశం లేదా అంటే ఇటీవల హైదరాబాదు పాత బస్తీలో మత కలహాలు సంభవించినప్పుడు, వాటితో ఏ సంబంధం లేని వారిపై తప్పుడు కేసులు పెట్టారు. నరేంద్రను మత రాజకీయ వేత్తగా చిత్రించడానికి ప్రయత్నాలు చేసారు. ఈ బిల్లు క్రింద రాజకీయంగా వ్యతిరేకంగా ఉన్న వారిని ప్రతిపక్షంలోని రాజకీయ నాయకులను వారి విమర్శలనుండి ప్రజా ఉద్యమాలనుండి తప్పించుకోడానికి ఎక్స్‌టర్న్ చేస్తే అరెస్టు చేస్తే వేఫ్ గార్డు ఏమిటి? ఎక్కువ అధికారాలు వచ్చాయి కనుక కొంత మందికి పరవాలేదుండవచ్చును. కాని కొంతమందికి ప్రాణ సంకటంగా ఉంటుంది. బీహారులో ఉంది, యు.పి.లో ఉంది, మధ్య ప్రదేశ్‌లో ఉంది, రాజస్థాన్‌లో ఉంది అన్నారు. కొన్ని

చోట్ల లేదు. ఈ ఆర్డినెన్సును బీహారులో ఎవరిపై ప్రయోగించారు? లోక్ నాయక్ జయప్రకాష్‌పైన, ఆయన ఉద్యమంలో పాల్గొన్న నాయకులపైన, It is not the Goondas that have been externed, nor it is anti social elements. It is Mr. Raj Narain and Mr. Thakurdas. సర్వోదయ నాయకులుగా పేరు పొందిన వారిని బీహారు ప్రభుత్వం ఎక్స్‌టర్న్ చేసింది. ఎగ్జిక్యూటివ్ అథారిటీ తమ రాజకీయ అవసరాలకు ప్రయోజనాలకు వాడుకున్నదే కాని యాంటీ-సోషల్ ఎలిమెంట్సుకు వ్యతిరేకంగా వాడుకోలేదు. ఇది స్పష్టంగా అర్థం చేసుకోవలసి ఉందని మనవి చేస్తున్నాను. హర్యానాలో జరిగిన ఉదంతాలు చూస్తే ప్రభుత్వాలకు అపరిమితమైన అధికారాలు ఇస్తే ఆ విధంగా సంక్రమించిన అధికారాలను రాజకీయ గా ఉన్న ప్రతిపక్షాల యెడల ప్రతిపక్షాల నాయకుల యెడల ఏ విధంగా దుర్వినియోగం చేస్తారో అర్థం అవుతుంది. ఈ రాష్ట్రంలో కూడా తమకు రాజకీయంగా వ్యతిరేకంగా ఉన్న వారిపై ఏ విధంగా దుర్వినియోగం జరుగుతుందో తోటకూర వెంకటప్పయ్య గారి కేసును మనం చూసాము. కాండెడ్ లేబరు ఉన్నారనే పేరు పెట్టి శాసన సభ్యునిగా ఉన్న వారిని ఏ విధంగా ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నం చేసారో చూసాం. శాసన సభ్యుని వ్యక్తిగతమైన గౌరవం కాపాడడానికి ఏ విధంగా ప్రయత్నం చేయాలో చేసాం. మన్నారు ఈరన్న గారి విషయంలో కూడా ట్రాన్స్‌పోర్టు మంత్రి ఎవరో ఐ.డి.వోనో మరొకరో ప్రాణి పంపింది తీసుకుని చూచారు. Again the officials working under the State Government. నిన్ననే శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన వారు చెప్పాను. ప్రజాస్వామ్యం నడుస్తున్నదా. జిల్లా కలెక్టర్ల రాజ్యం నడుస్తున్నదా అర్థం కాని పరిస్థితి. నేను జిల్లా కలెక్టరుకు వ్యతిరేకంగా మాట్లాడితే, జిల్లాలో ఎక్కువగా హత్యలు, దోపిడీలు, రేపులు జరుగుతున్నాయని గట్టిగా విమర్శిస్తే నన్ను ఈ చట్టం క్రింద చర్య తీసుకుని లోపలకు త్రోసివేయటానికి రాజకీయ నాయకుల బెడద వదిలించుకోడానికి ఈ చట్టం ఉపయోగిస్తుంది.

Chairman:—Why are you so much afraid ? We want your wise counsel here.

Sri M. Venkaiah Naidu :—It is not in your hands. This is the beginning, దీనిని భయపడడమో పారిపోవడమో అనే ప్రసక్తి లేదు. ఇటు వంటిఆర్డిన్సులువందలు. వేలు తెచ్చినప్పటికి కొన ఊపిరి ఉన్నంతవరకు ప్రజాస్వామ్య రక్షణకు పైట్ చేస్తాము. 12.00 noon

ఈ బిల్లును పున పరిశీలించవలసిన అవసరం వుంది. స్టేటుమెంటు ఆఫ్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో 'There has been an increase in incidence of goondaism in recent years in this State. It has often been noiced that certain anti-social elements cause alarm, danger or harm to person, honour and property of peaceful citizens on account of which a sense insecurity is created among the public.'' అని యిక్కడ చెప్పారు. గవర్నరుగారి ప్రసంగములో రాష్ట్రములో శాంతిభద్రతలు సక్రమముగా లేవని

మేము అంటే కాదు, అంతా బాగానే వుంది, ఎందుకు మీరు గొడవ చేస్తారు, ఎందుకు బాధ పడతారు అని అన్నారు. వారికి ఇలాంటి చట్టాలు అవసరం వచ్చి నపుడు ఇన్ సెక్యూరిటీ వుందని చెప్పడం, మీ వల్ల కాలేదని you are incapable of ruling the State. You have failed to provide security to the life and property of the people అంటే ఏమీ లేదు, అంతా బాగానే వుందని అంటారా? కనుక ఈ బిల్లును ప్రభుత్వం దురుద్దేశ్యముతో తీసుకువచ్చారని చెప్పకతప్పదు. కేవలం జనతాపార్టీ, మార్క్సిస్ట్ పార్టీలనుగురించే అనుకోకండి. అధికార పక్ష సభ్యులకు హెచ్చరిక చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారితో విరోధము తెచ్చుకొంటే జిల్లా కలెక్టరు మాటలకు ఆపార్టీ సభ్యులైనాసరే తలబగ్గకపోతే అధికార పార్టీ సభ్యులైనా ఇదే గతి పడుతుంది. ఇందిరా గాంధిని వ్యతిరేకించిన చంద్రశేఖర్, లక్ష్మీకాంతమ్మ, కృష్ణకాంత్ కాంగ్రెస్ పార్టీకి చెందినప్పటికీ ఏ గతి పట్టినదో మరచిపోకూడదు. ప్రతిపక్షాల బలహీనత వల్ల వారి పార్టీ కొంత బలాన్ని సంపాదించుకొన్నా ప్రతి రూపును పూర్తిగా రూపు మాపడానికి చేసే ప్రయత్నం తప్ప ఇ కొకటి ఏమీ కాదు. అందువల్ల దీనిని పునరాలోచించాలని మనవి చేస్తున్నాను. ఈ బిల్లు అవసరమేమిటి? వారికి తెలియని గూండాలు ఎవరు వున్నారు. జిల్లాలో యస్.పి తో, పోలీసు అధికారులతో లాలూచి పడకుండా గాంబ్లింగ్ డెన్స్‌ని ఎవరైనా నడపగలరా? గూండాయిజమ్ చేయగలరా? చీఫ్ మినిష్టర్ ఊరేగింపులందు కత్తులు, కటారులతో పోతూన్నందుకే why this Government has not arrested them under Goonda Act? The Ordinance was already there. Why you have not arrested them? అప్పటికే ఈ ఆర్డినెన్స్ యిస్యూ చేశారు. దానికైన ఎందుకు చర్య తీసుకోకుండా ఊరుకొన్నారు? హైదరాబాదు పట్టణములో ప్రజలు రోజూ తరబడి తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొంటే Have you arrested any famous Goonda in Hyderabad City? ఏదో మచ్చుకు కొంతమందిని అరెస్టు చేసారు. పోలీసులు రేప్ చేస్తే, పార్టీకి నష్టము కలిస్తే ఏమి చేశారు. ధూల్‌పేటలో కొంత గలాభా జరిగింది. కొంచెము పోలీసులు దురుసుగా ప్రవర్తించారు అని మీ మిషనర్ గారు చెప్పారనుకోండి. చీరాల దగ్గర ఈపూరుపాలెం పోలీసు స్టేషను వుంది. అక్కడ 7 వ తేదిన రిజర్వాలకి, కాన్‌స్టేబుల్స్‌కి పేచీ వచ్చింది. రిజర్వాళ్ళు పోలీసుస్టేషనుకు తీసుకు వచ్చారు. వాడిని నానా మాటలు మాట్లాడారు. ఒక జనతా పార్టీ కార్యకర్త చంద్రశేఖరరావు అనే అతను ఎందుకు నానా మాటలు మాట్లాడుతారు అని అంటే మీ యిద్దరి మీద కేసులు పెడతాము. ఏమి చేసుకొంటారో చేసుకోండి అని అంటారా? ఏవిధంగా చేస్తారో చేయండి అని చెప్పి అతను వచ్చేశాడు. ఇపుడు చంద్రశేఖరరావుపైన తప్పుడు కేసులు బనాయించి అతనికోసము పోలీసులు వెతుకుతున్నారు. అతను పోలీసు స్టేషనులోకి వచ్చి పోలీసు రికార్డు చించివేశాడట 22 సంవత్సరాల యువకుడు అంత ఈనాడు పోలీసు స్టేషనులోకి వెళ్ళి పోలీసు రికార్డు చించే పరిస్థితి వుందా? పోలీసు అంత చులకనగా వుండమనుకొంటున్నారా? వీరు చేసిన నేరము ఏమిటి? చీరాల చుట్టు

ప్రక్కల ప్రాంతాలలో గాంబ్లింగ్ ఎక్కువ అయినదని, దారి దోపిడీలు జరుగుతున్నాయని పిటిషన్స్ పంపాలనే కారణముతో తప్పుడు కేసులు బనాయించి అతని పైన చర్య తీసుకొనేదానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ చట్టము పోలీసుల చేతిలోకి వెడితే దీని పరిణామాలు ఏవిధంగా వుంటాయో అర్థము చేసుకోవాలి. నీలి నాగరాజు అనే అతనిని పోలీసు స్టేషనుకు తీసుకువెళ్ళారు ఏదో ఇంటరాగేట్ చేయాలని చెప్పి. మూడో రోజు ఉదయాన ఒక రిక్షాలో ఒకవెద్ద హాస్పిటల్ లో చేర్పించారు. ఈ విషయాన్ని హాస్పటల్ లో వున్నాడని అతని తల్లికి తెలియచేశారు. ఆమె హాస్పటల్ కి వెడితే అప్పటికే ఆ పిల్లవాడు చనిపోయి వున్నాడు. ఒ పి.రిపార్టులో ఒక చేరు వ్రాశారు, కాని పోస్టు మార్టమ్ రిపోర్టులో అన్ ఐడెండిఫైడ్ బాడీ అని రిపార్టు అంతా తారుమారు చేసిపారేశారు. పోలీసుల దుష్కృత్యాలు ఏవిధంగా వున్నాయో ఒకసారి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. పెనకొలనులో ఒక టీచరు ఏదో జోక్యము చేసుకొన్నారని చెప్పి ఆయనమీద 2,3 కేసులు బనాయించారు. అందువల్ల ఇలాంటి ఎక్స్ట్రాడినరి పవర్స్ని పోలీసుల చేతులలో పెడితే పోలీసులు తెచ్చిన సాక్ష్యము ఆధారంగా 12.10 P.m మేజిస్ట్రేటు ఎవరినైనా ఎక్సటరన్ చేయరని గ్యారంటీ ఏమి వుంది? రూలింగ్ పార్టీలో డిసిడెంట్స్, రెసిడెంట్సు అని రెండు రకాలవారు వున్నారు. రెసిడెంట్స్ అంటే Those who are at the residence of the Chief Minister. డిసిడెంట్స్ అంటే పెంపరరిగా అక్కడ తిరగనివారు, రెసిడెంట్స్ డిసిడెంట్స్ కావచ్చు. డిసిడెంట్స్ రెసిడెంట్స్ కావచ్చు రాజమల్లుగారి యింటిమీద దాడి జరిగింది. వారి ప్రాణాలకు రక్షణ లేదని కంప్లైయింట్ యిచ్చారు. అధికార పార్టిలోని తగవులను పోలీసులు పొలిటికల్‌గా ఉపయోగించుకొంటున్నారు. రాజ్యాంగ విరుద్ధము, ప్రజాస్వామ్య విరుద్ధము అయిన ఈ బిల్లు, ప్రతిపక్షాలను తుడిచి పెట్టడానికి ఉపయోగించబడే ఈ బిల్లును మంచిది కాదని పొచ్చరిక చేస్తున్నాను. ప్రజా ఉద్యమాలను, ప్రతిపక్షాలను తుడిచిపెట్టే ప్రయత్నములో జాగ్రత్తగా ప్రవర్తించాలి. గుట్కానికి కళ్ళెము, మోటారుకు, సైకిల్‌కి బ్రేకులు ఎంత అవసరమో ప్రజాస్వామ్యములో ప్రతిపక్షాలు కూడ అంత అవసరమే అని గుర్తించడం మంచిది. ఇలాంటి చట్టాలు చేసి ప్రజలను యిబ్బంది పెట్టడం మొదలుపెడితే రాబోయే కాలములో వారు కూడ యిబ్బంది పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందనేది వారు గమనించాలని పొచ్చరిక చేస్తున్నాను. ఎవరు గుండా? దాని డెఫినిషన్ ప్రత్యేకముగా చదివి వినిపించనక్కరలేదు. ఎవరైన ఒక అమ్మాయిని పట్టుకొని అశ్లీలంగా మాట్లాడితే గుండాయిజమ్ అవుతుంది. కోర్టులో జడ్జిలముందు అల్లరి చేస్తూ కాగితాలను చించివేస్తే అటువంటివారిని పట్టుకోరు. ఎవరో ఏదో అన్నారని దీని క్రింద అరెస్టు చేయడానికి అవకాశం కల్పిస్తున్నారు. కోర్టులో అల్లరి చేసినప్పుడు కాగితాలను చించినపుడు అరెస్టు చేయడానికి ఇండియన్ పీనల్ కోడ్‌క్రింద ప్రొవిజన్స్ లేవా? అక్కడ మర్యాదగా ప్రవర్తించాలని చెబితే మంచిది. జుడిషియరీమీద వారికి ఎంత గౌరవము? 14-2-80 యూత్ కాంగ్రెస్ పేరులో వచ్చిన విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తాను. కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి వేండే

కుటి వెంకట సుబ్బయ్యగారు వున్న ఒక బహిరంగ సభలో మన రెవన్యూ మంత్రి గారు మాట్లాడిన మాటలు. "కోఆపరేటివ్ బ్యాంక్ ఆవరణలో జరిగిన బహిరంగ సభలో రెవన్యూమంత్రి ఉపన్యాసం జోరుగానే వుంది. ఈ సభలో పర్టిక్యులర్ కించి న్యాయ మూర్తులమీద విరుచుకపడ్డారు." ఆఫ్టార్ల్, ఒక చోక్రా మేజిస్ట్రిట్ యిచ్చిన స్టేతో పట్టాల పంపకానికి అన్ని ఏర్పాట్లు చేసిన తరువాత అనిమాట్లాడినారు. ఆఫ్టార్ల్, ఒక చోక్రా మేజిస్ట్రేట్ అని ఒక మంత్రిప్రసంగము చేస్తూ వుంటే కోర్టులపైన లాపైన గౌరవం వారికి ఏ విధంగా వుందని అనుకోమంటారు? రాష్ట్రప్రభుత్వానికి ఈ బిల్లుపైన గౌరవం వుంటే Let the Government consult the Advocate General and prosecute this person for contempt of court. Let the Government proceed against the Revenue Minister for contempt of court. ఈ వార్త పత్రికలలో వచ్చి చాల రోజులైనది. అక్కడ విన్నవారు వున్నారు. వారి చిత్త శుద్ధిని బుజువు చేసుకోవాలంటే పునరాలోచన చేయాలని మనవిచేస్తున్నాను, ఈ బిల్లును మూవ్ చేసిన బాగా రెడ్డిగారికి ప్రత్యేకముగా విజ్ఞప్తి చేస్తున్నాను వారి ఉద్దేశాలు ఎట్లా వున్నా అధికారం ఎక్కువయేటప్పటికి బ్యాలెన్సు తప్పుతుంది. వారికి బలము పెరుగుతుంది. పంచాయితీ ఎన్నికలగురించి బాగారెడ్డిగారు చెబుతూ మేము కొన్ని గెలువవచ్చు. మీరు కొన్ని గెలువవచ్చు అని ధీమాగా చెప్పారు.

బాగారెడ్డిగారు మంచివారు కాబట్టి అలా చెప్పారు, మిగిలినవారు అమాటకూడా చెప్పేవారు కారు, అన్ని మేమే గెలుస్తాం అని చెప్పివుండేవారు. మిగిలినవారిని కూడా మా పార్టిలో చేర్చుకుంటామనే ధీమా వారిలో కన్పిస్తుంది. అధికారం వున్నది కదా అని చట్టాన్ని చేయడం వల్ల ప్రజాస్వామాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థను వంచించినవారం అవుతున్నారు కనుక దీనిని ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను ఈ సభా వేదిక ద్వారా రాష్ట్ర ప్రజలకు విద్యార్థులకుకూడా విజ్ఞప్తి చేస్తున్నాను, విద్యార్థులు ఏదైనా ఊరేగింపుజరిపితే, అందులో యాంటి సోషల్ ఎలిమెంట్స్ ఒక బస్సు తగలపెడితే అమాయకుల మీద తప్పుడు కేసు పెట్టే అవకాశం వుంది. ముఖ్యమంత్రిగారు స్టూడెంట్స్‌ను వారన్ చేశారు. ఇదివరకటి ఉద్యమాల్లో ముఖ్యమంత్రిగారు వున్నారు ఉద్యమాలకు ఎవరు బాధ్యులు వారికి తెలుసు, అందుకల్ల రాష్ట్ర ప్రజానీకానికి విద్యార్థులకు ఈ శాసనసభా వేదిక నుండి నేను విజ్ఞప్తిచేస్తున్నాను. ప్రజాస్వామ్య శక్తులన్ని ఈ బిల్లును ప్రతిఘటించాలి, తప్పక దీనికి వ్యతిరేకత వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ పి. శ్రీరామమూర్తి : అధ్యక్షా, అంటి సోషల్ ఎలిమెంట్స్‌ను అరికట్టే ఆర్డినెన్సును బిల్లుగా తీసుకువచ్చారు. అయితే ప్రభుత్వం మంచి ఉద్దేశంతో తెచ్చినా, దేశంలో శాంతిభద్రతలు కాపాడానికి, పౌర రక్షణ కల్పించాలని తీసుకు వచ్చిన ప్రస్తుతం జరుగుతున్న కొన్ని పద్ధతుల వల్ల కొన్ని రిస్ట్రిక్షన్స్ అవసరమని నేను భావిస్తున్నాను, జిల్లా మెజిస్ట్రేటు, కార్పొరేషన్ అయితే కమిషనర్ తీర్పు ప్రకారం గుండా నిర్వచనం క్రింద ఎవరైనా భవిష్య-

రించవచ్చు. దీనిని రాజకీయంగా ఉపయోగించే ప్రమాదం వుందని ప్రతిపక్ష సోదరులు అంటున్నారు. రాజకీయంగా వాడుకోవడం తప్పు అనేదానితో నేనూ ఏకీభవిస్తున్నాను, కాని దేశ శ్రేయస్సు దృష్ట్యా ప్రజల భవిష్యత్తు దృష్ట్యా ఇది అవసరమే మేజిస్ట్రేటు, జిల్లా కలెక్టరు డైరెక్టుగా అపకారం చేయకపోయినా ఫలానా చోట అన్యాయం జరిగినట్లు నాకు సమాచారం వచ్చింది, ఇన్ ఇట్ ఈజ్ కరెక్టు యు గో ఎహెడ్ అండ్ టేక్ యాక్షన్ అని ఎస్.పి.కి ఫోన్ చేస్తే ఎస్.పి. ఇఫ్ ఇట్ ఈజ్ కరెక్టు అనేది విన్పించుకోకుండా టేక్ యాక్షన్ అన్నాడు కదా అని అరెస్టు చేసారు. పోలీసులకు జిల్లా మెజిస్ట్రేటు అధికారులు ఇందులో ఇచ్చినట్లుగా కన్పిస్తున్నది. ఒక సినిమా హాలు వద్ద ఒక కుర్రవాడు ఒక అమ్మాయిని అల్లరి పెట్టాడని ఒరిస్సా బోర్డరుకు, బరంపురుకు పంపిస్తే అక్కడ అల్లరి చేయడా? అక్కడా కాలేజీ పిల్లలు వుంటారు కదా, కనుక పనిష్‌మెంట్ ఏవిధంగా వుండాలనేది ఆలోచించాలి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన చౌక డిపోను ఒక కోపరేటివ్ అధికారి రన్ చేస్తూవుంటే అక్కడ పంచదారలో ఎడల్టరేషన్ జరిగిందని ఎనాలిసిస్‌లో తేలి ప్రాసిక్యూట్ చేయండి అంటే కలెక్టరు గవర్నమెంటు పర్మిషన్ తీసుకుని అతనిపై కేసు ఫిట్ చేయించాడు, సాధారణ వ్యక్తి చేస్తే ఆరు మాసాలు జైలుకు పంపిస్తారు. ఈ బిల్లులో రెండుసార్లు నేరం చేస్తే దేశ బహిష్కరణ జరుపుతున్నాము, గుండా అనే దానికి నిర్వచనం సరిగా లేదు, ఏలాంటి వాడు గుండా? జైలు ఆంధ్రా జైలు తెలంగాణా ఉద్యమాలు నడిపిన మహా నాయకులు నేటికీ మహా నాయకులుగానే వున్నారు. చనిపోయిన వారు అమాయకులు బీదవారు, కళ్ళు, కళ్లు పోయి అనాథ పడుతున్నారు, గుండా అనేవాడు బ్యాక్‌డోర్‌లోవుండి చేయిస్తాడు. ప్రోత్సాహకర్త బయటకు రాడు. అధికారాలు ఇచ్చినప్పుడు సద్వినియోగం అవుతుందనే నమ్మకం వున్నప్పుడే ఇవ్వండి, ఒక పోలీసు స్టేషన్‌కు ఎమ్.ఎల్.ఎ. వెడితే సబ్ ఇన్స్‌పెక్టరు రండి కూర్చోండి అనడు. మంత్రిలు మంత్రిలుగా గాక ఎమ్ ఎల్.ఎ.లుగా ఏ పోలీసు స్టేషనుకు వెళ్లినా ఇది అనుభవం అవుతుంది. ఏ శాసనసభ్యునికి సబ్ ఇన్స్‌పెక్టరు మర్యాద ఇవ్వడు, కోపం వస్తే జి.డి.లో ఫలానా ఎమ్.ఎల్.ఏ ఫలానా కేసులో ఇంటర్ ఫియర్ ఆయ్యాడని వ్రాస్తారు. ఎస్.పి. దగ్గరకు వెడితే పని చేసిన చేయకపోయిన కార్డు పంపగానే లోపలకు పిలిచి చెక్ యువర్ సీట్ అని కూర్చోమంటారు, ఒక కాని స్టేబుల్‌కు సమన్స్ ఇచ్చి పంపితే ఆయన ఎక్కడ వున్నాడని చూడకుండా ఆయనకు ఎంత ప్రాపర్టి వుంది. బ్యాంక్ ఎక్కౌంట్‌లో ఎంత వుంది అనే చరిత్ర అంతా ప్రోగు చేసి సబ్ ఇన్స్‌పెక్టర్ ఆ వ్యక్తిని పట్టుకొని నీవు బీదవాడివి కావు. నీ కోట్లా 1500 బియ్యం బస్తాలు వున్నాయి. స్టేషనులో కూర్చో అంటాడు. ఇది వరకు హోమ్ మంత్రిగా పుండి, ముఖ్యమంత్రిగా వుండి పేరు పొందిన వెంగళరావుగారు బిలో ది రాంక్ ఆఫ్ డి.ఎస్.పి కరెప్టెడ్‌గా వున్నారని చెప్పారు, ఈ హౌస్‌లోని వారు స్టేటుమెంటు ఇచ్చారు, చాలా మంది శాసన సభ్యులు విన్నారు. నేను ఒక ఉదాహరణ చెబుతాను. శ్రీకాకుళం జిల్లా కలెక్టరు

12-20 p.m.

జిల్లా మెజిస్ట్రేటు ప్రస్తుతం వున్నాయన కరాల్ చిన్మయలింగం అనే ఆయనకు సానూనులు పంపారు. ఆయనకుఆరోగ్యం సరిగా లేక జైలుకు వెళ్లలేకపోయారు. పంచాయితి ఆఫీసులో పనిచేసే శానిటరి ఇన్స్పెక్టరును ఇబ్బంది పెట్టాడని, ఆర్.డి.ఓ.కు చెప్పి సెక్షన్ 107 క్రిందకేసు రిజిష్టరు చేశారు. అధికారం యిస్తే తల తీస్తారా? ఇది ఎక్కడి న్యాయం? ఇటువంటి అపకారం చేస్తున్నారు దీనివల్ల ప్రాణాపాయం వుందని జైలర్ వారు చేయమని రిపోర్టు యిస్తే పోలీసు రిపోర్టు వస్తుంది, అందులో 107 వుందో లేదో డి ఆర్ ఓ కు పంపించమని చెబుతారు. అది జరుగలేదు. డైరక్టుగా సోమోటోగా కేసును తీసుకొని ఆయనను ఒక ముద్దాయి చేసి ఆయన సోదరుడైన లెక్చరరును ముద్దాయి చేసి బస్సు లేని విలేజిలో కేసును పోస్టు చేశారు—శ్రీకాకుళం జిల్లాలో ఆ జైలుకు రాకపోతే ఆరెస్టు వారంటు యిచ్చి ఆరెస్టు చేయిస్తారు. జీవులో పోవడానికి డబ్బులేదు. బస్సు లేదు, ఇది ఇల్లా మేజిస్ట్రేటు చేసినటువంటి, న్యాయము. మీరు ఎంక్వయిరీ చేయించండి. ఇటువంటి అధికారం యిచ్చినప్పుడు మాలాంటి శాసనసభ్యులు యిక్కడ మాట్లాడితే జిల్లాలకు వచ్చిన తరువాత మీ సంగతి తేలుస్తామంటున్నారు. మనకు సర్వ హక్కులను ప్రజలు యిచ్చారని యిక్కడ చెప్పుకుంటున్నాము ప్రజలు ఎంతో విశ్వాసముతో అధికారంలోకి పంపించారని న్యాయం చేస్తామనే వుద్దేశంతో జాగారెడ్డిగారు యీ బిల్లును ప్రవేశపెట్టారు. ఒక మంచి మనిషి, మంచి వుద్దేశముతో చేశారు. దీనిని అధికారులు సక్రమంగా అమలు చేయాలంటే వారు ఏ విధంగా అమలు చేస్తున్నది చూడడానికి నిఘా సంఘాన్ని పెట్టండి. పోలీసువారి మీద పోలీసువారినే నిఘా పెడుతున్నారు. ఇక్కడి ఎస్.ఐ. మీదయాంటికరప్షన్‌లో యింకొక ఎస్.ఐ. చూడాలంటే ఎక్కడ చూస్తారు. Why not you create another Cell? మనకు సెంట్రల్ గవర్నమెంటులో ఎన్నో విభాగాలు వున్నవి. సెపరేట్‌గా ఒక ఎఫిషియట్ విజిలెన్సును పెట్టి జనరల్ చెకప్ చూడండి. అన్యాయాలు కంట్రోలు అవుతాయి. ఈ బిల్లును అడ్డుపెట్టడం లేదు. వారు తెస్తున్నటువంటి యాక్టును సంపూర్ణంగా ఒలపరుస్తూ యిందులో వున్న అరాచకాలను జయటకు పారదోలాలని న్యాయంచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ సిపెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, మనరాష్ట్ర ప్రభుత్వ ఒక విచిత్రమైనటువంటి బిల్లును ప్రవేశ పెట్టింది. ఆర్డినెన్సు పెట్టి యిప్పుడు దానిని చట్టబద్ధం చేయమని శాసనసభను కోరుతున్నారు. ప్రపంచమంగా యీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నటువంటి పార్టీని, ఆ పార్టీవారు ప్రకటిస్తున్నటువంటి సిద్ధాంతాలను ప్రశ్నిస్తూ వారి దృష్టిని ఒక విషయం వైపు ఆకర్షించాలని కోరుతున్నాను. 1978 సంవత్సరం అక్టోబరు మాసములో భారత ప్రధాని ఎవరు? అప్పుడు ఏ పార్టి పరిపాలించింది? వారు ప్రకటించిన, ఆచరించిన వారికి ఉన్నటువంటి దృక్పథం, సాంఘిక అన్యాయాన్ని సాంఘిక దుర్మార్గాన్ని అరికట్టాలనే ప్రయత్నాల గురించి చేసిన సమాలోచనలో మీరు పాల్గొని యిక్కడ

కూడ అదే పద్ధతిలో చట్టాన్ని తీసుకురావాలని, సంఘ విద్రోహక చర్యలు ఆరికట్టాలంటే ప్రత్యేకమైనటువంటి చట్టం అవసరమని వారు సూచించిన దానిని, సలహా యిచ్చిన దానిని సంపూర్ణంగా అంగీకరించి అర్థం చేసుకొని జీర్ణం చేసుకొని మనం అదే మార్గాన్ని నడుస్తామంటే మొరార్జీ దేశాయ్ గారి సలహాను చెన్నారెడ్డిగారు చేస్తున్నటువంటి ఆచరణకు ఏమి తేడా లేదు మొరార్జి దేశాయ్ జనతాపార్టి కాంగ్రెస్ పార్టీ, చెన్నారెడ్డి ఒకే సాంఘిక దృక్పథముతో ఒకే సాంఘిక అవగాహనతో, సాంఘిక సమస్యల పరిష్కారానికి ఒకే పద్ధతిలో పయనిస్తున్నారు, ఒకే బోటులో ప్రయాణం చేస్తున్నారు, అని అనడానికి. చెప్పడానికి యినాడు కరాఖండిగా విమర్శించడానికి ఎవరైనా అడ్డు వస్తారా, ఎవరైనా సవాలు చేస్తారా అని సవాలు చేస్తున్నాను. ఈ దేశంలో సాంఘిక సమస్యల పరిష్కారం గురించి నేరాల నివారణకు చేయవలసిన ఆలోచన గురించి సంపూర్ణంగా మీకు వారికి ఏమీ తేడా లేదు, అదే గుత్త పెట్టుదారి జమీందారీ, జాగీర్దారీ లేకపోతే ప్రజావ్యతిరేక ఆలోచనలు, శతాబ్దాలనుంచి చేసిన ఆలోచన తప్ప సరికొత్త, నవీన నూతన దృక్పథాన్ని మీరు యిందులో చూపించజాలరు. మొరార్జీ ముందు అంగీకరించారు, యిక్కడ అమలుపరిచారు. వారికి మీకు తేడా లేదని మనవి చేస్తున్నాను. తేడా వుంటే ఎప్పుడూ, ఎక్కడ అనేది చెబితే సంతోషిస్తాను రెండవది, సాంఘిక నేరాలు సాగడం లేదని కాదు. వాటిని అరికట్టవలసిన ఆవశ్యకత లేదని కాదు. ఆ మాటకువస్తే యీ చట్టంలో చెప్పిదానికి వంద రెట్ల ఫోర్స్‌తో నేను చెబుతాను. శాంతి భద్రతలకు ప్రమాదం పరిస్థితి ఏర్పడింది భార్యాభర్తలు కలిసి సినిమాకు వెళ్లి సురక్షితంగా యిల్లు చేరుకుంటారనేది నమ్మశక్యం గాకుండా వుంది, ముఖ్యంగా జిల్లాలలో తాలూకాలలో బజార్లోకి వెళ్లిన బడి పిల్లలు సురక్షితముగా వస్తారనడానికి వీలు లేని పరిస్థితి ఇంట్లో వుంది. వున్న ఔన్నత్య గలవారు సంసారాన్ని కుటుంబాన్ని వంశగౌరవాన్ని జాతీయ సాంప్రదాయాన్ని సంరక్షించుకొని గౌరవంగా బ్రతకకుండా సాంఘిక శక్తులు వెంటాడి తరిమి భ్రష్టులను చేయడానికి చూస్తున్నాయి. అందులో సందేహం లేదు. ఏమిటి కారణం? ఈ కారణాలు పరిశీలించ వలసినప్పుడు అలాంటి సదస్సులు ఏర్పాటు చేస్తే కేంద్ర ప్రభుత్వం చెప్పినదే వినుమని కాదు. మీరు కూడ ఆలోచన చేసి దానికి సంబంధించిన అనుభవజ్ఞులను, జ్ఞానం కలవారిని, రాజకీయ పార్టీల నాయకులను, సాంఘిక శక్తులను, సాంఘికసంస్థలకు ప్రతినిధులుగా వున్న ప్రముఖులను కూర్చుండబెట్టి ఆలోచన చేస్తే బాగుంటుంది. ఈ జబ్బును నివారించడానికి ఏమి చేయాలనేది ఆలోచన చేస్తే అనేక ఆయుధాలు మీ ఆయుధాగారములో వున్నవి, వేల రకాల ఆయుధాలు వున్నవి. మరొక ఆయుధం తయారు చేసుకుంటామనే ఆలోచన వచ్చింది గాబట్టి ఆంధ్రప్రదేశ్ ప్రివెన్షన్ ఆఫ్ యాంటి సోషియల్ అండ్ హెజార్డస్ యాక్టివిటిస్ అనేదానిని యాక్టు చేస్తే ఔనన్య పరిష్కారం కాదు. ఇప్పటికి 5రి చట్టాలు వున్నవి. మీరు దీనిలో గుండా అనే పదానికి ఏమి నిర్వచనం యిచ్చారు? గుండా ఎవరు అంటే ఐ.పి.సి అన్ని సెక్షన్లు

క్రింద వచ్చేవాడు, యింకా యీ క్రింది యాక్ట్సును కూడా చేర్చారు.

(a) the Opium Act, 1878;
(b) the Dangerous drugs Act, 1930; etc.
(c) (d) to cause alarm, danger, or harm to persons or property

ఇంత సువిశాలమైనటువంటి విస్తృతమైనటువంటి పరిధిని మన ముందు పెట్టుకొని రెండు మూడు సందర్భాలలో కంటే మించి ఉల్లంఘించి ప్పుడు వాడు హాబిచ్యుల్ 12-30 p.m. ఆఫెండరు అవుతాడు అన్నారు. హాబిచ్యుల్ ఆఫెండరు అంటే ఒకసారి కాదు. కాబట్టి మేము మూడుసార్లు అనుభవించిన వారికి పెడుతున్నాము కదా తొందర ఏమి చేయడం లేదని అంటారు. చట్టంలో వారికి నోటీసు ఇవ్వడం, వారికి సెర్వు చేయడం, తరువాత విచారణ అంటా ఉంది కదా మీరు ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అనవచ్చు. కాని మీరు ఇందులో నేరస్థులనే కాదు, ఈ నేరానికి దోహదకారి అయిన ఎబెటారును కూడా లాగుతున్నారు. నేను ఇప్పుడు చదివిన చట్టాలన్నింటిలోను ఆర్థిక నేరాలు ఉన్నాయి. తరువాత క్రిమినల్ నేరాలు ఉన్నాయి. ఈ నేరాలన్నింటికి గురి చేస్తున్నటువంటి వారు కేవలం నేరస్థులే కాదు. వారి వెనుక దీనిని ఎబెట్ చేసేవాళ్ళు పెద్ద మనుషులు లాగ ఉన్నారు. ఇతకుముందు చాలామంది గౌరవసభ్యులు చెప్పారు గౌరవ పార్లమెంటు సభ్యులు ఉండి, రాజకీయ స్థానాలలో ఉండి, అనేక ఉద్యోగ వర్గాలలో ఉండి ఇటువంటి సంఘ వ్యతిరేక శక్తులను ప్రోత్సాహం చేస్తున్నారు. ఎబెట్ మెంటు చేస్తున్నారు. సంఘ వ్యతిరేక నినాదాలు ఇస్తున్నారు సంఘ ఐక్యత వ్యతిరేకిస్తున్నారు, కులమత సిద్ధాంతాలు తీసుకొని వస్తున్నారు, పాశ్చాత్యీయతత్వాలు తీసుకొని వస్తున్నారు. ఇటువంటి వాటిని ఎబెట్ చేసే వ్యక్తుల గురించి గత 15, 20 సంవత్సరాల ఆంధ్ర రాష్ట్ర చరిత్ర తీసుకుంటే తెలుస్తుంది. వీరందరిని ఇన్వాలువ్ చేయవచ్చు కదా. వీరు కాకుండా కల్ప్రిట్సు చేసేవారు ఉన్నారు. వీరికి దోహదం చేసేవారు. ఎబెట్ మెంటు ఇచ్చేవారు కూడా కక్వల్లి క్రిమినల్సు అని మీరు చెప్పినప్పుడు ఎంతో విశాలమైన నేరస్థుల జాబితా వస్తుంది. ఈ చట్టం ద్వారా ఈ మూసాలు వారి స్థానాలనుంచి తొలగించి వారిని ఇతర ప్రాంతాలకు, ఇతర జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు పంపించి శిక్ష విధిస్తే వారు ఈ నేరాలు చేయకుండా పోతారని, వారివల్ల జరిగే నేరాలు ప్రివెంటు చేయబడతాయని మీరు ఊహించుకుంటే మీ సోషల్ ఫిలాసఫీ ఎంత చులకనగా ఉందో తెలుస్తుంది. ఇది ఎంతో సులభంగా ఉందని మీరు అనుకుంటే నాకు చాలా ఆశ్చర్యం వేస్తుంది. జ్ఞాపకి కూడా వెస్తుంది, ఈ చట్టాలు అన్నీ ఉన్నాయి ప్రతి చట్టంలో ఈ నేరాలను నిరోధించడానికి, ఆ నేరస్థునికి, ఎబెట్ మెంటు చేసిన వారికి—అందరికి కూడా శిక్షలు వేయడానికి అవసరమైన శిక్ష పొందపరచబడి ఉంది. ఆ శిక్షను అమలు చేయండి. ఈ రోజున ఇంత జరుగుతున్నదంటే, ఈ సంఘ వ్యతిరేక శక్తులు, గూండా శక్తులు ఇంత ఎక్కువగా మనలను వెంటాడుతున్నాయంటే దానికి కారణమేమిటి? ఇంకొక చట్టం లేకపోవడం కాదు, ఇప్పుడున్న చట్టాలను చిత్తశుద్ధితో, సమయ స్ఫూర్తితో అకులు

పరచడంలో ఈ ప్రభుత్వం విఫలమవడమే. ఈ ప్రభుత్వానికి సంబంధించిన లా అండ్ ఆర్డరు శాఖ ఈ ప్రభుత్వానికి సంబంధించిన పోలీసు శాఖ, ఈ ప్రభుత్వానికి సంబంధించిన నిఘా శాఖ సి.ఐ.డి. శాఖ వీరందరూ తమ విధ్యుక్త ధర్మాలు సకాలంలో సవ్యంగా నిర్వహించడంలో వైఫల్యం పొందడంవల్ల ఈ నాడు ఈ సంఘానికి, ఈ సమాజానికి, గౌరవంగల ప్రజలకు భద్రత లేకుండా పోతున్నది. అసాంఘిక శక్తి ప్రజ్వరిల్లి బజారులో పడి మన వెంట పడుతున్నారు దానికి కారణం ఇది. దానిని తొలగించాలంటే ఉన్న చట్టాలను అమలు చేసే సిబ్బందిని స్ట్రీమ్‌లైను చేయండి. ఈ పోలీసు శాఖ సామ్రాజ్య వాదుల కాలం నుంచి, నవాబుల కాలంనుంచి దుష్ట సాంప్రదాయంలో, ప్రజా వ్యతిరేకమైన, ప్రజా స్వామ్య వ్యతిరేకమైన సాంప్రదాయాలలో పుట్టి పెరిగి పెద్దది అయిందో, దానిలో మౌలికమైన వైతన్యం తీసుకొని వచ్చే మార్పులు మీరు చేయడం లేదు. ఒక పోలీసు అధికారి మాట్లాడే మాటలు చూస్తే అవి ఈ సంఘంలో అరాచకానికి కారణమని మనం అర్థం చేసుకోవచ్చు. ఈ 16 చట్టాలకు వ్యతిరేకంగా చేసే కల్ పిట్టుపైన వారి ఎదెటార్సుపైన అవసరమైన చట్టాన్ని పరిశీలించి శిక్షవేస్తే పరిస్థితులలో మార్పు వస్తుంది. మీరు చట్టాలు అమలు పరచరు. మనకు అనేక సంవత్సరాలనుంచి పరంపరా ఎవర్ సాగిన చట్టాలున్నాయి. వాటిని ఖచ్చితంగా అమలు చేయండి. వాటిని బుద్ధిపూర్వకంగా అమలుచేస్తే సంఘం బాగుపడుతుంది సమాజం బాగుపడుతుంది. ఈ గూండా చర్యలు చేసేవారికి ధైర్యం, స్థయిర్యం రాదు. ఇప్పుడు జరుగుతున్నదేమిటి? పెట్టుబడిదారీ సమాజం, లంచగొండి విధానం. ఈచట్టాలలో నేరాలు చేసేవారు తప్పించుకొంటున్నారు. దానికి ఎలెట్ మెంటు ఇచ్చేఘరానా పెద్ద మనుషులు, డబ్బుగలవారు, అధికారం గల వారు, తప్పించుకుంటారు. మీరు ఎవరిమీదా చేయి వేయలేరు. మీరు ఎవరిమీద కోపం ఉందో వారిమీద కఠిన సాధించుకోవడానికి కొంచెము అవకాశం దొరుకుతుంది. నేను ప్రత్యేకంగా రాజకీయ పార్టీలమీద చేస్తారని చెప్పడం లేదు ఎవరో ఒక పోలీసు ఆఫీసరు ఉంటాడు. అయన ఈ చట్టం క్రింద ఆ పరిధిలో 10 మందిని పట్టుకొని పెరాస్ మెంటు చేయడానికి అవకాశం ఉంటుంది. తనకు వ్యతిరేకమైన శక్తులను పట్టుకొని పెరాస్ చేయడానికి సంపూర్ణమైన అవకాశం ఉంటుంది. ఈ ప్రభుత్వం తమను వ్యతిరేకించే వాళ్ళను ఏదోవిధంగా ఇందులో ఇరికించి, ఇదివరకు 2, 3 సార్లు నేరాలు చేసారని అప్పుడప్పుడు బుక్ చేసి హోబిట్యువల్ అఫెండర్ క్రింద పగసాధింపు చర్య కోసం ఇరికించే ప్రమాదం ఉంది రాజకీయ నాయకులమీద కఠిన సాధింపుతో మీరు చేసి నిలువగలుగుతారని నేను అనుకోవడం లేదు, నాకు ఆ అధైర్యం ఏమీ లేదు. కాని ఇందులో ఆ ప్రమాదం మాత్రం ఉంది. అసలు ఏమి చేస్తే పీరందరూ తగ్గుతారు? పీరందరిని రిమాండు దూరం పంపిస్తే పీడ వదలుతుంది అనుకుంటున్నారు. అట్లాగ కూడా వదలరు. మీరు 20 మందిని పంపిస్తారు. ఇంకో 50 మంది వారి స్థానంలో తయారౌతారు. అప్పుడు మీరు ఏమి చేస్తారు? అప్పుడు ఇంకొక కాన్‌ఫరెన్సు పెట్టి, మళ్ళీ ఒక సారి ఆల్ ఇండియా కాన్‌ఫరెన్స్ పెట్టి, హోం సెక్రటరీల కాన్‌ఫరెన్సు పెట్టి ఈ

How can the President give assent before passing it by the Legislature Sir?

Mr. Speaker:—For introduction of the Bill..

(శ్రీ యం. ఓంకార్ :— బిల్లులో వున్న వర్డింగ్ కనస్ట్రక్షన్ చూడండి, చేసినట్లు ఎక్కడ వుంది

(శ్రీ సిహెచ్. కాశయ్య :— జాయింటు సెలక్ట్ కమిటీకి రెఫర్ చేసి ఋణంగా పరిశీలించిన తరువాత చట్టం చేస్తే బాగుంటుంది. అది ప్రభుత్వం పరిశీలన చేస్తుందా?

(శ్రీ యం. భాగారెడ్డి :— బిల్లుకు కాన్సెంటు వచ్చింది, మన స్టేటులోనే వుందని కాదు వేరే స్టేట్సులో వుంది.

మిస్టరు స్పీకరు :— పాసు కాకముందే ఎట్లా యిచ్చారంటున్నారు.

(శ్రీ యం. భాగారెడ్డి :— బిల్లు యింటర్‌డ్యూస్ చేయడానికి యిచ్చారు.

Mr. Speaker :—The question is :

"This house disapproves the Andhra Pradesh Prevention of Anti-Socail and Hazardous Activities ordinance, 1979 (Andhra Pradesh Ordinance No. 13 of 1979) promulgated by the Governor on the 26th October, 1979."

(Sri M. Omkar and Sri P. Janardhana Reddy pressed for division and the House then divided)

Ayes: 19 Noes: 46 Neutrals: Nil.

The Resoluation was nagatived.

Mr. Speaker :—The question is :

"The Andhra Pradesh Prevention of Anti-Social and Hazardous Activities Bill, 1980 be taken into consideration." Motion moved.

(Sri P. Sundarayya and Sri E. Subba Rao pressed for division and the House then divided)

Ayes; 47 Noes; 20 Neutrals; Nil

The Motion was adoptedt

CLAUSE 2

1. Sri P. Sundarayya :—Sir I beg to move,

In sub clause (e) (i) of clause 2 delete the words "or Chapter XXII."

In sub-clause (e) (i) of clause 2 after the words "or Chapter XXII" insert the words "expet section 5050".

Mr. Speaker:— Amendments moved.

Sri K Govinda Rao:— Sir I beg to move.

In sub-clause (e) (i) of clause 2 delete the words "or is so disperate.....to the community'

Mr. Spaker:— Amendment moved.

Sri P. Sundarayya:— Sir, I beg to move.

Delete item (g) in sub–clause (e) (ii) of clauee 2

Delete sub-clause (iv) of clause 2.

Delete the explanation in sub-clause (v) (a) of clause 2,

Add the following at the end of the explanation in sub-clause (v) of clause 2.

'Excluding (g) in sub-clause (iv) of clause 2 respective ly'.

Add the following at the end of sub-clause (v) (i) of clause 2.

'Consisting of working judge not less than the rank of a District sessions judge'.

Mr. Speaker:— Amendments moved. అమెండుమెంటు ఎవరికే యిచ్చారో వారే మాట్లాడుతారు.

(శ్రీ) పి. జనార్ధన రెడ్డి:— క్లాజు బై క్లాజు తీసుకున్నప్పుడు అందరికి అధికారం వుండిగదా.

మిస్టరు స్పీకరు :— క్లాజెక్కు ఎవరికే అమెండుమెంటు వోటీసు యిచ్చారో వారే ఆ అమెండుమెంట్సు మీద మాట్లాడుతారు.

Sri M. Venkaiah Naidu:— There is a rulling by the Chair. It is from the Legislative Assembly Debates dated 21st June, 1962.

Whatever that may be, although in the House of Commons in England, discussions is allowed at every stage and in the Lok Sabha fairly lengthy discussion is allowed during the second reading stag

first reading is purely a formality. Both in the House of Commons and in the Lok Sabha that is purely a formal matter. I feel that there should be only one full dressed debate let it be either in the first reading stage or second reading stage. In that debate every member has full scope to submit whatever he wants to. It may be in the first stage or in the second stage or in the third stage. But, according to the existing rules that debates will be only in the first stage-till the Rules are amended. Of course, this matter will be placed before the Rules Committee. They are at liberty to make whatever amendments they want. But till then it is better we have a full addressed debate in the first stage.

Mr. Speaker:— That is over.

Sri M. Venkaiah Naidu:— So far as second reading stage is concerned, Members are at liberty to send their amendments. And on the amendments, not only the mover of the amendment but even other members who are permitted by the Speaker may also speak.

Mr. Speaker;—That is always there. For each amendment there are nearly 7 or 8 people. Ofcourse with the Permission of the Speaker they can speak. That is a different matter altogether. ఒక అమెండుమెంటులో 8 మంది ఒకే పార్టీ సభ్యులు ఇస్తే ఒకరిద్దరు మాట్లాడండి.

Sri P. Sundaraiah:—There is no argument for the same Party.

మిష్టర్ స్పీకరు:—ఒక అమెండుమెంటులో 8 లేక 9 లేక 4 గురు ఒకే పార్టీ సభ్యులు ఇస్తే ఒకరిద్దరు మాట్లాడితే మిగిలిన వారికి కూడా అవకాశం ఉంటుంది.

శ్రీ పి. సుందరయ్య:—అధ్యక్షా, ఈ క్లాజు 2లో గూండా అనేదానికి డెఫినిషను పెట్టారు. ఈ డెఫినిషనుకు మా మొదటి సవరణ ఏమిటంటే In Sub-clause (e) (i) of clause 2 delete the words or Chapter XXII. క్లాజు ఈరీతిగా ఉంది. 'Goonda means a person who either by himself oras a member or leader of a gang, habitually commits or attempts to commit or abets the commission of, offences punishable under section 294 Chapter XVI ChapterXXVII or Chapter XXII of the Indian Penal Code, 1860 or is so desperate and dangerous as to render his being at large in a particular area hazardous or nuisance to the community దీనిలో మా మొదటి అమెండుమెంటు ఏమిటంటే ఈ చాప్టరు 22 క్రింద వచ్చే నెటన్సును మినహాయించండి. అసలు మేము ఈ బిల్లుకు వ్యతిరేకులం అ నుంచి ఈ వరకు మేము వ్యతిరేకం ఇందులో. రేమనల్ గా అయినా ఈ ప్రమాదాన్ని,

ఈ ఘోరాన్ని కొంతవరకైనా తగ్గించి కొంతవరకైనా ప్రజలకు పౌరసత్వపు హక్కు కాపాడడానికి ఈ అమెండుమెంట్సు పెడుతున్నాము. లేకపోతే ఈ బిల్లు పూర్తిగా అనవసరం. మేము సవరణలు పెడుతున్నామంటే మేము ఈ బిల్లును అంగీకరించి కాదు. ఉన్నదానిలో ఏ మేరకు దీని ప్రమాదం తగ్గించడానికి వీలుందో చూసి ఆ దృష్టితో అమెండుమెంట్సు పెట్టాము. ఇండియన్ పీనల్ కోడ్‌లోని 22వ చాప్టర్‌ను దీనినుంచి తీసి వేయండి. మిగిలిన అఫెన్సెస్ పెడితే పరవాలేదని కాదు. కొంత గుర్తిల్లో మెరుగు అనిచెప్పి చెబుతున్నాము. కొన్ని కన్‌విక్షన్సు ఉన్నాయి. ఇండియన్ పీనల్ కోడులో ఈ చాప్టరు క్రింద ఈ అఫెన్సెస్ అని ఉన్నాయి. దానికి ఒక లీగల్ ప్రొసీజరు ఉంది వారు పదే పదే కన్‌విక్టు చేస్తే గూండా అని డిక్లేర్ చేయడానికి అధికారం తీసుకొంటున్నారు. డేది అట్లాగ ఉంచుండి. ఆ కోడ్‌లో ఖచ్చితంగా డిఫైన్ చేసి ఉన్నారు. అది చాలా అంజరస్. అది ఏ పోలీసు ఉద్యోగి అయినా చేయవచ్చు He is so desperate and dangerous as to render his being at large in a particular area hazardous or nuisance to the community. ఒక జుడిషియల్ కోర్టు కాదు నిర్ణయించేది పదేపదే కన్‌విక్టు చేసిన తరువాత ఎక్వయిరీ చేసి కాదు, ఇది డెస్పరేట్ అండ్ డేంజరస్ ఎలిమెంటు ఈ విషయం కోర్టు కూడా డిక్లేర్ చేస్తే గవర్నమెంటు యాక్టు చేస్తుంది ఇప్పుడు ఏ కోర్టు జడ్జిమెంటు లేకుండా చేస్తున్నారు. ఎవరు డిక్లేర్ చేయాలంటే Any district magistrate of Police Commissioner. It is they who can declare who is a goonda. వారు పదంటే అది చేయవచ్చు. ఏ పోలీసు కమీషనరు అయినా లేక ఏ డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్ అయినా ఒక వ్యక్తిని He is so desperate and dangerous as to render his being at large in a particular area hazardous or nuisance to the community. అని డిక్లేర్ చేస్తే అప్పుడు గూండా అవుతాడు. కోర్టు చేయవలసిన అవసరం లేదు. ఇండియన్ పీనల్ కోడులో ఉన్న చాప్టరు 22, 16,17 వల్ల కన్‌విక్షను కూడా అవసరం లేదు. ప్రతి వ్యక్తి రికార్డు వారి దగ్గన లేదు కదా? పోలీసు ఆఫీసరు కాని డిస్ట్రిక్టు మేజస్ట్రేట్ కాని ఎక్కడికి వెళతారు? ప్రతి వ్యక్తి రికార్డు వారి దగ్గర ఉండదు కదా? క్రింద ఉన్న సబ్ ఇనస్పెక్టరు అతనిగురించి ఇన్ఫర్మేషను పంపిస్తే దానిని ఆధారంగా తీసుకొని ఏ పోలీసు కమీషనరు అయినా ఏ డిస్టిక్టు మెజిస్ట్రేట్ అయినా గూండా అని డిక్లేర్ చేయవచ్చు. ఎందుకంటే హి ఈజ్ సో డెస్పరేట్. సైకోస్టయిల్ ఫారం తీసి పేరు పైన వ్రాసి, క్రింద అంతా ఫారమ్యులా ఉంటుంది. ఇది డెస్పరేట్ అండ్ డేంజరస్ ఎలిమెంటు. అందు చేత చాప్టరు 22 ఇండియన్ పీనల్ కోడును తీసివేయాలని, హజార్డ్స్‌ను గురించి శ్రీ గోవిందరావుగారు పెట్టిన సవరణను-ఈ రెండింటిని అంగీకరించాలని కోరుతున్నాను. లేకపోతే ఇది పోలీసు రాజ్యాం కన్నా అధ్వానం అవుతుంది, అది ఏ రాజ్యం అవుతుందో చెప్పలేము. డిస్పరేట్ అని డిక్లేర్ చేసే పవరు కోర్టులకు ఉండాలి. అది సెషన్సు కోర్టా లేక హైకోర్టా అనేది తప్ప. ఒక పోలీసు ఆఫీసరుకు

ఇస్తే అది చాల ప్రమాదకరం. In sub-clause (e) (i) of clause 2 after the words "or chapter XXII" insert the words "except section 505." ఇది కూడా పెడుతున్నాము. ఈ రెండవ దానిలో చాప్టరు 22 ఉన్నా మాని వేయండి. అది అంగీకరించకపోతే దానిలో 505 అయినా వదలి పెట్టండి. అందులో క్లాస్ అండ్ కమ్యూనిటీ హేట్రెడ్ క్రియేట్ చేసే వారందరూ వస్తున్నారు. ఇదివరకు బ్రిటిష్ ప్రభుత్వం క్రింద ఉన్నప్పుడు ఇది పెద్ద సమస్య. క్లాస్ అంటే ఏమిటి, కమ్యూనిటి అంటే ఏమిటి? భూస్వాములకు రైతులకు తగాదా వచ్చినా, ఫాక్టరీ కార్మికులకు ఫాక్టరీ యజమానులకు తగాదా వచ్చినా-ఇటువంటివి ఏవి వచ్చినా క్లాస్ వార్ ఫేర్ అవుతుంది. అందుచేత వ్యవసాయ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు కాని ఫ్యాక్టరీ కార్మికులు కాని, ప్రభుత్వోద్యోగస్థులు కాని వీరందరు క్లాసెస్ క్రింద డిఫైన్ అయ్యారు. వారు తమ హక్కుల గురించి పోరాడితే మీరు క్లాస్ హేట్రెడ్ క్రింద క్రియేట్ చేస్తున్నారు అని ఇదివరకు అనేక కోర్టులలో కన్విక్టు అయినారు నేను కూడా అటువంటి యాక్టులో కన్విక్టు అయినాను. అది బ్రిటిష్ ప్రభుత్వం రోజులలో. అందుచేత మన ఫండమెంటల్ రైట్సులో చాలా మార్పు చేయవలసి వచ్చినది. ఆ పరిస్థితులలో రైతు సంఘాలు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడితే నీవు గూండా అన్నారు. 8 సార్లు కాదు 30 సార్లు అయినా కన్విక్టు కావచ్చు. ఫ్యాక్టరీ కార్మికులు, ప్రభుత్వోద్యోగులు, డాక్టర్సు ప్రొఫెసర్సు-వీరందరూ తమ హక్కుల కోసం పోట్లాడుతూ ఉంటే నీవు క్లాస్ వార్ క్రియేట్ చేస్తున్నావు అని వస్తుంది. అందుచేత చాప్టరు 22 అనేది తీసివేయండి లేదా కనీసం ఈ క్లాస్ అనేది అయినా తీసివేయండి ఇప్పుడు హిందూ ముస్లిమ్సు తగాదాలు వస్తున్నాయి, కుల మత తగాదాలు వస్తున్నాయి. దానిని రెచ్చగొట్టేవారిని ఏమి చేయకూడదా అంటే అది మీరు డిఫైన్ చేసేటప్పుడు వస్తుంది. దానిని డిఫైన్ చేయకుండా జనరల్‌గా పెట్టినప్పుడు ఇది చాలా ప్రమాదకరంగా ఉంటుంది కనుక కనీసం అది అయినా చేయాలి. కాబట్టి ఈ రెండవ సవరణకు ఒప్పుకోవాలని కోరుతున్నాను. అది క్లాజు 2 కి. తరువాత గోవిందరావుగారు ఇచ్చిన సవరణ-డిలెట్ ఐటమ్ (డి) సవరణ సరి అయినదే మంత్రిగారు కూడ చెప్పారు, రెండు పర్యాయాలు కన్విక్టు అయితే నే వస్తుందని రెండు పర్యాయాలు ఎట్లా కన్విక్టు అవుతారు. అది కాదు. కనీసం ఇరైనా అంగీకరించండి. మేము 250 మంది ఉన్నాము అయినా మాది బ్రూట్ మెజారిటీ కాదు రేషనల్ మెజారిటీ అని ప్రూవ్ చేసుకోండి. ఉన్న అధికారాలే దుర్వినియోగం చేస్తున్న పోలీసులకు ప్రత్యేకమైన కొత్త అధికారాలు ఇవ్వడం చాల ప్రమాదం. అందు చేత గోవిందరావుగారు పెట్టిన సవరణ అంగీకరించండి. మా సవరణలతో బాటు అది కూడ అంగీకరించండి. తరువాత క్లాజు 2 సబ్ క్లాజు (2) లో "Having once been convicted of an offence under one or more of the following Acts is again convicted...." న్యాయంగా మేము ఇచ్చింది ఏమిటంటే మేము సెక్షన్స 25, 26, 27, 28, 29 ఆరమ్స్ ఏక్టుకి ఇచ్చాము. ఈ సబ్ క్లాజు (2)

అంతా పోవాలి. ప్రజల దృష్టిలో ఏమి అర్థము లేని క్లాజు ఇది ఈ సెక్షన్ జి తప్ప 2ఏ నుంచి 2ఐ వరకు ఆరమ్స్ ఏక్టుతో అన్ని పోవాలి. ఆయుధాలు ఉన్నాయి అని ఉన్నా లేకపోయినా పోలీసువాళ్ళు ఇంటిలో ఆయుధాలు పడవేసి చేయవచ్చు. కత్తి ఉన్న ఆయుధం అవుతుంది. టోయిఫిస్టల్ కూడా ఆయుధం అవుతుంది. టపాకాయలు కూడా ఎక్స్‌ప్లోజివ్స్ క్రింద వస్తాయి ఏదైనా సీరియస్‌గా ఉండేవి ఉన్నా కాకుండేవి. ఎటు ఎల్ ఇవి అన్ని పనికిమాలినవి. గవర్నమెంటు వీటిని ఎందుకు తెచ్చిందో నాకు అర్థము కాదు పదే పదే మంత్రిగారు అంటారు. కేంద్ర ప్రభుత్వం దీనికి పర్మిషన్ ఇచ్చింది అని, సలహా ఇచ్చిందని ఇంటర్వీడియరుకి పర్మిషన్ ఇచ్చిందని అంటున్నారు కేంద్ర ప్రభుత్వం చేసింది, అది జనతా పార్టీ కానివ్వండి, మార్క్సిస్టు పార్టీ కానివ్వండి, మార్క్సిస్టు పార్టీ రాదను కోండి ఏ పార్టీ చేసినా అటువంటి చట్టము తెస్తే అది కాంగ్రెస్ చేసినా ఆ ప్రభుత్వాన్ని మనం తప్పుగా చెప్పాలి తప్ప కేంద్ర ప్రభుత్వం చేసింది కాబట్టి మనం మద్దతివ్వాలి అని చెప్పేదానికి లేదు. దానికి మేము తయారు కావడం లేదు ఆ కారణం మీరు కూడా ఎందుకు తీసుకుంటారు? కావాలి అంటే ఇది కన్‌కరెంటు సబ్జెక్టు అందుచేత కేంద్రమే ఇటువంటి ఏక్టు చేశానికి అంతటికి పాస్ చేసి ఉంటే అప్పుడు జనతా పార్టీ మీదే పడి ఉండేదానికి వీలు ఉండేది. జనతా పార్టీ చెప్పింది కాబట్టి మేము చేస్తున్నాము మీరు దాని క్రింద దాక్కోవడం ఎందుకు? అది జనతా పార్టీయే చేస్తే బాగుండేది కదా! బాగా గట్టిగా విమర్శించడానికి వీలు ఉండేది కూడాను వారు చెప్పారు కాబట్టి మేము చేస్తున్నాము అంటే జనతా పార్టీ చెప్పినది అంతా మీరు చేస్తున్నారా? తరువాత మంత్రిగారు చెప్పింది కూడా కొన్ని విషయాలు నేను వారి దృష్టికి తెస్తున్నాను. 77 లేక 78 అక్టోబరులో చేశారు. డేటు నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు, నేను పుస్తకాలు తెచ్చి ఇప్పుడు రుజువు చేయవలసిన అవసరం లేదు అనుకోండి, కాదు అంటే నేను అంగీకరిస్తాను-బీహారులోను, మహారాష్ట్రలోను మధ్యప్రదేశ్‌లోనూ కూడా ఇవి కొత్త ఏక్టు ఏమి కాదు. ఈ గూండా ఏక్టులు ఇంతకుముందే ఉన్నాయి. ఇంతకు ముందు ఈరాష్ట్రాలలో సంయుక్త కాంగ్రెస్ గవర్నమెంటు ఉన్నప్పుడే ఈ ఏక్టులు అన్ని ఉన్నాయి. అందుచేత కొత్తగా జనతా పార్టీ చెప్పడం కాదు. ఇదివరకు ఉన్న ఏక్టులే ఈ గూండా ఏక్టులు యు.పి.లో ఉన్నాయి. వీటిని అన్నిటిని జనతా పార్టీ రద్దు చేయవలసింది ఎందుకు ఉంచిందో అది వేరే సమస్య. కాబట్టే ప్రజలు అంతా వ్యతిరేకం అయ్యారు అందుచేత జనతా పార్టీ చెప్పిన తరువాత ఏక్టు తెస్తున్నాము అనుకుంటే కాదు అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా తెస్తూ ఉంది అని చెబితే అర్థం ఉంటుంది. [illegible] కాలంలో ఉంది అన్నారు. మనకు నైజాము వరిపాలన ఆదర్శమా? మనం నైజాము ప్రభుత్వానికి సర్టిఫికెట్ ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నామా? అయినా నైజాము ప్రభుత్వంలో కూడా దానిని చాల తేరుగా ఉపయోగించారు. మరి అంత తేరుగా ఉపయోగించేది ఈ స్టేట్యూట్ బుక్ లో ఎందుకు పెట్టడం. అందులో ప్రజా తంత్రం అనుకున్న

తరువాత లేదు. ఇందులో హైదరాబాదు సంస్థానంలో ఉంది కాబట్టి, నైజాము ప్రభుత్వంలో ఉంది కాబట్టి పెట్టడం మంచిది కాదు. ఇటువంటి కన్‌కరెంటు సబ్జక్టు వచ్చినప్పుడు సెంట్రల్ గవర్నమెంటుతో పేచి లేకుండా ముందుగానే మనం బిల్లు సెంట్రల్ గవర్నమెంటుకి పంపుతాము. కేంద్ర ప్రభుత్వం చెప్పింది కాబట్టి చేస్తున్నాము అనడం మంచిది కాదు. ప్రెసిడెంటు ఎసెంటు ఇవ్వకపోతే ఇది చట్టము ఎట్లాగూ కాదు. అందుచేత ఎబండెంటు పిక్చర్ కాపను కిందఎందుకైనా మంచిదని సెంటర్‌కి పంపుతాము. దీనిలో జి వదలి వేస్తే మిగతావి అన్ని తొలగించండి. మిగిలినవి అన్ని పెట్టి కేసెన్ మిగతా వీళ్లులన్నీ అనవసరం. వాటి ప్రకారం గుండాను డిక్లేర్ చేయడం వీలు పడదు. వాటి ప్రకారం వేరే చర్యలు తీసుకోవచ్చు. అవి ప్రజలకు వ్యతిరేకమైనవి. గేంబ్లింగు చట్టం క్రింద ఏమి జరుగుతున్నది మాకు తెలుసు. బాగా డబ్బు ఉన్నవారు క్లబ్బులలో ఆడితే ఏమి చేయరు పోలీసులు వారితో భాగస్వాములై ఉంటారు. గుండాగా ఎవరు వస్తారు? గలాభాలు చేసేవారు వస్తారు. గొలిగూడాలో బస్సు స్టాండులో ఆడుకునేవారు వస్తారు. ఇటువంటి చిన్న నేరాలు చేసేవారు వస్తారు. ఎన్నయిదు చట్టం క్రింద తాగితే శిక్ష. మూడు, నాలుగు సార్లు శిక్ష పడితే గుండా అయిపోతాడు. నిజంగా తాగినా వాడు గుండా అయితే, గుండా కాబట్టి మూసేస్తాము అంటే ఎట్లా? ఆంధ్రప్రదేశ్ శిక్షాటన నిషేధ చట్టం ఉంది చేసుకునేందుకు వృత్తి లేదు. తింటానికి తిండి లేదు. శిక్షం ఎత్తుకుంటాము అంటే రెండు సార్లు శిక్షవేస్తే గుండా అంటాము. పెద్ద పెద్ద నేరాలు చేసేవారి పైకి పోరు. ఈ చిన్న చిన్న వాళ్లను గుండాలని చెప్పి, వీళ్లు ప్రమాదకరమైన వర్గం వారుకాబట్టి, వీళ్లను ఈ చట్టంక్రింద శిక్షిస్తారు. "Having once been convicted of an offence under one or more of the following Acts is again convicted.... రెండో పర్యాయం శిక్ష పడితే గుండా అయిపోతాడు. ఒక పర్యాయం చేస్తే గుండా కాడు. ఇటువంటి చట్టం ఎక్కడైనా ఉంటుందా? శిక్షం ఎత్తుకునే వాళ్ళు. చిన్న చిన్న జూదం ఆడుకునే వాళ్ళు గంజాయి తాగే వాళ్ళు, వీళ్లకు రెండోసారి శిక్ష పడితే గుండా అని ఫిక్సిస్తామంటే ఎలా? ఏమైనా అర్థం ఉందా? చిన్న చిన్న తప్పులను చేసినవారిని గుండాలనడం సరైనదా? క్లాసు వార్ రెచ్చగొట్టేవారిని, అరాచకత్వ తీసుకువచ్చే వారిని గుండా అంటే అర్థం ఉంది కాని, నా ఎమెండుమెంటు ఇంకొంటి ఉంది.

Having once been convicted of an offence under one or more of the following Acts is again Convicted ..

Mr. Speaker:—When amendments to a particular clause have been moved, the members who catch the Speakers eye speak of the clause through the amendments. It does not confer a right on the Member to speak. Yet Members tabling amendments if time permits, get an opportunity to speak in favour of their amendments. There has

been an instance when certain members who could not get an opportunity to speak on their amendments were allowed to submit a written memorandum each in support of their amendments. On August 2nd 1956 during the clause by clause consideration of the States Reorganisation Bill, 1956 a member for want of time could not get an opprtunity to speak on his amendments. He requested the Speaker that he might be allowed to submit a written memorandum. The Speaker agreed to the suggestion and announced in the House that members who could not get an opportunity to speak on their amendments, may send a written memorandum not exceeding two pages containing arguments in support of their amendments. Certain members submitted memoranda which were forwarded to the Ministry of Home Affairs so that the Minister might reply them or take them in to consideration. So, although an amendment is tabled it does not confer a right on the members to speak, yet members tabling amendments do if time permits get an opprtunity to speak in favour of their amendments. Therefore let us save time also.

(శ్రీ) పి. సుందరయ్య:— మన సైము అంతా ఇటువంటి బిల్లు లేకుండా ఉంటే నేవ్ అయ్యేది. ప్రభుత్వానికి కూడా ఉపయోగం లేని బిల్లు. సైము సేవ్ క్వశ్చన్ ఒక అస్పెక్టు. ఎమెండుమెంటు మీద అందరూ .....

Mr. Speaker:— That does not mean that simply becuase an amendment is given it does not confer a right automatically unless time permits. Therefore you think of the time factor also.

(శ్రీ) పి. సుందరయ్య:—ఇంతవరకు జనరల్ డిస్కషన్‌లో కూడా నేను చెప్పిన పాయింట్స్ రాలేదు. There are certain rules and conventions.

Mr. Speaker :—We are certainly following the conventions.

Sri P. Sundarayya :—It boys:

He been found habitually passing indecent remarks to, or teasing women or girls...." ఇది కూడా గుండా అంటే ఎలా? ఇది చాలా చెడ్డ అలవాటు. స్త్రీలకు ఎబ్బెట్టు కలిగించడం, పడిపించడం, అల్లరి చేయడం చాలా తప్పు. అటువంటప్పుడు మన స్త్రీలకు చెంపకొట్టి అరెస్టు చేయడానికి నేర్పాలి. పోలీసు కూడా అటువంటి స్త్రీలకు సహాయం చేయాలి. అంతేకానీ చేటిని కూడా గుండా క్రింద జమకడితే ఎట్లా?

(శ్రీ) పి. జనార్ధనరెడ్డి:— ఇందులో గరల్స్‌ను చేస్తే అని ఉంది, మరి బోయస్‌ను గరల్స్ అల్లరిచేస్తే?

మిస్టర్ స్పీకర్ :—బోయస్‌కు చేస్తే నా? (నవ్వు)

శ్రీ పి. సుందరయ్య :—దీంట్లో ఇలా ఉంది "Has been found habitually in intimidation of law abiding people by acts of violence or by show of force".... ఇటువంటి వాళ్లను ఈ చట్టం క్రింద తీసుకువస్తాము అంటే దానికి ఇప్పుడు ఉన్న చట్టాలు చాలవా? ఆ చట్టాలు అమలుపరుస్తున్నారా? వాళ్లను ఎక్స్‌టర్న్ చేస్తే సరిపోతుందని, కావాలని చెప్పి, ప్రతిపక్షాలను, ప్రజల మధ్య పని చేస్తున్నవారిని బాధించడానికి తప్పితే ప్రజలకు విద్రోహం చేసే వాని మీద ఏమీ లేదు. "To make forcible collection or subscription, or to threaten people for illegal pecuniary gain for himself or for others..." ఇది చాలా బాగుంది. కాని అధికారం, డబ్బు ఉన్న వారు చేసుకోగలరు. బాగారెడ్డి గారికి తెలుసు ఉన్న వాస్తవం. చట్టము వారి పార్టీ చెప్పినట్లు పాస్ చేయడం తప్ప సమాజములో ఉన్న వాస్తవం వారికి తెలుసు "..to cause alaram, danger, or harm to persons or property.." వీటిలో కన్‌విక్షన్ అని లేదు ఈ ఎక్స్‌పటేషన్ క్రింద వచ్చినా హాబిచ్యుయల్స్ అనేవి సబ్ క్లాజ్‌స్ 3, 4, 5 లో ఉన్నాయి. ఈ మూడింటిలో హాబిచ్యుయల్ అంటే ఏమిటి, కన్‌విక్షన్ కాదు, కమిటెడ్ అఫెన్స్. కమిటెడ్ ఆఫెన్స్ అంటే ఇందాక మనము చర్చించాము. ఏమిటి అంటే పోలీసు స్టేషన్‌లో రిజిస్టరులోకి మూడు పర్యాయములు వేరుఎక్కితేచాలు అందుచేత The Minister in-charge has said it. If he has been found not less than on three occasions to have committed the offence or acts, as the case may be....అట్టిని అంటే ఇవి అన్నీ సస్పెక్టెడ్ స్లిప్ డబ్బు కోసం బెదిరించి కన్‌విక్షన్ లేకుండా, పోలీసు ఇన్ఫర్‌మేషన్ లేకుండా కోర్టుల తగాదా, యఫ్ ఐఆర్ పెట్టినంత మాత్రాన ఇందాక మంత్రిగారు చెప్పారు. ఇవి అన్నీ ఉన్నాయి. అందుచేత ఈ క్లాజుకు సంబంధించినంత వరకు ఇది. ఆ తరువాత "Officer in-charge of the Police station not less than Sub-Inspector...." అన్నప్పుడు బిల్ చేసేటప్పుడు యస్ ఐ ఈ ఆర్డరు ప్రకారం చేయకపోతే చేసేదానికి కంపెన్సేషన్ చెప్పి వదిలే క్లాజులు ఉన్నాయి. ఆ రకంగా పోలీసులు గూండాగా డిక్లేర్ చేసి పంపించే అవకాశము ఇచ్చి— ట్రిబ్యునల్స్ అంటే అప్పాయింటెడ్ బై ది గవర్నమెంటు — ట్రిబ్యునల్స్ అవసరం ఏమిటి ట్రిబ్యునల్ అన్నప్పుడు హైకోర్టు కాకుండా లేక జడ్జి అంటే ఈ క్లాజులో లేదు. 'Tribunal' means the tribunal appointed by the Government. .... Any three officers or any three police officers can form a tribunal. Where is the definition of tribunal here? దీనికి ఇచ్చిన అమెండుమెంటు ట్రిబ్యునల్ అన్నప్పుడు ఈ పవర్స్ డిస్ట్రిక్టు మేజస్ట్రేటుకు, పోలీసుకమిషనరకు కాకుండా అవసరం అనుకుంటే సెషన్సు జడ్జి కాని ఎడిషనల్ సెషన్సు జడ్జి కాని డిక్లేర్ చేయవచ్చు మన దురదృష్టవశాత్తు

ఈ బిల్లును పాస్ చేస్తే అపీలు హైకోర్టుకు కూడా ఉండాలి. అపీలు మీద వెళ్లే దానికి జనరల్ క్లాజులు మీద పోవాలి.

Mr. Speaker: —Acts are there.

(శ్రీ) పి సుందరయ్య:—రిట్ పొజిషన్‌కి పోవాలి అందుచేత ఇటువంటి దాని వల్ల పెద్ద ప్రమాదం ఉంది. ఈ అధికారాలు దుర్వినియోగం అవుతాయి. పోలీసులు గాని, వారి వెనకాల ఉన్న మంత్రులు కాని ప్రభుత్వం కాని దుర్వినియోగం చేస్తున్నప్పుడు ఈ అధికారాలు ఎందుకు వారికి ఇవ్వడం? అసలు అధికారాలు ఎందుకు ఇవ్వాలి ఇవి కఠిన కట్టి ప్రతిపక్షాల మీదే పడికి వస్తాయి తప్ప.....మొన్న హైదరాబాదులో సున్నితమైన సంఘటనలు జరిగాయి. (శ్రీ) ఒవైసీ గారు... తప్పులు ఎవరివని నేను కోరడం లేదు. గూండాలు కావాలని ఎవరూ చేయరు. గత ఐదారేళ్ళ సంవత్సరాలుగా నిత్యకృత్యములు. కాదు 30 పర్యాయములు ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు తాత్కాలికంగా అయినా ఆర్డినెన్సు ఉన్నప్పుడు చేయలేదు. చేయకుండా మేము ఆర్డినెన్సు చేశాము అంటే ఎవరి మీద దీనిని ఉపయోగించడానికి? అందుచేత గవర్నమెంటు తీసుకున్న వైఖరి — నిజంగా గూండాల కోసమా, మనకందరికీ తెలుసు. ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్ల కోసం పెంచిన పహిల్వానులు కూడా సంఘముగా ఏర్పడి రాజకీయ పార్టీలలో కలసి పోతున్నారు ఇందులో అధికార పార్టీలో మొదలు పెడితే వారు గూండాలు కాదు, రాజకీయ నాయకులుగా అయిపోతున్నారు. వారిని జైలుకు పంపించే దానికి ఈ క్లాజు మీద మా సవరణలు ఉన్నాయి. బిల్లు బిల్లంతా తీసేసుకోవడం మంచిది. లేదంటే అందులో ఎంత తగ్గించినట్లయితే అంత ప్రమాదం తగ్గుతుంది? కాస్తయినా ప్రమాదం తగ్గుతుంది

(శ్రీ) కె. గోపిరాజు:—నా అమెండుమెంటు 2 ఇ లో "....so desperate and dangerous as to render his being at large in a particular area hazardous or nuisance to the community" అనేటటువంటిది తొలగించమని. నేను చెప్పేది ఏమంటే హాబిట్యుయల్ అఫెండర్సు కింద న్యాయముగా కాకుండా ఆక్టు ప్రకారం అణచదలచుకుంటే ఆరాచకాన్ని అణచడానికి ప్రభుత్వానికి ఇప్పుడు ఏమీ ఆటంకము లేదు. బిల్లు ఏదో విధంగా తీసుకు వచ్చినా దీనిని హాబిట్యుయల్ అఫెండర్సు మైనపెట్టాలనే ఉద్దేశముతో పెడితే ఫరవాలేదు. కానీ [illegible] నిర్ణయించాలి. It is a very thin line, sir, ఒక ఉదాహరణ మీ దృష్టికి తెస్తున్నాను. 05-10-79 న ఆర్డినెన్సు ప్రొమల్గేట్ అయిన ఒక ఘారం లోపల నెల్లూరు కోర్టులో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఒక కార్మిక నాయకుడు, ఒక కార్పొరేటర్, 30 సంవత్సరాల నుంచి ప్రజల్లో పనిచేస్తున్న బి. రామకోటయ్యగారిని స్పెషలింగు మిల్లులో ఏదో ఒక స్ట్రయిక్ జరుగుతూ ఉంటే ఆయన స్ట్రయిక్‌లో

పాల్గొంటున్నాడనే దృష్టి తీసుకువెళ్ళి, ఆయనను కొట్టి, అరెస్టుచేసి జైల్లో పెడితే ఆయన హంగర్ స్ట్రయిక్ చేసిన తరువాత ఇతర రాజకీయ పార్టీలు అన్నీ ఇంటర్ ఫియర్ అయిన తరువాత అతనిని విడిచి పెట్టడం జరిగింది. ఈ రకంగా జరగడానికి అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. ఇది చాలా అన్యాయం. ఈ రకంగా మనం ఎక్కువ అధికారాలు ఇస్తే ఇలా జరిగే సావకాశం ఉందని మనవి చేస్తున్నాను.

తరువాత నా అమెండుమెంటు లేకపోయినా 5 బి "to make forcible collection or subscription, or to threaten people for illegal pecuniary gain for himself or for others" పెట్టారు. ఇది మరి ప్రభుత్వం బహుశా సీరియస్‌గా ఆలోచించకుండా ఊరికే పెట్టారేమో నాకు తెలియదు. మన రాజ్యంలో ఇది పెట్టడం — ఇతరుల గురించి కాకపోయినా ప్రభుత్వం పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దీనిని మినహాయించడం చాలా మంచిది.

Sri M. Venkaiah Naidu:—I am not speaking on Bill. I spoke in the morning also ఈ బిల్లు డ్రాఫ్టు చేసినవారు ఎవరో వారి ఉద్దేశం ఏమిటో గాని బాగారెడ్డిగారి ఉద్దేశం ఇంకొక రకంగా ఉంది. బిల్లు డ్రాఫ్టు చేసిన వారి ఉద్దేశం ఇంకొక రకంగా వుంది ఒరిజనల్‌గా దీనిని సి. యమ్ గారు పైలట్ చేయవలసిఉంది. ఆయన ఉండి ఉంటే మన ఐడియాస్ మనం అడిగి ఉంటే వారు చెప్పి ఉండేవారు. ఈయన ఏమో చాలా పెద్ద మనిషి తరహాగా అలాగ ఏమీ లేదు అని సుందరయ్యగారి కోసం, వెంకయ్యనాయుడిగారి కోసం కాదు అని తేలికగా చెప్పేస్తున్నారు. చాలా సులభంగా చెప్పేస్తున్నారు. ఇంచాక మీరు చూసే ఉంటారు. వారు సమాధానం చెప్పినప్పుడు రెండు మూడు సార్లు సెక్షన్ 2 సబ్ క్లాజు 2 వారు చాలా స్ట్రెస్ చేసి చెప్పారు. We have opposed tooth and nail the original Bill itself ఈ క్లాజు 2లో ఏ నుంచి యల్ వరకు చెప్పినటువంటి ఆక్టస్ క్రింద శిక్ష పడి ఉంటే వారు మరల అదే పొరపాటు చేస్తే శిక్ష పడితే వారిని గూండా ఆక్టు క్రింద బుక్ చేస్తాము అన్నారు. అది ఒక రకం. ఇది ఒక కాన్‌స్టిట్యూషన్ పాయింట్ ఆఫ్ వ్యూలో ఆల్‌టార్‌వైర్స్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ క్రింద ఆర్టికల్ 20లో సబ్ క్లాజు 2 క్రింద no persons sould be punished for the same offence twice అవుతుంది. ఆ ప్రకరణం క్రింద దీనిని సుప్రీమ్ కోర్టు తప్పనిసరిగా కొట్టేస్తుందని నాకు నమ్మకం ఉంది నేను హావుస్‌కి అప్పీలు చేస్తున్నది ఏమిటంటే సబ్ క్లాజు 8లో ".....has been found habitually passing indecent remarks to, or teasing women or girls, or has been found habitual in intimidation of law abiding people by acts of violence or is habitiated to commit affray or breach of peace, riot.. ఇక్కడ ఈ(ఎ)(బి)(సి) ఈ మూడు ఏవైతే ఉన్నాయో అవి పరిశీలించి పోలీసు డిపార్టుమెంటులో ఉండే వాళ్ళు పరిజా ఉద్యమాలను అణచివేయడం కోసరం పెట్టారని అనుకుంటున్నాను. అందువల్ల ప్రభుత్వం దాని ఎక్స్‌ప్లనేషన్ స్పష్టంగా చెప్పాలి.

The Act says:—

"The word Habitual or Habituated" wherever used in relation to a person in this clause means a person, who during a period within six months immediately preceding the commencement of an action under section 3, has been found on not less than three occasions to have committed the offences or acts, as the case may be, referred to in sub-clauses(1)to (v) of this clause.

What is the Act? Again the Act according b(i), is the Registration of the crime in the Police record.

మిష్టర్ స్పీకర్ :—సెక్యూరిటీ పోలీసింగ్స్‌లో కూడా సి ఆర్.పి.సి లో ఒక నాలుగైదు ఇన్సిడెంట్స్ తరువాత సెక్యూరిటీ పోలీసింగ్స్ లాంచ్ చేస్తారు. అక్కడ కన్విక్షన్‌కు రావలసిన అవసరంలేదు. ఎవరైనా వచ్చి వారిమీద ఐదు, ఆరు సార్లు రిపోర్టు చేయడంలో, అది చేయ డి. ఇది చేయండి అని చెప్పడంలో సి.ఆర్.పి సి. లో సెక్యూరిటీ పోలీసింగ్స్ ఉన్నాయి.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు: —అది వేరే అనుకోండి. ఆ విధంగా అలవాటు పడిన వాళ్ళను కాస్త తిట్టి, బాధపెట్టి, వాళ్ళను అర్థం చేసుకోనడానికి 107 పోలీసింగ్స్ పెట్టబడినాయి. ఇక్కడ అట్లాకాదు, ఇక్కడ ఇలా రెండు మూడు జరిగితే (You are externing them in the name of Goondas, and in the explanation (F) and(ii) Government means the State Government and Tribunal appointed by the Government. Who is passing the orders? It is the District Magistrate. who is the District Magistrate? It is again the Government, who is sitting in the judgment?

Mr. Speaker:—The District Judge is appointed by Govt,.....

Sri M Venkaiah Naidu:—High Court is not part and parcel of the Executive. But of course in consultation with the Government...

Mr. Speaker:—May be, there is no reference that they should consult the High Court.....

Sri M. Venkaiah Naidu:—Sir, Tribunal is directly appointed by the Government. There is no reference that they should consult..... ఈ క్లాజులో రిఫరెన్స్ లేదు కాబట్టి 2లో ఉండే సబ్ క్లాజెస్ 3 అండ్ 4(ఎ) (బి) (సి), వీటిలో కొంత కన్ఫ్యూజన్ [illegible] నేను మంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే ఈ క్లాజ్ పరిశీలన మళ్ళీ వాయిదా వేసి ఆ బిల్లు, ఎవరైతే డ్రాఫ్టు చేసారో, లేకపోతే ప్రభుత్వంలో ఉండేటటువంటి లెజిస్లేటివ్ ఏమిటో వారి అభిప్రాయం తీసుకోవాలి. స్పీకర్ గారు కూడా రూల్ 114 అప్లయి చేయాలి. తమరు

లాయరు కాబట్టి, తమకు ప్రొవిజన్స్ అర్థం అయినాయి. కాబట్టి ప్రతిపక్షం యొక్క ప్రజలయొక్క అభిప్రాయం తమరు గుర్తించాలి In Rule 114, If he Speaker thinks fit, he can postpone the consideration of the clause అని ఉంది. రూల్ 114 లోఇచ్చారు. అందువల్లఒకరు పవర్ ను ఉపయోగించి. మళ్ళీ వాళ్ళు కన్సల్ట్ చేసుకొనడానికి అవకాశం ఇచ్చేట్లుగా కనీసం ఈ క్లాజ్ యొక్క కన్సిడరేషన్ అయినా పోస్ట్‌పోన్ చేయమని మనవి చేస్తున్నాను.

(శ్రీ సిహెచ్. శ్యామలరావు:— అధ్యక్షా. నాకు చెంగారెడ్డిగారికి ఒక ఉమ్మడి ధర్మ సందేహం వచ్చింది. ఈ గూండా అనే పదం భారతీయ భాషలకు చెందిందా లేక ప్రపంచ భాషలోంచి వచ్చిందా? ఇక ఈ గూండా అనేది స్త్రీ లింగమా, పుంలింగమా? అది ఆడ గూండాలకు వర్తిస్తుందా? ఆడ వాళ్లలో గూండాలు ఉన్నారా లేదా? మగవాళ్లకు ఈగూండా చట్టం వర్తిస్తుందా లేదా అనే ధర్మ సందేహం మాకు వచ్చింది.

మిస్టర్ స్పీకర్:— మహా తెలుగు పండితుణ్ణి ఎవరైనా అడగాలండీ.

(శ్రీ పి. జనార్దనరెడ్డి:—ఇప్పుడు ఏవి ఓటింగ్‌కు పెడుతున్నాయి?

Mr. Speaker:—Now, I am putting the clauses to vote. అమెండ్‌మెంట్ ఇచ్చిన క్లాజులకు మాత్రమే పెడుతున్నాను. ముందు ఈ ఎమెండ్‌మెంట్స్ ఓటు చేయాలి. తర్వాత క్లాజ్ నెం. 2 పాస్ కావాలి.

(శ్రీ పి జనార్దన్ రెడ్డి:—నేను 8 ఎమెండ్‌మెంట్స్ ఇచ్చాను.

మిస్టర్ స్పీకర్ :—అవి తరువాత వస్తాయి.

(శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—ఇందులో గవర్నమెంటు అనుసరించిన టాక్టికల్ లైన్ చాలా ఆర్బిట్రరీగావుంది, సుందరయ్యగారు చెప్పినదానిని రిపీట్ చేసే ఉద్దేశం కాదు. కనీసం కొన్ని యాక్ట్సు ఎనన్సియేట్ చేసినప్పుడు ఆ యాక్టులో వారు చెప్పినని అనవసరంగా అందులో పెట్టుకోవడం, జనరల్‌గా ఆ యాక్టు కిందఇంతవరకు ఒకసారైనా అఫెన్స్ కమిట్ చేసినవాడు రెండవసారి కమిట్ చేస్తే అని ఉంది. ఒక ఆధారం ఉంది. తరువాత సబ్ క్లాజ్ 3, 4 అండ్ 5 కిందమరి 1, 2, 3 (ఎ) (బి) (సి) క్రింద అని పెట్టడం చాలా అమ్మిబిన్. సబ్-ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు దయాదాక్షిణ్యాలపైన వదలిపెట్టారు. క్వేర్డ్ యూనియన్ వాళ్లు కలెక్టు చేస్తారు ఫ్యాక్టరీ గేటువద్ద చందాలు, సభ్యత్వ రుసుము. దానిని కూడా మీరు ఏమనవచ్చు. "for your pecuniary personal interest, you are collecting the money" అని చెప్పి వాళ్లను అందులో రిజిస్టరు చేయవచ్చు Because alarm, danger or harm to person or property, ఏమిటి దానికి హామీ? అయిన వచ్చి నేను మూడు సార్లు చూశాను ఐ హావ్ సీన్ దిస్ న్యూస్, హి ఈజ్ వెరీ వాంపుల్ అని మూడు నెలలో వందసార్లు నోట్ చేసుకున్నట్లయితే నాలుగవ నెలలో గూండాల కిందపట్టుకో

వచ్చు. most undemocratic, అనే విషయాన్ని కాబట్టి trait, high-handedness మరొకసారి మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ క్లాజ్‌ను తీసివేస్తే అయినా కనీసం అందులో అన్యాయం తగ్గుతుంది.

మిస్టర్ స్పీకర్:—సుందరయ్యగారు Shall I put all the clauses to vote one and the same time?

(శ్రీ) యం. బాగారెడ్డి:—అధ్యక్షా, పెద్దలు సుందరయ్యగారు వారి అనుభవంతో—కేసు ఎట్లా ఉన్నా కూడా చాలా ఎఫెక్టివ్‌గా ఆర్గ్యూ చేసారు. వారు చెప్పిన ప్రకారంగా ఇది ఏదో నల్లమందు, సారా తీసుకున్న వాడికేకాదు. వాళ్లతోకూడా నల్ల మందు సారా వ్యాపారం చేసే వాళ్లూ, లక్షలు సంపాదించే వారు, బ్లాక్ మార్కెటర్స్ అందరుకూడా దీనిలో ఉన్నారు. సుందరయ్యగారు మూవ్ చేసిన ఎమెండ్‌మెంట్‌నైనా యాక్సెప్ట్ చేయమన్నారు. దానికి యాక్సెప్టు చేస్తున్నాం క్లాజ్ 2 లో "or is so desperate and dangerous as to render his being at large in a particular area hazardous or nuisance to the community', వరకు డిలీట్ చేస్తున్నాను. వాళ్ల ఎమెండ్‌మెంట్ నేను యాక్సెప్ట్ చేస్తున్నాను. రెండవది ఏమిటంటే గూండా పోలీసులు అనుకున్నంత మాత్రాన కాదు, క్లాజ్ 3 లో దాని డిఫినిషన్స్, కమిషన్ దానిని వేరిఫై చేయవలసివస్తుంది. అధ్యక్షా, మీరు చూడండి that any person who is goonda and that his movements or acts in the district or any part there of are causing or are calculated to cause alarm' danger or harm to persons or property or that there are reasonable grounds for believing that he is engaged or about to enage in the district or any part thereof in the commission or abetment, of any offence or act specified in sub-clauses (i) to (v) of clause (e) of section 2 and పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ అన్నంత మాత్రాన కాదు. కమిషన్ గాని, డిస్ట్రిక్టు మెజిస్ట్రేట్‌గాని దానికి కన్విన్స్ కావాలి. దానికి ఈ కారణాలు ఉన్నాయి. "that witnesses are not willing to com forward to give evidence against him by reason of apprehension on their part as regards the safety or their person or property, ఇవన్నీ ఉంటేనే ఆ గూండా అనేదానికి అవుతుంది. పెద్దలు సుందరయ్యగారు కనీసం గోవిందరావుగారి అమెండ్‌మెంట్ అయినా ఒప్పుకొమ్మన్నారు. మేము ఒప్పుకొంటున్నాము. మిగతా అమెండ్‌మెంట్స్ విత్‌డ్రా చేయమని కోరుతున్నాను.

(శ్రీ) పి. సుందరయ్య:—బిక్షగాళ్లుకూడా గూండాలని చెబుతారా? మీ కన్విక్షన్ ఆ యాక్టులో ప్రొటెక్టివ్‌వాళ్లకు కాదు, ప్రొటెక్ట్ చేసేవాళ్లకు అన్నారు బాగానే ఉంది. అదే రకంగా నల్లమందు తీసుకొనేవాళ్లకుకాదు. అమ్మేవాళ్లకు అన్నారు. ఆచరణలో అట్లా జరగదనుకోండి. అది వదలివేయండి. ఇక ప్రివెన్షన్ ఆఫ్ బెగ్గింగ్ యాక్టు వుంది. ఇక బిక్షగాళ్లనుకూడ గూండాలని చెబితే ఈ ఊళ్లో బిక్షమెత్తుకోవద్దు. ప్రక్క ఊళ్లో ఎత్తుకోవాలనే కదా అర్థం.

(శ్రీ) యం. బాగారెడ్డి:—విహుగాళ్లని కాదు. చ ండడానికి శారీరకంగా బాగా ఉండ చానిలో ఇన్‌కం బాగావుందని చెప్పి ఒక పొర్తి ప్రెషన్‌గా చేసుకొన్న వాళ్లు ఎవరైనా ఉంటే అది వర్తిస్తుంది.

(శ్రీ) పి. జనార్దన్‌రెడ్డి:—బాలికలను టీచ్ చేసిందికూడా కన్విక్షన్ లేకపోయినా కూడా చూడడానికి. . . .

(శ్రీ) యం బాగారెడ్డి:—అధ్యక్షా, గోవింద రావుగారిది వేరే పెట్టండి.

Mr. Speaker : —The question is :

"In sub-clause (e) (i) of clause 2 delete the words" or Chapter XXII".

"In sub-clause (e) (i) of clause 2 after the words "or Chapter XXII" insert the words "except section 5050".

"Delete item (g) in sub-clause (e) (ii) of clause 2"
Delete sub-clause (iv) of clause 2.
Delete the explanation in sub-clause (v) (c) of clause 2.
Add the following at the end of the explanation in sub-clause (v) of clause 2

"excluding (g) in sub-clause (ii) and the sub-clause (iv) of clause 2: respectively."

Add the following at the end of sub-clause (v) (i) of clause 2. "consisting of working judge not less than the rank of a District Sessions Judge."

Sri M. Omkar and Sri P. Janardhan Reddy pressed for Division. The House divided thus :

Ayes .. 18 .. Noes .. 43 and

Neutrals nil.

The Amendments were lost.

Mr. Speaker : —Now I put Amendment No. 3 to vote, as the Minister has accepted the same.

The Question is : —

"In Sub-clause (e) (i) of clause 2 delete the words 'or is so disperat to the community'

The Miotion was adopted and the amendment was carried.

Mr. Speaker : -Now the question is:

That Clause 2 as amended do stand part of the Bill.

(Sri M. Omkar pressed for division)

The House divided thus : —

Ayes	..	44
Noes	..	19
Neutras	:	nil.

The Motion was adopted and Clause 2 as amended was added to the Bill.

CLAUSE : 3

Sri P. Sundaraiah : —Sir, I move : -

"delete sub–clause (1) (c) of clause 3.

"In sub-clause '(1) (c) of clause 3 for the words "Commissioner or District Manager "substitute the words "The District Sessions Judge or the Additional District Sessions Judge."

In sub-clause (2) of clause 3 delete the following : —

Unless for reasons——or delay.

In sub-clause (3) of clause 3 for the words "The Commissioner or the District Magistrate" substitute the words "The Session Judge or the Additional Sessions Judge."

In sub–clause (3) (a) of clause 3 for the word "six months" substitute the words "three months."

Delete sub-clause (3) (b) (ii) of clause 3.

In sub-clause (3) (b) (ii) of clause 3 for the word "article" substitute the word "Weapon".

In sub clause (3) (b) (iii) of clause 3 for the words "six months" substitute the word "three months."

* * * *

Add the following at the end of sub-clause (3) of clause 3 "provided that the person so extended shall be provided with sufficient allowance by the Government for the maintenance of himself and his family if the income of his family is less than Rs. 1.000 per month."

Sri P. Janardhana Reddy:—Sir, I move:

"In sub-clause (3) of clause 3 for the words "Commissioner or the District Magistrate," substitute the words "Judicial Magistrate not less than the rank of Sessions Judge"

Mr. Speaker: —Amendments moved.

(శ్రీ పి. సుందరయ్య:—ఎవరు గూండా అని డిక్లేర్ చేయడానికి అవకాశాలు ఉన్నాయి అనే దానిని గురించి వస్తుంది. 3వ సవరణ "that witnesses are not willing to come forward to give evidence against him by reason of apprehension on their part as regards the safety of their person or property; the Commissioner or the District Magistrate shall by notice in writing inform him of the general nature of the material allegations against him in respect of clauses (a) (b) and (c) and give him a reasonable opportunity of tendering an explanation regarding them. సాక్ష్యం లేదు అనే నెపంతో, covers the whole thing అని చేస్తారు. పోలీసు కమిషనర్ గాని డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ గాని రెవెన్యూ డివిజనల్ మేజిస్ట్రేట్ గాని ఎవరికి అధికారం యివ్వకూడదు, జుడిషియరీకి యివ్వాలి అనేది మా పాయింట్. సబ్ యిన్‌స్పెక్టర్, హెడ్ కాన్‌స్టెబుల్, సర్కిల్ యిన్‌స్పెక్టర్‌కు యివ్వడం లేదు పోలీస్ కమీషనర్‌కు పెట్టుకున్నారు. ఎందుకు పెట్టుకున్నారు? కోర్ట్ చేయాలి తప్ప nor the Police Commissioner or the I.G.,- "that any person is a goonda and that his movements or acts in the district or any part thereof are causing or are calculated to cause alarm, danger or harm to person or property or that there are reasonable grounds for believing that he is engaged or about to engage in the district or any part thereof in the commission or abetment of any office or act specified in sub-clauses (i) to (v) of clause (e) of Sec.2. . . . బాలికలను కన్నుగొట్టాడు అని, మీటింగ్ పెట్టాడు అని పోలీసు ఆఫీసరుకు తెలిస్తే క్లాజ్ 3 సబ్ క్లాజ్ సి యివన్ని వస్తుంది. టిబ్యునల్ నుంచి రిట్ పెటిషన్‌కు పోవచ్చు. కోర్టులో ఎందుకు కేసు పెట్టలేదు. సాక్ష్యం లేకుండా చేస్తున్నాడు. ఎంత పవర్ ఫుల్‌గా ఉన్నాడు అని, ఇంత పెద్ద యంత్రాంగం వున్నది. పోలీసు వున్నది ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ వున్నది. సాక్ష్యం రానియ్యలేదు సాక్షులు అవసరం లేదు, పోలీసు ఆఫీసర్ చెప్పారు, చేసేదే అంతే దానుణంగా వున్నది. కోర్టుకు వెళ్ళి ఎందుకు కేసు పెట్టలేదు, కన్‌విక్ట్ చేయలేదు అంటే సాక్ష్యం రానీయకుండా చేస్తున్నారు కాబట్టి ఆ ప్రొసీడింగ్స్ తీసుకున్నాము అనేది అన్యాయం ఈ క్లాజ్ తీసివేస్తూ గూండా అనేది కోర్ట్ డిక్లేర్ చేయాలిగాని పోలీసు ఆఫీసర్ కాదు. ఒకవేళ చేసినప్పటికి దానికి అప్పీల్ కూడ ఉండాలి హైకోర్టుకు, గూండా అని చెప్పిన తరువాత పోలీసు కక్షతో చేస్తున్నారు అని చెప్పుకొనేదానికి అవకాశం ఎక్కడ వున్నది? కోర్టు అడిగితే సాక్ష్యం రానీయకుండా చేస్తున్నారు అంటారు.

ఇంత పెద్ద యంత్రాంగం పెట్టుకొని సాక్ష్యం రానీయడం లేదు గూండా అని అంటే—ఇప్పటికే పోలీసు అందుబాటులో ఉండడం లేదు. ప్రతి మంత్రి కూడ చెపుతారు. మా యింటిలో దొంగతనం జరిగితే పోలీసుకు చెబితే దిక్కు లేదని. పెద్ద పెద్ద ఆఫీసర్స్ యిళ్ళలోపడినా దిక్కు లేదు. జడ్జి గంగాధరరావుగారు ఒక సారి పోలీసు సెమినార్ జరిగినప్పుడుమాట్లాడుతూ నా యింటిలో దొంగతనం జరిగి నగలు పోయినాయి. చెబితే ఎవరూ పట్టించుకోలేదు. రెండుసార్లు చెప్పిన వట్టుకోరు. జడ్జిని నాయింటిలో జరిగితే కూడ పట్టించుకోలేదు అంటే అట్లనాఅని రిజిష్టర్ చేసుకొనివెతికి లేదు అని చెప్పారు. వారికె యింకా అధికారం యిస్తే సక్రమంగా జరుగుతుంది అని అంటే అభ్యంతరం లేదు. ఇది చాల దారుణం ఎవరిని సాక్ష్యం యివ్వకుండా బెదిరిస్తున్నారు కాబట్టి గూండా అని అంటే పోలీసుకు స్వేచ్ఛ నిచ్చి యిష్టం వచ్చినట్లు చేసుకోమనడం. తప్ప యిది చాల అన్యాయం. 'ఇది తీసివేయమని అంటున్నాను. సాక్ష్యం లేదు అనే నెపంతో గూండా అని చెప్పడం న్యాయం కాదు.

In sub-clause' (1) (c) clause 3 for the words Commissioner or District Magistrate' substitute the words "the District Sessions Judge or the Additional District Sessions Judge ఇందులో 'కమిషనర్ ఆర్ డిస్ట్రిక్టు మాజిస్ట్రేట్' అన్నారు. అలా గాకుండా 'డిస్ట్రిక్టు సెషన్స్ జడ్జి ఆర్ డిస్ట్రిక్టు సెషన్స్ జడ్జి' అని వుండాలని సూచిస్తున్నాను. ఇంతకుముందు గోవిందరావుగారిది అంగీకరించినట్లుగానే దీనిని కూడా ఒప్పుకోవ సిందగా కోరుతున్నాను. ఈ అధికారం పోలీసు నుండి తీసివెయ్యాలని చెబుతున్నాను. "In sub-clause (2) of clause 3 delete the following:—

'Unless for reasons.....or delay'. అధ్యక్షా ఇది మహాదారుణం, నేను కాన్సిల్ పెట్టుకోవచ్చునని, అవసరమైతే సాక్ష్యం పెట్టుకోవచ్చునని. దీనికి సంబంధించి నార్మల్‌గా నాకు వుండే రైటు వాకు వుంటే ఎడమచేత్తో యిచ్చి కుడిచేత్తో తీసివేసినట్లుగా—యీ విధంగా యిందులో పెట్టడం చాలా దారుణం. యిది కావాలని చెయ్యడానికి వారికి ఎంతో ఉపయోగ పడుతుంది. మొసటి ఏడు లైన్సులో చెప్పి, యిచ్చినది తరువాత చివరి మూడు లైన్సులో తీసివేయడం సరికాదు. అందువలన, యీ అధికారం కొనసాగుతు వుండాలి? కోర్టులో అతను డాక్యుమెంట్సు ప్రొడ్యూస్ చెయ్యడానికి పిల్లేదనడం న్యాయం కాదు. కన్సిస్టం యీ మాటలయినా తీసివెయ్యమని నా సవరణ. "In sub-clause (3) of clause 3, for the words. "The Commissioner, the District Magistrate" substitute the words "The Sessions Judge or the Additional Sessions Judge. మరొక సారి మనవిజేస్తున్నాను.-యీ అధికారం పోలీసుకు వుండకూడదు. కోర్టుకు వుండాలి. In sub-clause (3) (a) of clause for the words (six months

substitute the words three months." ఆరు నెలలకు బదులు దీనిని మూడు నెలలు చెయ్యాలి. "Delete sub-clause (3) (b) (ii) of clause 3

In sub-clause (3) (b) (ii) of clause 3 for the word (article) substitute the word (weapon)."

ఎక్‌స్టర్న్ చేసిన తరువాత పోలీసు స్టేషన్‌కు రోజూ నాలుగు సార్లువచ్చి కనబడాలి అందువలన మాకు కంట్రోలు వుంటుంది, అని అంటే అన్యాయమేననుకోండి, సరే. కాని ఆర్టికల్ అని యిందులో వ డడం మాత్రం న్యాయం కాదు, పుస్తకాలు మొదలయినవి కూడా తీసుకువెళ్లడానికి వీలులేదనే విధంగా వస్తుంది. ఇ కా చేసిన యినాసరే యీ ఆర్టికల్ అని చెప్పి బ్యాన్ చేస్తే అవకాశముంది. కాబట్టి వెపన్ అని పెట్టడం అవసరం వెపన్ అని పెడితే అది రెస్ట్రిక్ట్ అవుతుంది ఉద్దేశం కూడా నెరవేరుతుంది. జైల్సులో పుస్తకాలు, ఇతరాత్రా వాటి విషయంలో పరిస్థితి ఏవిధంగా వుందో మీకు తెలుసు.బయట చదువుకోవచ్చు, లోపలమాత్రం చదుకోకూడదు అనడం న్యాయం కాదు. దీనివలన ఎక్‌స్టర్న్ చెయ్యడమే గాక, పుస్తకాలు గానిమరేమీగాని ముట్టుకోకూడదనే ఎధంగా చేస్తారు.అందువలన దీనిస్పెసిఫిక్‌గా వెపన్ అని మార్చాలని నా సవరణ. అందువలన ఆయుధాలు తీసుకుని బెదిరించ కుండా వుండే అవకాశముంటుంది.

"In sub clasue (3) (b) (iii) of clasue 3 for the words 'six months substitnte the word three months. ఇందులో కూడా ఆరు నెలలకు బదులు మూడు నెలలుగా మార్చమని నా సవరణ.

Add the following at the end of sub clasue (3) of clasue 3-
Provided that the person so externed shall be provided with sufficient allowance by the Government for the maintenance himself and his family if the income of his family is less than Rs. 1,000/- p. m. ఎక్‌స్టర్న్ చేసిన తరువాత వాడు ఎట్లా బతకాలి? అంతకుముందు అతను చేస్తూ వున్న వ్యాపారమో, మరొకటో అతను కోల్పోతాడు, కొత్త చోటెంటనే ఏదయినా ఏర్పాటు చేసుకుని బతికే అవకాశం వుండదు. ఇవ్వరికి, దొంగతనం చేసి బతుకు అనే విధంగా యిది తయారవుతుంది. అందులో పోలీసులకు కూడా భాగమిచ్చి ఆ పనుల ద్వారా బతకాలా? అందుచేత యిది ఆపాలంటే కొంత జీవన భృతి యివ్వడం మంచిది. వెయ్యి రూపాయలంటే వెయ్యి రూపాయిలని కాదు, నాలుగు వందలో ఎంతో కొంత నిర్ణయించి ఆ మూడునెలలు పాటు బతకడానికి వీలుకల్పించాలి.

Sri P. Janardhan Reddy:—My amendment reads; In sub-clasue (3) of clasue 3 for the words Commissioner or the District Magistrate substitute the words Judicial Magistrate not less than the rank of Sessions Judge.

(శ్రీ పి. జనార్దనరెడ్డి — అధ్యక్షుమయ్యా, సివిలైజ్డ్ అనిపించుకునే ఏ ప్రభుత్వమూ కూడా చెయ్యికూడని బిల్లు యిది. ఈబిల్లు వలన ఇంక దేశంలో పౌరులనే వారెవరూ వుండరు. జంతువులే నివసించడానికి అవకాశముంటుంది. ఈ బిల్ పాస్ అయితే, యిటువంటి పరిస్థితి ఏర్పడుతుందని మనవిచేస్తున్నాను. సివిలైజ్డ్ గవర్నమెంటుకు మూడు అంగాలు — లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, మనం ఎమర్జెన్సీలో చూశాం ఎగ్జిక్యూటివ్ యొక్క నిరంకుశత్వం. లెజిస్లేచర్ ఏమి చేయలేదు? మీరు, పావం, ఏమి చెయ్యలేరు, మనం ఇక్కడ ఏమి చేసినా ఇంప్లిమెంట్ చేయవలసింది ఎగ్జిక్యూటివ్, అందువలన యిందులో చెక్స్ అండ్ బాలెన్సెస్ వుండడం అవసరం. ఎగ్జిక్యూటివ్ అథారిటీ ఎక్సెస్ చేసే తక్కిన వింగ్స్ దానిని చెక్ చెయ్యాలి. లేకపోతే నరహంతకులు, రాక్షసులు దేశంలో ముందరకు వచ్చే ప్రమాదం ఉంది. ఇప్పుడే సెలవిచ్చారు 45 వేల పోలీసులున్నారని. వారిలో మంచి వాళ్ళుంటారు. చెడ్డ వాళ్ళుంటారు. ఢిల్లీలో ఐజి గా పని చేస్తున్న సింగ్ గారిపై కేసు చూసారు కదా. కమీషనరు రాంగ్ కండక్టు పెడ్డదైనా రాత్రికి ఉన్నప్పటికి ఒక కానిస్టేబుల్ వచ్చి అరెస్టు చేసుకుని తీసుకుపోగలరు. అయిన ప్రభుత్వ కమిషనరు కూడా? పోలీసుస్టేషన్లలో ఐదు రేప్ కేసులు జరిగాయి అంటున్నారు వారిని చెక్ చేసే అథారిటీ ఏమిటి అని అడుగుతున్నాను. ఐపిసి క్రింద 16, 17, 27 చాప్టర్లు తీసుకున్నారు మొత్తం అన్ని చాప్టర్లు తీసుకోండి ఫినల్ కోడ్‌లోని అన్ని చాప్టర్లు తీసుకుని జడ్జిలను ఇటికి పంపితే సరిపోతుంగి కదా. జడ్జి వారే, ఎగ్జిక్యూటివ్ వారే, లెజిస్లేచరు వారే—ఈ ప్రయాణంలో పోతున్న ప్రభుత్వానికి ఎన్ని నీతులు చెబితే ప్రయోజనం ఏమిటి? సుందరయ్యగారు రెండు గంటలు చెప్పినా ప్రయోజనం ఏమిటి? ఇప్పటికైనా జుడిషియరీలో ఒక భాగం తీసుకోము అన్నప్పుడు ఈ బిల్లును ఉపసంహరించుకుంటే మంచిది. మాకేమీ నష్టం లేదు. ఎవరు ఎంత కాలం ఉంటారో తెలియదు. జుడిషియరీకి అన్యాయం జరుగుతున్నదనే నా వాదన. నా అధికారాలేమీ పోవు. రేపు నేను బజారులో ఉండవచ్చు. ఎవరైనా అన్యాయం చేస్తే, ఎవరైనా అమ్మాయిని ఎత్తుకునిపోతే శిక్ష వేసేది జుడిషియరీ. ఆ అధికారాన్ని పోలీసులకు ఇవ్వాలనేది ఏ సివిలైజ్డ్ ప్రభుత్వం ఏ సివిలైజ్డ్ లెజిస్లేచరు అంగీకరించదని మనవి చేస్తూ ఈ బిల్లును స్పీకర్ గారి పర్మిషనుతో విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుందని కోరుతున్నాను,

Mr. Speaker:—Now I am putting all the amendments to vote. The question is:

"Delete sub-clause (1) (c) of clause 3.

"In sub-clause (1) (c) of clause 3 for the words 'Commissioner or District Magistrate' substitute the words 'The District Sessions Judge or the Additional District Sessions Judge.'"

"In sub-clause (2) of clause 3 delete the following: 'Unless for reasons.....or delay.'"

"In sub–clause (3) of clause 3 for the words' The Commissioner or the District Magistrate' substitute the words 'The Sessions Judge or the Additional Sessions Judge."

"In sub–clause (3) of clause 3 for the words 'Commissioner or the District Magistrate" substitute the words 'Judicial Magistrate not less than the rank of Sessions Judge."

"In sub–clause (3) (a) of clause 3 for the words 'six months' substitute the words 'three months."

"Delete sub–clause (3) (b) (ii) of clause 3."

"In sub–clause (3) (b) (ii) of clause 3 for the word 'artic substitute the word 'weapon."

"In sub–clause (3) (b) (iii) of clause 3 for the words 'six months' substitute the word 'three months."

"Add the following at the end of sub-clause (3) of Clause 3:– Provided that the person so externed shall be provided with sufficient allowance by the Government for the maintenance of himself and his family if the income of his family is less than Rs. 10)0/– per months."

A division was pressed. The House divided Thus:
Ayes.. 15; Noes.. 41; Neutrals.. Nil.
The Amendments were lost.

Mr. Speaker:—The question is:

"That clause 3 do stand part of the Bill."
A division was pressed. The House devided Thus:

Ayes.. 41; Noes.. 14; Neutrals: Nil.
The motion was adopted and clause 3 was added to the Bill.

CLAUSE 4.

Sri P. Sunderayya:—I move:

"In clause 4 for the words 'Commissioner or the District Magistrate' wherever they occur, substitute the words 'District Sessions Judge or the Additional Sessions Judge."

Mr. Speaker:—Amendment moved.

(శ్రీ) పి. సుందరయ్య:—ఇది కానిసిక్వెన్షియల్ ఎమెండుమెంటు. వాటితో బాటే ఇది కూడా.

(శ్రీ) ఎన్.రాఘవరెడ్డి:—అక్క ఆర్భాటమే కాని భావ ప్రతుకడు అన్నట్లు మేము ఎంత చెప్పినా వినేది లేదు. పూర్తిగా వారి చేతులలోనికి అధికారం పెడుతున్నాము. రేపు ఎవరు ఎట్లా ఉంటారో? ఆహోర క్ష్మి నిరోధక చట్టం ఉంది. ఈ చట్టాలు ఎన్ని ఉన్నా అమలు జరగడం లేదు ఏ చట్టం ఐనప్పటికీ వారి వారి మామూళ్లు వసూలు చేసుకోడానికి ఉపయోగపడుతున్నాయి తప్ప వాస్తవానికి ఉపయోగం లేకుండా ఉంది. ఈ చట్టమూ అంతే. అవసర మైనప్పుడు ప్రభుత్వం ఉపయోగించడం ఉండదు. నిజంగా గూండాలను అరికట్టడం జరుగదు. ఇదంతా అరణ్య రోదనం.

Mr. Speaker:—The question is:

"In clause 4 for the words 'Commissioner or the District Magistrate' wherever they occur, sustitute the words 'District Session Judge or the Additional Sessions Judge."

The amendment was negatived.

Mr. Speaker:—The question is:

"That Clause 4 do stand part of the Bill."

The motion was adopted and Clause 4 added to the Bill.

CLAUSE 5.

Sir P. Sundarayya:—I move:

(1) "In clause 5 for the words 'Commissioner or the District Magistrate' wherevei they occur, substitute the words 'District Session Judge or the Additional Sessions Judge."

(2) "In clanse 5 for the words ' two years' substitute the words 'six months. '

Mr. Speaker:—Amendments moved.

(శ్రీ) పి.సుందరయ్య:—ఈ క్లాజుకు నేను ఇచ్చిన రెండు సవరణలలో మొదటిది ఇదివరకే నాలుగు సార్లు రిజెక్ట్ ఐనది కనుక ఇప్పుడు ఆమోదించే ప్రమాదం ఏమీ లేదు. రెండవ సవరణకు ఎక్స్‌టెండ్ చేయడానికి సంబంధించినది. రెండు సంవత్సరాలుగా ఇందులో పెట్టిన దానిని ఆరు మాసాలు చేయాలని నా సవరణ. మొదట మూడు మాసాలకు మించి అర్డరు ఉండకూడదని తరువాత ఎక్స్‌టెండ్

చేస్తే ఎగ్రిగేటు ఆరుమాసాలు చాటకూడదని. ఆరు మాసాలు అంగీకారం కాక పోతే ఒక సంవత్సరమయినా చేయండి. మీరు 20 సంవత్సరాలన్నా మేము చేయగలిగింది లేదు అనుకోండి. కాని మొత్తం ఒక సంవత్సరం కంటే అవసరం ఉండదని— అవసరమైనప్పుడె కదా ఉపయోగిస్తాం అంటున్నారు.

(శ్రీ యం. భాగారెడ్డి:—ఎక్స్‌టెండ్ చేయడం అనేది అన్ని కేసులలో చేయరు. అవసరమైతేనే చేస్తారు. ఈ సవరణలను అంగీకరించడం లేదు.

Mr. Speaker:—The Question is :

